

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 19-10-2025 పేజీలు: 24



# సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు






**విశాఖలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల**
**వినియోగం, అమ్మకం, సరఫరా, ఉత్పత్తి నిషేధం.**
**అతిక్రమించి జరిమానకు గురికావద్దు.**

**విశాఖ నగర పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా**
**జి.వి.యం.సి కి సహకరించండి.**

**ప్లాస్టిక్ వినియోగం**
**భావితరాల భవిష్యత్తుకు హానికరం .**

మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులకు కారణం...దోమ



**ప్రతి శుక్రవారం " డ్రై డే " పాటిద్దాం!**
**నీటి నిల్వలను ఖాళీ చేసి**
**దోమల వృద్ధిని అరికడదాం. వ్యాధులను నివారిద్దాం.**

ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు

**బహిరంగ ప్రదేశాలలో,**
**కాలువలలో, రోడ్లపై,**
**ఫుట్ పాత్ లపై వ్యర్ధాలను**
**పారవేయకుండా డస్ట్ బిన్‌లలో**
**విభజించి**
**జి.వి.యం.సి వాహనాలకు**
**రోజూ అందించండి.**

**పరిసరాల**
**పరిశుభ్రతను పాటిద్దాం.**
**స్వచ్ఛ విశాఖకు**
**సహకరిద్దాం.**



Sri. Peela Srinivasa Rao
H.W Mayor, GVMC






District Collector
Visakhapatnam



Commissioner
GVMC

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

## కాలుష్య రహిత విశాఖ అభివృద్ధికి సహకరిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో ఆకర్షణీయమైన నగరమని, ఈ విశాఖ నగరాన్ని కి ఎంతోమంది పర్యాటకులు సందర్శకులు వస్తారని వారికి ఆకర్షణీయమైన, ఆహ్లాదకరమైన స్వచ్ఛ మైన గాలితో కూడిన వాతావరణాన్ని అందించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ఎంతో కృషి చేస్తున్నారని అందుకు ప్రజలు చెట్లు నాటడంతో పాటు విద్యుత్తు వాహనాలు, సైకిల్, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించి విశాఖ నగరాన్ని క్లీన్ ఎయిర్ విశాఖగా, గ్రీన్ విశాఖగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం అందరూ కలిసి అక్కడ ఏర్పాటు చేసిన పర్యావరణ అవగాహనపై ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించిన అనంతరం గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో నేతృత్వంలో తెల్ల వంగ, నల్ల వంగ, పచ్చిమిర్చి ,టమాటా , బంతి నారు మొక్కలు ప్రజలకు,ప్రభుత్వ వసతి గృహాలకు పంపిణీ చేశారు. అనంతరం భీమిలి నరసింహ స్వామి దేవాలయం కొండపై పచ్చదనాన్ని పెంపొందించేందుకు గో ఆధారిత రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రమణ్య వర్మ 300 కిలోల అడవి జాతి విత్తనాలు , సెయింట్ జోసఫ్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ జ్ఞానాపురం వారు 30 వేల సీడ్ బాల్స్ , మిషన్ గ్రీన్ భీమిలి 25 వేల సీడ్ బాల్స్ ఉచితంగా అందజేయగా వాటిని గ్రీన్ క్లైమేట్ టీం, మిషన్ గ్రీన్ భీమిలిల నేతృత్వంలో భీమిలి కొండల మీద డ్రోన్ల సహాయంతో అడవి జాతి , దేశీయ కూరగాయ మొక్కల విత్తనాలు వెదజల్లే కార్యక్రమం అదనపు కమిషనర్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, భీమిలి జోనల్ కమిషనర్ అప్పయ్య నాయుడు, 3వ వార్డ్ టిడిపి నాయకులు గంటా నూకరాజు , జీవీఎంసీ ఎస్ ఆర్ యు బృందం, గ్రీన్ క్లైమేట్ బృందం , గో ఆధారిత రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రమణ్య వర్మ ,సెయింట్ జోసఫ్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ జ్ఞానాపురం ప్రతినిధులు , మిషన్ గ్రీన్ భీమిలి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహిస్తూ...

## విశాఖలో హ్యాక్ ఏపీ హ్యాక్ థాన్


(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో ఏపీఈపీడీసీఎల్ ద్వారా నెలకొల్పబడిన క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు "హ్యాకథాన్ " ను నిర్వహించనున్నామని సీఎండీ తెలిపారు. ఈ హ్యాకథాన్‌లో విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు చూపగల స్టార్టప్ సంస్థలు పాల్గొనవచ్చని తెలిపారు. హ్యాకథాన్‌లో ఎంపికైన స్టార్టప్‌లు తమ పరిష్కారాలను రాష్ట్ర విద్యుత్ రంగ ప్రముఖుల సమక్షంలో ప్రదర్శించే అవకాశం పొందడంతోపాటు, విజేతలకు పైలట్ ప్రాజెక్టులు మరియు మూడు డిస్కామ్‌లలో పూర్తి స్థాయి ప్రాజెక్టులను అమలు చేసుకునే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ హ్యాకథాన్ ను ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్ పీడీసీఎల్ – మూడు డిస్కామ్ లు సంయుక్తంగా నిర్వహించనున్నాయని తెలిపారు.

## జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో అవినీతి చెదలు..!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారుల సహకారంతో వీరు మరింత రెచ్చిపోతున్నారు. వీరు ఆడిందే ఆట, పాడిందే పాట గా మారింది పరిస్థితి. జోన్ టూ లో ప్రస్తుతం వీరి హవా నడుస్తోంది.ఎవరిని లెక్క చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దండిగా జేబులు నింపుకుంటున్నారు. బయటకు అడుగుపెడితే జేబులు నిండందే వెనక్కి తిరిగి వెళ్లే వ్యక్తులు కాదని వీరి పై పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. వీరి అవినీతి అక్రమాలకు జోన్ టూ అడ్డాగా మారింది. రెసిడెన్షియల్ ప్లాన్లు మంజూరు చేసి కమర్షియల్ గా కడుతున్న అక్రమ నిర్మాణ భవన యజమానుల దగ్గర లక్షల్లో లంచాలు మింగేస్తున్నారు. ఏ అక్రమ నిర్మాణమైన వీరికి కాసుల వర్షం కురిపిస్తోంది. వీరి భారిన పడిన పలువురు భాదితులు తమకు జరిగిన అన్యాయం పై ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో వున్నారు. జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో భారీగా అవినీతి నడుస్తున్న జీవీఎంసీ కమిషనర్ దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అవినీతి రహితం అని చెబుతుంటే, మరోపక్క అధికారులు దానికి భిన్నం గా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ ఏసీపీ,బిల్డింగ్ వ్యవహారం చూస్తుంటే ముఖ్యమంత్రి మంత్రి ఆదేశాలకే తూట్లు పొడుస్తున్నట్లు కనిపిస్తుంది. కంచె చేను మేసిందన్న చందంగా తయారైంది ఇక్కడ అధికారుల తీరు. ఎవరికి సరిగా సమాధానం చెప్పరు.తమ వద్దకు వచ్చే ప్రజలను చులకన భావనతో చుస్తూ,వారిని కించపరిచే విధంగా పరుష పదజాలంతో అమర్యాధగా మాట్లాడం వీరికి పరిపాటిగా మారిపోయింది. ఎవరైతే మాకేంటి అన్నట్లుగా వీరు వ్యవహరిస్తున్నారు. మరోపక్క తాము చేయవలిసిన అడ్డగోలు పనులన్నీ చల్లగా చక్కబెట్టేస్తున్నారు. జోన్ టూ లో ఇంత జరుగుతున్నా ఏ ఒక్క ఉన్నతాధికారి పట్టించుకున్న దాఖలాలు లేవు. పైగా వారిద్దరికి మద్దతుగా మాట్లాడుతూ వారు చేసే అడ్డమైన పనులకు వంత పాడుతున్నారు. ఇప్పటికే విశాఖ నగరంలో ఎక్కువగా అవినీతి జరిగేది జోన్ టూ లో మాత్రమేనని మీడియాలో వరుస కథనాలు కూడా వస్తున్నాయి. ఏ స్థాయిలో,ఎంతమేరకు అవినీతి పేరుకు పోయిందనే విషయం సంబంధిత అధికారుల దృష్టికి వచ్చిన చర్యలు మాత్రం చేపట్టలేదు. ఇప్పటికైనా జివిఎంసి కమిషనర్ ఆరోపణలు ఎదుర్కొంటున్న జోన్ టూ అధికారుల పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



**ఎండడా జాతీయ రహదారి అనుకోని అక్రమ నిర్మాణం..!!**

ఎండాడ జాతీయ రహదారి పక్కన నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం.చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది. సచివాలయం సిబ్బందిపై మండిపడుతున్న విశ్రాంత జీవీఎంసీ అధికారి..ఎండాడ జాతీయ రహదారి పక్కన ప్లాన్ కి విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది చోద్యం చూస్తు కూర్చున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరహా గిరి నగర్ లే అవుట్ లో 144 గజాలు నిర్మానాలు ఉంటాయి. ఈ లే అవుట్ లో ఎవరికీ లేనటువంటి అదనపు భూమి ఏవిధంగా వచ్చిందో అంతు చిక్కని ప్రశ్న లా మారింది. లే అవుట్ ప్రారంభ దశలో జీవీఎంసీలో రెవెన్యూ విభాగంలో ఉద్యోగిగా ఉన్న వ్యక్తి లే అవుట్ 144 గజాలు ఉండగా అదనంగా 42గజాలు ఆక్రమించి పట్టా తెచ్చుకున్నారని అన్నారు. 144గజాలు లే అవుట్ లో ఉండగా ఇక్కడ 186 గజాలు స్థలానికి జీవీఎంసీ నుంచి అనుమతులు లభించాయి. తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణం జీవీఎంసీ లో విశ్రాంత ఉద్యోగిది కావటంతో జీవీఎంసీ సిబ్బంది అంతా కళ్ళకు గంతలు కట్టుకున్నారు. స్థానిక సచివాలయం పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది నిర్మాణంను పరిశీలించి అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేస్తున్నారు. కాలువ కప్పి నిర్మాణం చేపట్టి చేసిన కళ్ళు మూసుకుని పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది చోద్యం చూస్తున్నారంటే ఎంత ముడుపులు అండిఉంటాయనేది ప్రశ్నఅర్ధకం గా ఉందో తెలుస్తోంది. ఆలా చేయరాదు అని సూచించారు. ఆలా సూచించిన సచివాలయం సిబ్బందిపై విశ్రాంత జీవీఎంసీ ఉద్యోగి తీవ్ర స్థాయిలో మండిపడ్డారని స్థానికులు తెలుపుతున్నారు. సచివాలయం సిబ్బంది చేసేదేమి లేక ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి వెళ్లిన జీవీఎంసీ అధికారులు మిన్నకుండటంతో ఆ వైపుకు కూడా రావటం లేదని స్థానికులు తెలిపారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణం పై స్థానికులనుండి పిర్యాదులు వెళ్లిన జీవీఎంసీ అధికారులు ఆ వైపుకు చూడటం లేదని అన్నారు. జీవీఎంసీ ఉద్యోగులకు ఒక విధంగా సామాన్యులకు ఒక విధంగా అనుమతులు ఉంటాయా అంటూ ప్రశ్నిస్తున్నారు. సామాన్యులు అన్నిమతులు తీసుకుని నిర్మాణం చేపట్టిన ఎదోఒక లొసుగు చూపి ముడుపులు పొందుతారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సక్రమంగా విధులు నిర్వహిస్తున్న కింది స్థాయి సిబ్బందికి సహకరించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నవారు ఎవరైనా అరికట్టాలని కోరుతున్నారు.

**ఏసీబీ దృష్టి పెడితే అధికారుల అవినీతి వెలుగులోకి**

అవినీతి నిరోధక శాఖ అధికారులు జోన్ టూ టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో అనేకసార్లు తనిఖీలు చేశారు.కోకొల్లలు గా అవినీతి జరిగినట్లు అనేక మార్లు నివేదికలు ఇచ్చారు.కొందరు అధికారుల పై చర్యలు చేపట్టారు.అయిన జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు మారడం లేదు.చివరకి ఏసీబీ అధికారులకే సవాల్ విసురుతూ తమ పని చాప కింద నీరు లాగా కనిచేస్తున్నారు.ప్రస్తుతం మధురవాడ లో అక్రమ నిర్మాణాల జోరుతో అధికారులకు కాసుల వర్షం కురుస్తుంది.ప్రతి పనికిరేట్ ఫిక్స్ చేస్తూ దోపిడికి తెగబడుతున్నారని బహిరంగంగా స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర స్థాయిలో ఇక్కడ అధికారల అవినీతి పనితీరు పై దృష్టి సరిస్తే అనేక అవినీతి బాగోతలు వెలుగు చూసే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.

## అనధికార మద్యంపై పటిష్ట నిఘాకు కలెక్టర్ ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా గ్రామ,వార్డు సచివాలయ కార్యదర్శులు, వీఆర్వో, వీఆర్ఏ, శానిటేషన్ సిబ్బంది ఎక్సైజ్ శాఖకు సహకరించి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. మంది బాగుంటేనే మనం బాగుంటామని మనం భాగుంటే సమాజం బాగుంటుందని ఇది ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని కలక్టర్ సూచించారు. గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ఎలాంటి మాదక ద్రవ్యాలు అమ్మకం జరిగినా పసి గట్టాలన్నారు. స్థానికంగా మద్యం తయారీ కానీ ,బయట ప్రాంతం నుండి తీసుకొచ్చి అమ్మడం గాని జరక్కుండా చర్యలు చేపట్టాలన్నారు. కల్తీ మద్యం వల్ల ప్రమాదాలు జరిగి చనిపోవడం జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. లేబుల్ లేని బాటిల్స్ అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు .ప్రభుత్వం బ్రాండెడ్ మద్యం మాత్రమే సరఫరా చేస్తుందని చెప్పారు. తక్కువ రేటుకు వస్తుందని నాసి రకం మద్యం తాగవద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. అనుమతి లేని, లైసెన్సులు లేకుండా ,లైసెన్సులు రద్దు అయిన షాపులు, బార్ లలో, థాబాలలో మద్యపానం జరక్కుండా పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఇతర మాదక ద్రవ్యాలైన గంజాయి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గంజాయి చాక్లెట్లు అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు. స్వయం శక్తి సంఘాల మహిళలకు అక్రమ మద్యం నిరోధంపై అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో పురుషులు నాసిరకం మద్యం తాగడానికి అలవాటు పడకుండా మహిళలు జాగ్రత్త వహించాలన్నారు. గ్రామాలకు ఉండే పాత భవనాలు, చీకటి ప్రదేశాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో,శ్మశాన వాటికల వద్ద మద్యపానం జరక్కుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సూపర్డెంట్ ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ బెల్ట్ షాపుల సమాచారం ఇవ్వాలని, ఎక్సైజ్ సిబ్బంది చర్యలు తీసుకోకపోతే నేరుగా తన దృష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రభుత్వం అక్రమ మద్యం గుర్తించటానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకొచ్చిందని, లేబుల్ ను స్కాన్ చేస్తే అది ఏ మద్యం దుకాణం నుంచి అనేది గుర్తించడానికి వీలు ఉంటుందన్నారు. ప్రతి బాటిల్ ను స్కాన్ చేసిన తర్వాత మాత్రమే అమ్మాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా పరిషత్ సీఈవో నారాయణ మూర్తి జి.ఎస్.డబ్యూ.ఎస్ అధికారి ఉషారాణి,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్లు, జోనల్ కమిషనర్లు, తాసిల్దార్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో 70 వేల సూర్యా ఘర్ యూనిట్ లు

**విశాఖపట్టణం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** రాబోయే 2 నెలలో 70 వేల సూర్యా ఘార్ యూనిట్ లు ఏర్పాటుచేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ ఎం ఎన్ హరిద్ర ప్రసాద్ అదేశించారు. కలెక్టరేట్లో పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై శనివారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ పథకం పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో పదివేల యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు పట్టాలన్నారు ఈ పథకం పట్ల ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ముందుకు రావడం లేదని అందువల్ల విద్యుత్, గ్రామ వార్డు సచివాలయాల కార్యదర్శులు, ఎస్.హెచ్.జి మహిళలు ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పీఎం సూర్య ఘర్ యూనిట్ కు అయ్యే ఖర్చు, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, బ్యాంకు రుణాలు, జీఎస్టీ తగ్గుదల విద్యుత్ బిల్లులు తగ్గుదల పట్ల ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల వారిగా టార్గెట్ పెట్టి చేయించాలన్నారు. యూనిట్ల ఏర్పాటులో సహకరించిన గ్రామ వార్డు కార్యదర్శులకు వెండర్ ల ద్వారా ఇన్సెంటివ్ కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి అందరూ అర్హులేనని కలెక్టర్ పేర్కొన్నారు. ఏపీఈపిడిసిఎల్ ఎస్.ఇ.శ్యాంబాబు మాట్లాడుతూ ఒక కిలో వాట్ కు 65,000 ఖర్చు అవుతుందని, 30 వేల సబ్సిడీ ఉంటుందని, 150 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇంటి పైన కానీ, ఖాళీ ప్రదేశంలో గానీ 10 /10 అడుగుల స్థలం అవసరం ఉంటుందన్నారు. రెండు కిలోవాట్ల యూనిట్కు 1,25,000 వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వం 60 వేలు సబ్సిడీ, 240 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని లబ్ధిదారులు వాడుకోగా మిగిలిన విద్యుత్తును రెండు రూపాయల తొమ్మిది పైసలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆరు శాతం వడ్డీకి బ్యాంకు రుణాలు ఇస్తాయని, ప్రజలు ముందుకు వచ్చి దీని వినియోగించుకోవాలని ఆయన కోరారు ఒకసారి పెట్టుబడి పెడితే విద్యుత్ భారం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి జివిస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి ఉషారాణి, జోనల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, యు సి డి అధికారులు పాల్గొన్నారు.





19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 19-10-2025


## అనధికార మద్యంపై పటిష్ట నిఘాకు కలెక్టర్ ఆదేశం




**విశాఖపట్టణం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** అనధికార మద్యం సరఫరాపై నిరంతర నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరిద్ర ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్లో ఎక్సైజ్, తాసిల్దార్లు,ఎంపిడిఓలు, జోనల్ కమిషనర్లతో అక్రమ మద్యం అమ్మకాల గుర్తింపు, నిరోధంపై శనివారం సమావేశం నిర్వహించారు. అనధికార అక్రమ మద్యం తరలింపు,అమ్మకాలపై కలక్టర్ సమీక్షించారు. గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో అనధికార మద్యం అమ్మకాలు జరగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. (తరువాయి 2వ పేజీలో)

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు వాహనాలు అందజేత



### - జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 18, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా రక్షించాల్సిన భాధ్యత రెవిన్యూ ఇనస్పెక్టర్లపై ఉందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లాలోని 26 మంది రెవిన్యూ ఇనస్పెక్టర్లకు 30.68 లక్షల రూపాయలు విలువచేసే మోటారు సైకిళ్లను జిల్లా కలెక్టరు అందజేసారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెవిన్యూ ఇనస్టెక్టర్లు విధులను దృష్టిలో ఉంచుకొని వారు క్షేత్రస్థాయిలో పర్యటనలకు గాను ఎ.ఎమ్./ఎన్.ఎస్. ఇండియా కంపెనీ వారు సి.ఎస్.ఆర్. నిధులతో అందించిన మోటారు సైకిళ్లను అందించటం జరిగిందన్నారు. ఈ వాహనాలను వినియోగించుకొని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి ప్రభుత్వభూములను రక్షించాలని తెలిపారు. ప్రతి వారం కనీసం రెండు గ్రామాలలో పర్యటించి 22(ఎ)భూములను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, పరిపాలనాధికారి విజయకుమార్, తహశీల్దార్లు నాగరాజు, శాంతిభూషణ్, రెవిన్యూ ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత విశాఖ అభివృద్ధికి సహకరిద్దాం

### - జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు, నగరంలో స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం అభివృద్ధికి మొక్కలను నాటి చెట్లను పెంచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు "క్లీన్ ఎయిర్" కార్యక్రమాన్ని భీమిలి బీచ్ పార్కులో స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ నాగలక్ష్మి , ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ , భీమిలి జోనర్ కమిషనర్ అయ్యప్ప నాయుడు లతో కలిసి అదనపు కమిషనర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జీవీఎంసీ అదనపు కమిషనర్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ క్లీన్ హెయిర్ కార్యక్రమం పై రూపొందించిన స్వచ్ఛ ప్రతిజ్ఞను అందరితో చేయించి,సమీప పార్కులో మొక్కలను నాటి, స్వచ్ఛ దీపావళి – శుభ దీపావళి జరుపుకోవాలనే నినాదంతో పోస్టర్ ను ప్రారంభించి, ప్లాస్టిక్ ను విడనాడాలని అవగాహనకు వస్త్ర సంచులను అందరికీ ఉచితంగా పంచారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన వాతావరణంలో ప్రజలు నివసించేందుకు ,కాలుష్య రహిత విశాఖనగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విశాఖ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా నగర ప్రజలు సౌర విద్యుత్ ను వినియోగించుకోవాలని, రోజురోజుకు పెరిగిపోతున్న జల, వాయు, శబ్ద కాలుష్యాల నుండి విశాఖ నగరాన్ని కాపాడుకునేందుకు ఇంధన వినియోగాన్ని పొదుపు చేస్తూ విద్యుత్ వాహనాలు, సైకిళ్లు, ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించడంతోపాటు మొక్కలను నాటి చెట్లను పెంచడం ద్వారా కాలుష్య నివారణ కు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తద్వారా స్వచ్ఛమైన గాలిని కాపాడుకొని అందరూ ఆరోగ్యం గా జీవించాలన్నారు. సోమవారం జరుపుకోనున్న దీపావళి పర్వదినాన్ని కాలుష్య రహితంగా , పర్యావరణహితంగా, హరిత దీపావళి, స్వచ్ఛ దీపావళి– శుభ దీపావళి గా జరుపుకోవాలని అదనపు కమిషనర్ తెలిపారు. (తరువాయి 2వ పేజీలో)

## స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహిస్తూ... విశాఖలో హ్యాక్ ఏపీ హ్యాక్ థాన్




### - పోస్టర్ ను ఆవిష్కరించిన ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నిర్వహించే హ్యాకప్ హ్యాకథాన్ కార్యక్రమం నవంబర్ లో విశాఖపట్నం వేదికగా జరుగునుందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వితేజ్ ఇమ్మడి తెలిపారు. ఈ మేరకు ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం లో సంస్థ డైరెక్టర్లతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. (తరువాయి 2వ పేజీలో)

## జోన్ టూ టౌన్ ప్లానింగ్ లో అవినీతి చెదలు..!



**●అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలు ●జీవీఎంసీ నియమ నిబంధనల కు తూట్లు ●జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారుల కు డబ్బులు ఇస్తే చాలు.. ●అడ్డుగోలు నిర్మాణాలు చేసుకోవచ్చు ●పట్టించుకోని ఉన్నతాధికారులు ●జోన్ టూ లో అధికారుల చేతివాటం ●సచివాలయం సెక్రెటరే రింగ్ మాస్టర్..! ●అవినీతిలో భారీ సంపాదన ?ఏసీబీ దృష్టి సారిస్తే వెలుగు చూడనున్న అక్రమాలు ●టౌన్ ప్లానింగ్ ఏసీపీ తీరు పై ప్రజల నుండి విమర్శలు**

**మధురవాడ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్ టూ లో అక్రమ నిర్మాణాల జోరు మరింత పెరిగింది. నిబంధనల కు తూట్లు పొడుస్తూ అడ్డగోలు నిర్మాణాలు చేస్తుంటే అడిగే నాథుడు కరువయ్యాడు. అధికారులు నిర్మాణదారులతో లాలూచీ పడటం తో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు ఏడా పెడా పెరిగిపోతున్నాయి. సంబందిత అధికారుల దృష్టికి వచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదు. లంచాలకు కక్కుర్తి పడి అడ్డగోలు నిర్మాణాలకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారు. జీవీఎంసీ జోన్ టూ లో టౌన్ ప్లానింగ్ లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించేవి కొన్ని బవంతలులైతే, రెసిడెన్షియల్ ప్లాన్ అని చెప్పి కమర్షియల్ బిల్డింగ్ లు కట్టే వారితో పాటు ప్లాన్లు లేకుండా నిర్మించే వాళ్ళు ఇక్కడ ఎక్కువగా వున్నారు.ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు మత్తులో జీవీఎంసీ నియమ నిబంధనలకు పాతర వేస్తూ అక్రమ భవన నిర్మాణ దారులకు తమదైన శైలిలో అండదండలు అందిస్తున్నారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్,టిపిఓ,సచివాలయం సెక్రెటరీ లు జీవీఎంసీ ఆదాయానికి స్వయంగా గండి కొడుతున్నారు. (తరువాయి 2వ పేజీలో)




## పర్యావరణానికి ప్రాధాన్యత ఇవ్వాలి



**భోగాపురం, అక్టోబర్ 18: మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడుకుంటూ, ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో డిడి స్వరూపారాణి అన్నారు. సాసా కార్యక్రమంలో భాగంగా పర్యావరణం అనే అంశంపై భోగాపురం మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో సైకిళ్లపై ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొమ్మూరు సుభాషణరావు, ఆళ్ల ఉదయబాబు, పల్లంట్ల జగదీష్, బొల్లు త్రినాధ్, రౌతు వాసు తదితర గ్రామ పెద్దల సమక్షంలో సైకిళ్లపై వెళ్తూ ర్యాలీని ముందుకు సాగించారు. ప్రస్తుత వాహనాల ద్వారానే కాలుష్యం ఎక్కువగా పెరుగుతుందని, కాలుష్యానికి కారణమైన ప్రతి వస్తువును మనం దూరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## డిగ్రీలో కొత్త కోర్సులు ప్రవేశం : పిన్సిపాల్ కందుల రేఖ



**నెల్లిమర్ల, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్తగా మేథమాటిక్స్ ఫిజిక్స్ కోర్సులు ప్రవేశ పెట్టినట్లు ప్రిన్సిపాల్ కందుల రేఖ వెల్లడించారు. శనివారం ఆమె విలేకరు లతో మాట్లాడారు. విజయనగరం సంస్కృతం కళాశాల నుంచి నెల్లిమర్ల డ్వామా కార్యాలయానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరలించారని చెప్పారు. బిఎస్సీ, బికాం, బిఎ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. బిఎస్సీలో బీఎస్సీ కంప్యూటర్స్, మేజర్స్ మ్యాథ్స్, ఫిజిక్స్, బోటనీ, జూవాలజీ, కెమిస్ట్రీ కోర్సులు ఉన్నాయని చెప్పారు. బికాంలో కంప్యూటర్ అప్లికేషన్స్ బిఎలో మేజర్స్ పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకానామిక్స్ కోర్సులు ఉన్నాయని తెలిపారు. కళాశాలలో అన్ని కోర్సులకు సంబంధించి 280 సీట్లు ఉండగా 157 మంది విద్యార్థులు ఇంతవరకూ ప్రవేశాలు పొందారని చెప్పారు. ఇంకా ఆన్లైన్ లో థర్డఫేస్ కౌన్సిలింగ్ కి అవకాశం ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే తరగతి గదులు తక్కువగా ఉండడం వల్ల బిఎ, బికాం విద్యార్థులకు ఉదయం బిస్సీ విద్యార్థులకు మధ్యాహ్నం తరగతులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అదనపు తరగతి గదులు కోసం ఐసిడిఎస్ కార్యాలయం కావాలని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం వేణుగోపాలపురం డైట్ ఎదురుగా 5 ఎకరాలు కేటాయించినట్లు చెప్పారు. ఇంకా సైట్ రిజిస్ట్రేషన్ కావాల్సి ఉందని చెప్పారు.

## స్వచ్ఛమైన గాలితోనే ఆరోగ్యం



**రామభద్రపురం మేజర్ న్యూస్ 18 అక్టోబర్ :** స్వచ్ఛమైన గాలి పీల్చుకోవటం ద్వారానే జీవకోటి ముఖ్యంగా మానవ సమాజం ఆరోగ్యంగా ఉంటున్నదని నాయుడు వలస గ్రామ సచివాలయ కార్యదర్శి రామ రాజు విద్యార్థులకు సూచించారు. శనివారం స్వచాంధ్ర కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగామహిళ పోలీస్ అనిత స్వచాంధ్ర స్వచ్ఛ గాలి పై విద్యార్థులు ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరంగాలి కలుషితం కాకుండా, స్వచ్ఛమైన గాలి కొరకు చెట్లను పెంచి సంరక్షించటం ద్వారానే సాధ్యమవుతుందని, ప్రతివారు మొక్కలను నాటి వాటిని పరిరక్షించుకుంటూ పెంచాలని, నాణ్యమైన గాలి ద్వారానే రోగాల బారిన పడకుండా ఉండవచ్చని,విద్యార్థులు స్వచందంగా మొక్కలు నాటి పెంచాలని ఆంగ్ల భాష పాఠశాల సహాయకులు ఉపాధ్యాయులు జె.సి.రాజు కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామకృష్ణ, శేఖర్, నాయుడు, హెచ్ ఎమ్ వేణు ఉపాధ్యాయులు రాజేశ్వరి, రాజమ్మ, కృష్ణం నాయుడు, రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## జువ్వల పోటీలకు పాల్పడితే కఠిన చర్యలు : నెల్లిమర్ల ఎస్ఐ గణేష్



**నెల్లిమర్ల, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ, రూరల్ మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా దీపావళి రోజున జువ్వల పోటీలకు పాల్పడే యువతపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గణేష్ హెచ్చరించారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట, మొయిద జంక్షన్, రామతీర్థం జంక్షన్ తో పాటు సారిపల్లి గ్రామంలో జువ్వల పోటీలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఆయా ప్రాంతాలపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. అలాగే ఏ గ్రామంలో అయినా జువ్వల పోటీలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు.

## విరివిగా మొక్కలు నాటాలి.. వాహన కాలుష్యం తగ్గించాలి

### – జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** వాహన కాలుష్యాన్ని తగ్గించడం ద్వారా స్వచ్ఛమైన గాలి పొందగలుగుతామని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మూడవ శనివారం 'స్వచ్ఛమైన గాలి ' అనే అంశంతో పెద్దచెరువు గట్టున ఉన్న గాంధీ విగ్రహం వద్ద నగరపాలక సంస్థ చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరపాలక సంస్థలో ఉత్తమ సేవలు అందించిన పన్నెండుమంది పారిశుద్ధ్య కార్మికులను దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు విరివిగా నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు కాలుష్యం మీద అవగాహన కల్పించి భావితరాలు పరిశుభ్రమైన వాతావరణం అందించే దిశగా కృషిచేయాలని అన్నారు. విజయనగరం పట్టణంలో నగరపాలక సంస్థ ద్వారా సుమారు ఏభైవేల పండ్ల మొక్కలు పంపిణీ చాలా ఆనందదాయకమని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్ద చెరువు గట్టు ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా అధికారులు, రాజకీయ ప్రతినిధులు, పాత్రికేయులు, పారిశుద్ధ్య కార్మికులతో కలెక్టర్ దగ్గరుండి మొక్కలు నాటించారు. స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్ర విజయనగరం అనే నినాదంతో ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, జిల్లా కాలుష్య నియంత్రణాధికారి సరిత, ఐసీడీఎస్ పిడి విమలారాణి, మెప్మా పిడి చిట్టిరాజు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి : ఎంపీడీఓ



**చీపురుపల్లి అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతకు అందరూ ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీఓ ఐ సురేష్ అన్నారు. మండలంలోని కర్లాం పంచాయతీలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వర్ణంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యమనికి స్కూల్ పిల్లలతో నిర్వహించిన సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. అలాగే హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం చెత్త సంపద కేంద్రం వద్ద డ్వాక్రా మహిళలుతో తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైసీపీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, ఏవో ప్రవీణ్, బాణాన శ్రీనివాసరావు, బాణాన రమణ, మాజీ సర్పంచ్ బాణాన రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కెల్ల రామారావు, దుగ్గ రామకృష్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంటి స్థలాలు ఆక్రమిచర్యలు తప్పవు

### – తహశీల్దార్ హేమంత్ కుమార్ హెచ్చరిక



**తెర్లాం, అక్టోబరు 18, మేజర్ న్యూస్ :** ప్ర భుత్వ ఇంటి స్థలాలు ను ఆక్రమి స్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జి హేమంత్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఆమిటి దరి సీతారాంపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు 1984 లో అప్పటి ప్ర భుత్వం గ్రామానికి చెందిన ఇల్లు లేని నిరుపేదలకు అప్పట్లో 6 ఎకరాలు భూమి కొనుగోలు చేసి కొందరికి ఇళ్ళ పట్టాలు ఇచ్చారు. అవి కొందరు ఇల్లు కట్టుకోగా మిగిలిన స్థలాల్లో కొందరు గొర్రెలు కట్టుకుంటున్నారు అని వాటివలన దుర్గంధాన్నికి గురవుతున్నామని తద్వారా జ్వరాల బారిన పడి అనారోగ్య పాలవుతున్నామని ఆగ్రామానికి చెందిన కొంతమంది యువకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్‌లో పిర్యాదు చేశారు.

వారు చేసిన పిర్యాదు మేరకు ఆక్రమణ దారులకు తహశీల్దార్ హేమంత్ కుమార్ గతంలో వారికి నోటీసులు జారీ చేశారు. అందుకు సంబంధించి వారు తమకున్న ఆధారాలు చూపక పోవడం తో నోటీసుల గడువు ముగిశాక తహశీల్దార్ తమ రెవెన్యూ ఇనస్పెక్టర్ ఎం. కృష్ణ మూర్తి నాయుడు వీఆర్వోలను పంపించి అక్కడ గొర్రెల పాకలను తొలగించి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఇక మీదట ఎవరైనా ఇంటి స్థలాలను ఆక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. కృష్ణ మూర్తి నాయుడు తో పాటు ఆ గ్రామ వీఆర్వో ఎం.రవికుమార్ వీఆర్వోలు సువ్వాడ నరుసున్నాయుడు మరికొంత వీఆర్వోలు విఆర్ఏలు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో అభివృద్ధిని మర్చిపోయాం

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గంలో శనివారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సుడిగాలి పర్యటన చేశారు. సారవకోట, జలుమూరు, నరసన్నపేట మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి పాల్గొన్నారు. సారవకోట మండలంలోని సవర మాలువ దగ్గర ఏభై లక్షలతో సీసీ రోడ్డు, సవర కురిడింగి వద్ద 65లక్షలతో బీటీ రోడ్డు, కిడిమి కూడలి వద్ద పద్మాపురం కు వెళ్లేందుకు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు, వడ్డివలస వద్ద ఏభై లక్షలతో సీసీ రోడ్డు, కుమ్మరి గుంట గ్రామంలో నలభై లక్షల రూపాయలతో సచివాలయం, జలుమూరు మండలం అల్లాడ వద్ద 3కోట్ల ఇరవై లక్షలతో బీటీ రోడ్డు, నరసన్నపేట మండలం పారసెల్లి వద్ద 35లక్షలతో సీసీ రోడ్డులను, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. చిల్డ్రన్ పార్క్ కి శంకుస్థాపన చేశారు. సారవకోట మండలం నౌతల కూడలి లో చిన్నారులు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అనుకోని అతిథిగా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. సారవకోట మండలం కుమ్మరిగుంట లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్న రామ్మోహన్ నాయుడు.. ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వైసీపీ హయాంలో అభివృద్ధి కుంటుపడింది అని.. గతంలో నిర్మాణ దశలో ఆగిపోయిన వాటన్నింటినీ పూర్తి స్థాయి నిధుల కేటాయింపు చేసి.. నిర్మాణ దశను పూర్తి చేసి కూటమి సర్కారు ఘనంగా ప్రారంభిస్తోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో త్రాగునీరు, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విజనరీ లీడర్షిప్ లో రాష్ట్రం ముందుకు వెళ్తుందని, డబుల్ ఇంజన్ సర్కార్ తోడ్పాటుతో మరింత అభివృద్ధి సాధిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మెచ్చుకుంటూ, ఆదర్శంగా తీసుకుంటూ ఉంటే.. వైసీపీ నేతలు అనవసర విమర్శలు చెయ్యడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ నరసన్నపేట నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన కేంద్ర మంత్రి.. కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ దేవతల ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు.

# అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

**: జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి**

**శ్రీకాకుళం అక్టోబరు 18, మేజర్‌న్యూస్:** దీపావళి పండుగ జరుపుకొనే సమయములో ఎంత కాంతి, ఆనందాన్ని ఇస్తుందో. వికటిస్తే అంతే చీకటినీ, విషాదాన్ని తెచ్చిపెట్టి అవకాశం ఉంది.ప్రమాదాలేవీ లేకుండా కేవలం వేడుకగా సంబరంగా దీపావళి పండుగ జరుపుకొనుటకు, ముఖ్యంగా పిల్లల విషయంలో జిల్లా ప్రజలు అందరూ క్రింది జాగ్రత్తలు పాటించాలని శనివారం ఓ ప్రకటన ద్వారా జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి కోరుచున్నారు. పోలీస్ శాఖ తోపాటు, సంబంధిత శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు పొందిన తరువాత మాత్రమే బాణాసంచాలను అమ్మకములు చేయాలి. బాణాసంచా షాపులను మైదానం లేదా ప్రజల నివాసము ప్రదేశంనకు దూరంగా ఉన్న బహిరంగ ప్రదేశములో మాత్రమే ఏర్పాటు చేయాలి. షాపు, షాపులనుకు మద్య కనీసం మూడు నుంచి ఐదు మీటర్లు దూరంను తప్పనిసరిగా పాటించాలి. ముందు జాగ్రత్తగా తగినంత ఇసుక,నీరును డ్రమ్ములలోనూ మరియు అగ్ని మాపక పరికరములను తప్పనిసరిగా బాణాసంచా షాపుల దగ్గర అందుబాటులో ఉంచుకోవాలి. బాణాసంచాను అక్రమముగా తయారు చేయడం, నిలువ ఉంచడం, అమ్మడం, కొనడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరము.అట్టి చర్యలుకు పాల్పడువారిపై చట్టప్రకారము చర్యలు తీసుకొనబడును.ఎట్టి పరిస్థితలలోనూ బాణాసంచాను ఇంటి వద్ద తయారుచేయకూడదు. అలా చేసినట్లు అయిన, వాటిని సరిగా ఉపయోగించడం తెలియనందున పెద్ద ప్రమాదములు జరిగే అవకాశం ఉంటుంది.గుర్తింపు పొందిన, నాణ్యమైన బాణాసంచాను అమ్ముచున్న షాప్ వద్దనే కొనడం శ్రేయస్కరము. జిల్లా ఎస్పీ సందేశం“దీపావళి పండుగను ఆనందంగా, జాగ్రత్తగా జరుపుకోండి. మీ భద్రత, ఇతరుల భద్రత కాపాడటం మనందరి బాధ్యత.”అని జిల్లా ప్రజలు అందరికీ దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు.



**- దీపావళి పండుగ జరుపుకొను సందర్భములో ప్రజలకు జిల్లా పోలీస్ వారి సూచనలు**

పర్యావరణ హిత దివాళి జరుపుకోవాలి.తక్కువ కాలుష్యం కలిగించే గ్రీన్ క్రాకర్స్ (గ్రీన్ క్రాకెర్స్) మాత్రమే వినియోగించాలి. లైసెన్స్ లేని దుకాణాలు, గోదాములు లేదా రోడ్ల పక్కన అక్రమంగా బాణసంచా విక్రయిస్తే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తారు.ప్రజలు ఇలాంటి అక్రమ విక్రయాలు, నిల్వలు గురించి సమాచారం ఉన్నచో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి.శబ్ద కాలుష్యం నియంత్రణ, రాత్రి 10 గంటల తర్వాత బాణసంచా కాల్చడం నిషేధం.అధిక శబ్దం, ప్రజలకు ఇబ్బంది కలిగించే బాణసంచా ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. పెద్ద శబ్దాలతో పేలే టపాకాయలు కాకుండా చాలా తక్కువ శబ్దం, వెలుగులు ఇచ్చే చిచ్చుబుడ్లు, కాకరపూవత్తులు, పెన్సిళ్లు, భూచక్రాల వంటివి కాల్చడం మంచిది.బాణాసంచా కాల్చగానే వేడిమి తగలకుండా వీలైనంత దూరంగా వెళ్లాలి. కాలని / పిలని బాణాసంచాపై పట్టుకోవడం, చూడటం చేయరాదు.కంటికి రక్షణగా ప్లెయిన్ గాగుల్స్ (కళ్ళద్దాలు) వాడటం మంచిది. బాణాసంచాని వంటగదులలోనూ, పొయ్యి, గ్యాస్ సిలిండర్లు ఉన్న ప్రాంతాల్లో ఉంచకూడదు. బాణాసంచా ఎప్పుడూ ఆరుబయటే కాల్చాలి. ఇంటి కారిడార్లలో, ఇంటి లోపలా, టెర్రెస్ పైన కాల్చకూడదు. బాణాసంచా కాల్చే సమయంలో వదులైన దుస్తులు ధరిస్తే, అవి వేలాడుతూ మంట అంటుకొనే ప్రమాదం ఉంది. అందుకే కొద్దిగా బిగుతైన దుస్తులు ధరించాలి.బాణాసంచా కాల్చే సమయంలో టపాకాయకు వీలైనంత దూరంగా ఉండాలి.పేలే బాణాసంచాను డబ్బాలు, పెట్టెలతో పాటు మరింత శబ్దం కోసం కుండల్లో, తేలికపాటి రేకు డబ్బాల్లో, గాజు వస్తువుల్లో ఉంచి అస్సలు కాల్చకూడదు.బాణాసంచాను గుంపులుగా కాల్చడము, ఒకరిపై ఇంకొకరు వేసుకోవడం, ఒకరిని ఒకరు రెచ్చగొట్టేటట్లు చేసుకొనుట ఎట్టి పరిస్థితలలోనూ చేయరాదు.పెద్దవాళ్ల సహాయం లేకుండా చిన్నపిల్లలు వాళ్లంతట వాళ్ళే కాల్చడం సుతరామూ సరికాదు. పిల్లలు కాలుస్తున్నప్పుడు పెద్దలు పక్కనే ఉండి, జాగ్రత్తగా వారిని చూసుకోవాలి. ఒక సమయంలో ఒక క్రాకర్ను మాత్రమే వెలిగించాలి.సరిగ్గా కాల్చని బాణసంచా మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదు.బాణాసంచా కాల్చే సమయం లో ముందుజాగ్రత్తగా బక్కెట్ లలో నీళ్లు, ఇసుకను పక్కనే ఉంచుకోవాలి. చర్మం కాలితే కంగారు పడకుండా తొలుత గాయంపై నీళ్లు ధారగా పడేలా కడగాలి. మంట తగ్గేవరకు అలా కడిగి అప్పుడు డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాలి.ప్రమాదవశాత్తు కంటికి ఏదైనా గాయం అయినప్పుడు ఒక కన్ను మూసి, ప్రమాదానికి గురైన కంటి చూపును స్వయంగా పరీక్షించి చూసుకోవాలి. ఏమాత్రం తేడా ఉన్నా వెంటనే కంటి డాక్టర్ను సంప్రదించాలి. పై జాగ్రత్తలు చర్యలు ప్రజలు తూచ తప్పకుండా పాటించాలని, సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కోరారు




# పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు



**: ధర్మాన కృష్ణదాస్**

**జలుమూరు, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్న టీడీపీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. నరసన్నపేట నియోజకవర్గం, జలుమూరు మండలం కరవంజ , బసివాడ గ్రామంలో శనివారం జరిగిన ‘రచ్చబండ’ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ‘కోటి సంతకాల’ సేకరణ కార్యక్రమం కూడా ఉధృతంగా జరిగింది.ప్రసంగంలో ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం, పేద విద్యార్థులు డాక్టర్లు కావాలనే లక్ష్యంతో మా అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారు. కానీ, చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని ప్రైవేటుపరం చేయాలని చూస్తోంది. పేదలకు అన్యాయం జరిగితే వైఎస్సార్‌సీపీ చూస్తూ ఊరుకోదు. ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను కాపాడుకోవడానికి ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజల్లో చైతన్యం నింపాలని ఉద్వేగభరితంగా ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో పేదవారు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం, విద్యను అందుకున్నారు. ప్రజల గుండెల్లో జగన్ గారు పదిలంగా ఉన్నారు. ఆయన ప్రజా సంక్షేమ లక్ష్యానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న ప్రైవేటీకరణ నిర్ణయాలను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరవంజ, పాగోడు, హుస్సేనుపురం, గుగ్గిలి క్లస్టర్ మరియు బసివాడ , టెక్కలిపాడు , రాయిపాడు పరిధిలోని గ్రామ కమిటీ సభ్యులతో జరిగిన ఈ రచ్చబండకు భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి , జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, జిల్లా కార్యదర్శి మెజ్జాడ శ్యామలరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు కరవంజ కుర్మారావు , మండల యూత్ అధ్యక్షులు జుత్తు నేతాజీ మండల %=×% విభాగం అధ్యక్షులు పొన్నాడ ముసలి నాయుడు , మండల ఎస్సి సెల్ అధ్యక్షులు నవిరి పోతయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు కర్రి అయ్యప్ప, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు దువ్వరపు ప్రసాద్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు బుద్దల శ్రీనివాస్ ,మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు బోర సింహాచలం , జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు ఉంకిల్ గోపాలకృష్ణ ,ఎంపిటిసిలు తర్ర జీవరత్నం, పాగోటి చందనబాబు, బెండి ఎర్రన్న , సర్పంచ్లు బలగ లక్ష్మి అర్జున్ ,ధర్మాన భువాజీ , ధర్మాన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచలోహ విగ్రహాల చోరీ

**నరసన్నపేట, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఇందిరానగర్ లోని సిద్ధాశ్రమంలో శనివారం మధ్యాహ్నం ఒంటి గంట 27 నిమిషాల సమయంలో దొంగతనం జరిగినట్లు సిసి ఫుటేజ్ రికార్డులో తెలియజేస్తుంది. ఒక యువకుడు మూడు



పంచలోహాల విగ్రహాలని, ఇత్తడి పూజా సామాగ్రిని ఒక గోని సంచిలో వేసుకొని పట్టుకుపోతున్న దృశ్యాలు సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్నాయి. ఈ మేరకు సిద్ధాశ్రమ నిర్వాహకులు నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నరసన్నపేట ఎస్సై టు శంకర్రావు సంఘటనా స్థలాన్ని శనివారం సాయంత్రం పరిశీలించారు. దొంగతనం జరిగిన తీరును తెలుసుకొని సిద్ధాశ్రమ నిర్వాహకుల నుండి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**పద్మనాభం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు బుగత సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణను ఆపాలని మండలంలో సంతకాల సేకరణ జరిపారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ మెడికల్ కాలేజీలు తీసుకొచ్చిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి చెందుతుందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తుల్లో చేతుల్లో పెట్టే కార్యక్రమాన్ని కి పూనుకుందని, అందులో భాగంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు అమ్మేయాలని చూస్తుందని అన్నారు. విద్య వైద్యం ప్రభుత్వం చేతిలో ఉన్నప్పుడే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. భీమిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ఆదేశాల మేరకు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజానికం తోపాటు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## మ్యాథమెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ పై వర్క్ షాప్

**- అక్టోబర్ 27 నుంచి 31 వరకు నిర్వహణ**

**- పోస్టర్ ఆవిష్కరించిన ఏయు విసి**

**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం మ్యాదమటికీ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 27 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఐదు రోజుల సదస్సు కు సంబంధించిన పోస్టర్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి. రాజశేఖర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్రీయ ఉద్భత శిక్షా అభియాన్ రూసా 2.0 సహకారంతో మ్యాదమటిక్స్ విభాగం ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ కమ్యూనికేషన్. ప్రోటోకాల్స్ అండ్ క్రిప్టోగ్రఫీ అని అంశంపై ఈ సదస్సు ను నిర్వహిస్తున్నారు. క్వాంటం టెక్నాలజీస్ పై ప్రాథమిక అవగాహన కల్పించడం, క్వాంటం అలగాందం, క్వాంటం కమ్యూనికేషన క్రిస్టోకఫీ, ప్రొటోకాల్స్ పై విస్తృతమైన జ్ఞానాన్ని అందించడం ఈ వర్క్ షాప్ యొక్క ప్రధాన ఉద్దేశం. విద్యావేర్తలను పరి శ్రమల అవసరాలకు అనుగుణంగా నడిపించే దిశగా ఈ కార్యక్రమం నిలుస్తుంది. కంప్యూటర్ సైన్స్, మ్యాథమెటిక్సీ, ఈసీఈ విభాగాలలో గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న విద్యార్థులు, పరిశోదకులు, ప్యాకల్టీ మెంబర్స్ ఈ వర్క్ షాప్ లో భాగం కావచ్చు. సైబర్ సత్యూంది. క్రిప్టోగ్రఫీ, ఏఐఎం-ఎల్ రంగాలలో పనిచేస్తున్న వారు సైతం ఈ సదస్సు లో పాల్గొనడానికి అర్హులు. పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, సదస్సు, కన్వీనర్, గణిత శాస్త్ర విభాగాధిపతి ఆచార్య పి.అనురాధ కామశ్వం, కో కన్వీనర్లు ఆచార్య పి.డి.ఎ.సి. శ్రీనివాసు, ఆచార్య జి. నానాజీరావు, రీసెర్స్ డవలప్యంట్ విభాగు డీన్ ఆచార్య వి.వల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దీపావళిని సురక్షితంగా ఆనందంగా జరుపుకోండి

**- ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య నిపుణులు**

**ఆరిలోవ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** సంతోషంగా బాణాసంచా విరజిమ్మే అందమైన వెలుగులతో జరుపుకునే వెలుగుల పండుగా దీపావళి అని ఈ పండుగను అత్యంత ఆనందంగాను సురక్షితంగాను జరుపుకోవలసిన బాధ్యతా అందరు గుర్తించి పండుగాను సంతోషంగా జరుపుకోవాలని దీపావళి సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల పైన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల జిఎంఆర్ వరలక్ష్మి క్యాంపస్, విశాఖపట్నం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అత్యవసర సేవల ఇంచార్జి డాక్టర్లు డా.అర్పితా రెడ్డి, డా నికితా దాస్ తెలిపారు. ముఖ్యంగా భద్రతతో కూడిన దీపావళిని సురక్షితంగా జరుపుకోవలసిన అవసరం ఉంది అన్నారు. ఈ పండుగలో అత్యంత ఆనందంతోపాటు ప్రమాదం కూడ పొంచి ఉందని గమనించాలని అన్నారు. డా.అర్పితా రెడ్డి, డా. నికితా దాస్ మాట్లాడుతూ పిల్లలు టపాకాయలు కాలుస్తున్నపుడు పెద్దలు పర్యవేక్ష తప్పనిసరిగా ఉండాలి. బాణాసంచాను బహిరంగ ప్రదేశంలో మాత్రమే దూరంగా ఉండి కాల్చాలి అన్నారు. కళ్ళకు కళ్ళజోడు ధరించటం, లూజుగా ఉండే సిల్క్ వస్త్రాలు ధరించకపోవటం మంచిదని,. టపాకాయలు కాల్చే ప్రదేశంలో రెం. దీపావళిని సురక్షితంగా, ఆనందదాయకంగా జరుపుకోవలని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తోటగరువు పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవం

**- జిల్లా కలెక్టర్ హారేందిర ప్రసాద్**

**ఆరిలోవ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** బాలికలు భారం కాదని ప్రతి ఒక కుటుంబానికి ఒక వరమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హారేందిర ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక పదో వార్డ్ తోటగరవు హై స్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడబిడ్డలు బంగారం లాంటి వాళ్ళని, ప్రతి ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయిగా ఉత్తీర్ణత సాధిస్తున్నారని వారి యొక్క అభివృద్ధే మన రాష్ట్రానికి ఒక వరమని తెలిపారు. ప్రతి పాఠశాలలో బాలికల కోసం ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను వచ్చే అవకాశాలని సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు ఆలోచనలను తొలగించి చదువుపై శ్రద్ధ వహించి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో గాని, పాఠశాల బయట గాని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు



కలిగిన ఉపాధ్యాయులకు తెలియజేయాలని తెలిపారు. అత్యవసర సమయంలో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి రక్షణ పొందగలరని తెలిపారు. అనంతరం వివిధ ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలమాంబ ఆలయం వద్ద స్వాముల నిత్య అన్నదానం

**- నిత్య అన్నదానానికి 25 వేల ఆర్థిక సాయాన్ని అందజేసిన ఒమ్మి**

**ఆరిలోవ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ, శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి భక్తుల దీక్ష పురస్కరించుకొని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం మహా గొప్ప అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామిల కు అన్నదాన ప్రసాదాన్ని వడ్డించి, తన వంతు సాయంగా అయ్యప్ప స్వామి నిత్యాన్నదానానికి రూ. 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతి ఏడాది వలె ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వామి పూజలు, నిత్య అన్నదానం నిర్వహిస్తున్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఒమ్మి సన్యాసిరావుకు స్థానిక టిడిపి నాయకులు ఒమ్మి రాజు కండువా కప్పి సత్కరించారు. స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గురు స్వాములు సీతారాం స్వామి, నర్సింగ్ స్వామి, కోడి బోయిన అప్పలరాజు



స్వామి, దిలీప్ స్వామి, కన్న స్వామి, శంకర్ స్వామి పర్యవేక్షించారు. శివారు గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతిరోజు నిత్య అన్నదానంలో స్వామి భక్తులు, భవాని భక్తులు ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా కోరారు.

# కళల సాధనకు చదువే మార్గం

**- ప్రతి అమ్మాయి సునీతా విలియమ్స్, పీవీ సింధులు కావాలి**

**- అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**- వేధింపుల నివారణకు చైల్డ్ లైన్ నెంబరు 1098ను ఆశ్రయించాలి**

**విశాఖపట్టణం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రతీ విద్యార్థి తమ కలల సాధనకు చదువు తప్ప దొడ్డి దారులు ఉండవని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరిద్ర ప్రసాద్ పేర్కొన్నారు. తోటగరువు జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు చదువే ప్రధాన మార్గమని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థినులను ఉద్దేశించి అన్నారు. అన్నింటికీ మూలాధారం చదువే అని.. నిర్లక్ష్యం చేయకుండా బాగా పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ప్రతి బాలికా బాగా కష్టపడి సునీత విలియమ్స్, పీవీ సింధు, ఇంకా ఉన్నత స్థాయిలో ఉన్నవారిలా ఎదగాలని ఆకాంక్షించారు. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా కలలు కనాలని, వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. నిజాయితీగా కృషి చేస్తే.. మీ తల్లిదండ్రులు, అధికారులు, సమాజం అండగా నిలుస్తుందని చెప్పారు. ఇటీవల వచ్చిన పరీక్షా ఫలితాల్లో టాపర్లంతా అమ్మాయిలే ఉండటం నిజంగా హర్షణీయమని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని పేర్కొన్నారు. అమ్మాయిలు ఎవరికీ తీసిపోరని, అందరూ ఆశ్చర్యపోయేలా జీవితంలో రాణించాలని సూచించారు. మహిళా సాధికారత, పురోగతి కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందని, వచ్చిన ప్రతీ అవకాశాన్నీ



తప్పకుండా సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని హితవు పలికారు. చదువుతో పాటు ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, దృఢమైన ఆహారం దృఢమైన సంకల్పం ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎప్పుడైనా అనుకోని రీతిలో ఇబ్బందులేమైనా ఎదురైతే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరైనా వేధించిన క్రమంలో భయాందోళనలు చెందరాదని.. 1098 టోల్ ఫ్రీ నెంబర్ను ఆశ్రయించాలని, అధికారులు, పోలీసుల నుంచి తక్షణ సాయం అందుతుందని చెప్పారు. పాఠశాలకు రావడానికి ఎప్పుడూ బద్ధకించవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులకు సూచించారు. ఈ క్రమంలో చిన్నారులు ఏర్పాటు చేసిన వైట్ బోర్డుపై బాలికల సంరక్షణకు మద్దతు తెలుపుతూ కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం వివిధ పోటీల్లో, చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈవో, హెచ్.ఎం., ఇతర ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూజీసీ-ఎంఎటిటిసి గౌరవ డైరెక్టర్గా కె.ఈశ్వర్ కుమార్ అంతర్జాతీయ విద్యార్థుల డీన్ గా పాల్ డగ్లస్

**-సెక్యూరిటీ ప్రొఫెసర్ ఇన్చార్జిగా ఆశ ఇమ్మానియేల్ రాజు**

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం యూజీసి మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్గా ఆంధ్రవిశ్వవిద్యాలయం పార్మశీ కళాశాల ఆచార్యులు కె.ఈశ్వర్ కుమార్ నియమితుల య్యారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్ నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ గా ఆచార్య ఎస్. పాల్ డగ్లష్ నియమితులయ్యారు. సెక్యూరిటీ భాగం ప్రొఫెసర్ ఇన్చార్జిగా ఆచార్య సి.హెచ్. ఆశ ఇమ్మానియేల్ రాజు నియమితులయ్యారు. వీటితోపాటు ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు కోఆర్డినేటర్ గా ఆచార్య వై.రామకృష్ణ, ఆచార్య కె. పద్మ లను నియమించారు. అంతర్జాతీయ విద్యార్థుల విభాగం అసోసియేట్ గా ఆచార్య ఎన్.ఎం. యుగంధర్, ఆచార్య ఎం విజయశాంతి నియమితులయ్యారు. యూజీ పరీక్షల అసోసియేట్ డీన్ గా డాక్టర్ ఎం.మురళీకృష్ణ కుమార్ నియమితులయ్యారు వీరికి ఆంధ్ర



విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్, రెక్టర్ ఆచార్య పి.కింగ్ నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు.




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### – ప్రజారవాణా వ్యవస్థలను వినియోగించుకోవాలి

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 18, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొని శ్రమదానం చేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. రాష్ట్రం మరియు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని శ్రమదానం చేసారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. స్వచ్ఛమైన గాలి అనే నినాదంతో నిర్వహించిన ఈ రోజు కార్యక్రమంలో ఉద్దేశాన్ని సాధించుటకు వాహన కాలుష్యాన్ని తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన జీవనం కొరకు స్వచ్ఛమైన గాలి అవసరమని అందుకొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట, విరివిగా మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్ వినియోగం వంటి పద్ధతులను ప్రతి ఒక్కరు ఆచరించాలని, ఇతరులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అనంతరం ఒక అడుగు ముందుకు స్వచ్ఛత వైపు అంటూ అధికారులు, సిబ్బంది స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారి సందీప్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## వాతావరణ కాలుష్య నివారణకు సైక్లింగ్

**: స్పెషల్ ఆఫీసర్ సుజాత**



**రావికమతం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** వివిధ రకాల పనులకు గ్రామ పరిధిలో సైకిళ్లు ఉపయోగించాలని మండల స్పెషల్ ఆఫీసర్ సుజాత పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె మండల కేంద్రంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటుచేసిన మానవహారం లో ఆమె మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన సందర్భాలలో మాత్రమే పెట్రోల్ తో నడిచే బైకులు ఉపయోగించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు వారానికి ఒకరోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణాలు సాగించాలని కోరారు సైక్లింగ్ వల్ల ఆరోగ్యంతో పాటు వాతావరణ కాలుష్యం తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మహేష్ డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి పత్రికపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**దేవరాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** సాక్షి దినపత్రికపై కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని దేవరాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. సాక్షిపై ప్రభుత్వ దాడులను నిర సిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలియజేశారు. సాక్షిపై పోలీసుల దాడులు మాను కోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ కల్తీ మద్యంపై వాస్తవ కథనా లను ప్రచురిస్తున్న సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి, సిబ్బందిని విచారణ పేరుతో పోలీసులు వేధించడం సరికాదన్నారు. విచారణ పేరుతో 170 ప్రశ్నలు సంధించడం అన్యాయమన్నారు. ఎడిటర్ ను వేధింపులకు గురిచేసేలా కేసులు నమోదు చేసి, విచారణకు రావాలని పోలీసులు నోటీసులు జారీ చేయటం దారుణమన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక వార్తలు రాసినంత మాత్రాన పత్రికా సంపాదకులు, విలేకర్లపై ప్రభుత్వం కక్షపూరిత



చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కె. అప్పారావుకు పాత్రికేయులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బివిఎస్ ప్రసాద్, పక్కుర్తి గణేష్, పట్నాల నాగభూషణం, గెద్దం నగేష్ పాల్గొన్నారు.

# బాణసంచా అక్రమ నిల్వలు విక్రయాలపై సమాచారం ఇవ్వండి

- అనుమతుల్లేని తయారీ, నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు
- ప్రమాదాల నివారణకు యజమానులు జాగ్రత్తలు పాటించాలి
- పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం
- దీపావళిని సురక్షితంగా, ఆనందంగా జరుపుకోండి
- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణసంచాను అనుమతి లేకుండా తయారు చేయడం, నిల్వ ఉంచడం లేదా విక్రయించడం చట్టపరంగా నేరం అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్నిప్రమాదాల నివారణ కోసం స్పష్టమైన నిబంధనలు నిర్దేశించిందని, ప్రజల భద్రత కోసం అందరూ వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. లైసెన్స్ ఉన్న దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలి. లైసెన్స్ లేని వారు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణసంచా విక్రయం/తయారీకి అనుమతి ఉన్న షాపులు అగ్నిప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి. తాత్కాలిక లైసెన్స్ కలిగిన వారు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల



ప్రకారం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి విక్రయదారుడు తమ షాపులో నీరు, ఇసుక, అగ్నిమాపక పరికరాలు వంటి సాధనాలు సిద్ధంగా ఉంచుకోవాలి. మైనర్లను బాణసంచా తయారీ లేదా విక్రయ పనుల్లో పెట్టకూడదు. లైసెన్స్ కలిగి ఉన్నవారు లైసెన్స్ లేని వారికి బాణసంచా విక్రయిస్తే, సంభవించే ప్రమాదాలపై పూర్తి బాధ్యత వారిదే అవుతుంది. బాణసంచా విక్రయ కేంద్రాలు జనావాసాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాలకు దూరంగా ఉండాలి. దీపావళి సందర్భంగా అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేయడం, విక్రయించడం, తయారుచేయడం లేదా వినియోగించడం చేసిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రేలుడు పదార్థాల చట్టం, బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి, తనిఖీలు ముమ్మరం చేశామని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి నియమ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. "దీపావళి పండుగను అందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి. సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే వినియోగించాలి. పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి" అని పేర్కొన్నారు. అలాగే ఏవైనా అవాంఛనీయ సంఘటనలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్‌కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ నిల్వలు లేదా విక్రయాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# అధికారులు, అండదండలతో గ్రావెల్ తరలింపు అంటున్న గ్రామస్తులు

**- కొండకర్ల రెవెన్యూలో సర్వేనెంబర్ 136/1 లో దర్జాగా గ్రావెల్ తోలకాలు**

**- ఫోన్ చేసిన స్పందించని రెవెన్యూ పోలీసు,అధికారులు**

**- కోర్టులో ఉన్న భూమి నుంచి దర్జాగా మట్టి తరలిస్తున్న మట్టి మాఫియా**

**అచ్చుతాపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల రెవెన్యూ లో గల సర్వే నెంబర్ 136/1 లో అడ్డు అదుపు లేకుండా పట్టపగలే గ్రావెల్ తరలిస్తున్నారు కానీ సంబంధించిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకవైపు మైనింగ్. విజిలెన్స్ అధికారులు దాడులు చేసి రెండు రోజుల అయినా ఆవలేదు గ్రావెల్ మాఫియా మాత్రం శనివారం ఉదయం నుండే పోలకాలు మొదలుపెట్టారు. శనివారం శుక్రవారం దాడులు చేసే 200 మిషన్లు రెండు జెసిబి ఒకటి లారీలు 6 సీజ్ చేశారు. అయినప్పటికీ గ్రావెల్ మాఫియా మాత్రం ఎప్పటికప్పుడే మట్టి గ్రావెల్ తరలిస్తూ ఉంటున్నారు. ఇలా అయితే ముందు ముందుకు ప్రకృతి నాశనం అవుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇకనుండి ఎక్కడపడితే అక్కడ జరుగుతున్న అక్రమ గ్రావెల్ మాఫియా పై సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా ఈ రోజు కొండకర్ల అందాలాపల్లి గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త





ఒక రైతు కి సంబంధించిన భూమిలో అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్నారని స్థానిక పోలీసులకు,రెవెన్యూ అధికారులు కు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదని వాపోయాడు రైతు ఇప్పటికే రెండు సార్లు పి.జి.ఆర్.ఎస్ లో కలెక్టర్ గారికి పిర్యాదు చేసినప్పటికీ ,కోర్టులో కేసు ఉన్నప్పటికీ కోర్టు ఉత్తర్వులను కూడా లెక్క చేయకుండా దౌర్జన్యంగా తన భూమి నుండి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని గ్రావెల్ మాఫియా నుండి మమ్మల్ని కాపాడి నా భూమి నీ నాకు ఇప్పించవలసిందిగా ఉన్నతాధికారులను వేడుదుకుంటున్న రైతు తనకు న్యాయం జరగక పోతే ఎంత వరకైనా పోరాటం చేయడానికి వెనుకాడనని హెచ్చరించాడు.




## ఘనంగా అంతర్జాతీయ బాలికాదినోత్సవం

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత : కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సుగుణకుమారి



**గరుగుబిల్లి,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో శనివారం కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. అంతర్జా తీయ బాలికా దినోత్సవం సందర్భం గా మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ద్వారపు రెడ్డి పుణ్యవతి, పల్ల వసంతకుమారి, మరణ గౌరీశ్వరి, అదేవిధంగా గరుగు బిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కిల్లాడ హర్షవర్ధిని,గంట జ్ఞాపిక, ఇజ్జురోతు తులసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాలకు చెందిన వై.శాంతి, యు అలేఖ్య, రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి కావ్యశ్రీ, కె.లాలస్య, పి.గంగారత్నంలకు బహుమతులను అందజేయ డం జరిగిందని ఐసిడిఎస్ పిఓ గొట్టాపు సుగుణకుమారి తదితరులు పాల్గొన్నారు.





# నిబంధనలకు నీళ్లొదిలి...

## యధేచ్ఛగా బాణాసంచా అమ్మకాలు

**పార్వతీపురం, అక్టోబర్ 18,మేజర్ న్యూస్ :** బాణాసంచా అమ్మకాల్లో నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. పట్టణంలో బాణాసంచా విక్రయాలకు 12 మంది వ్యాపారులు దరఖాస్తు చేయగా6గురికి అధికారులు అనుమతులు మంజూరు చేసారని సమాచారం.కాగా అనధికారికంగా అనేకమంది అమ్మకాలు సాగిస్తున్నారు. వీరిని నియంత్రించే వారే కరువు అయ్యారు. అనుమతి పొందిన వ్యాపారులు తమ సరుకును గ్రామాలకు తరలించి సిండికేట్ గా విక్రయిస్తున్నట్టు గుస గుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు ప్రమాదకరమైన చైనా టపాసులు కూడా విక్రయిస్తున్నట్టు భోగట్టా. బాణాసంచా విక్రయ దుకాణాల వద్ద కూడా ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కాగా కొన్ని శాఖలకు చెందిన అధికారులు ఇప్పటికే వ్యాపారులు నుండి ఆమ్యా మ్యా లు వసూలు చేసినట్టు తెలుస్తోంది.ఈ వ్యాపారాలు నిబంధనలు ఎ మేరకు పాటిస్తున్నారో అధికారులు ఎప్పుడైనా పర్యవేక్షించారా తుతు మంత్రంగా అధికారులు పోతున్నారు. మేము లైసెన్సు తీసుకున్నాం, అధికారులు లకు మేము ఇవ్వవలసినది ఇచ్చాం అంతా మా ఇష్టం ఎవరు ఏమి చేసుకుంటారో అన్న ధోరణిలో మాతబీ యాజుమానులు అమ్మకం సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## నేడు పోలమాంబ ఆలయంలో ధనలక్ష్మి పూజలు

**– ఆలయ ఈవో బి.శ్రీనివాసరావు వెల్లడి**



**మక్కువ, అక్టోబర్ 18,(మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్రల ఇలవేల్పు, గిరిజన ఆరాధ్య దేవత శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో నేడు అనగా ఆదివారం నాడు శ్రీ ధనలక్ష్మి (మహాలక్ష్మి) కుంకుమ పూజలు నిర్వహించబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రముఖ ఋత్విక్కులచే శాస్త్రోక్తముగా శ్రీ ధనలక్ష్మి కుంకుమ పూజలు జరిపించబడునని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో నేడు నిర్వహించనున్న సామూహిక కుంకుమ పూజలకు భక్తులు యావన్మంది విచ్చేసి శ్రీ ధనలక్ష్మి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందవలసినదిగా వారు కోరుచున్నాము. పూజా కార్యక్రమం ఉచితంగా నిర్వహించబడునని ఈ సందర్భంగా కార్య నిర్వహణ అధికారి తెలిపరిచారు.

## కొత్త పనులు గుర్తింపునకు పటాల ద్వారా అవగాహన



**బలిజిపేట అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** మండలం వేంగాపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2026 – 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులు గుర్తింపునకు సామాజిక పటాల ద్వారా ముందుగా అవగాహన కల్పించడం జరుగుతుంది. తద్వారా మండలానికి కావలసిన 58 కోట్ల రూపాయల పనులను గుర్తించాలని ఆర్ శ్రీవాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలు సంబంధించి ముందుగా అవగాహనపరిచి గ్రామ పంచాయతీకి సంబంధించిన లేబర్ బడ్జెట్ కి పనులను గుర్తించాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం వెంగాపురం, పలగర, చిలకలపల్లి, వెంగళరాయపురం గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంగాపురం గ్రామ ఎంపీటీసీ గులుపల్లి మురళి, ఎంపీడీవో వాణిశ్రీ, ఏపీవో కేశవరావు,సెక్రెటరీ వెంకట్ నాయుడు, టిఏ, సర్వే పవణు, పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటాలి పరిసరాలను పరిరక్షించాలి

– ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి చెట్లుగా పెంచాలి – స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే గాలి కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం పార్వతిపురం పార్వతీపురం, మున్సిపాలిటీలో నిర్వహించారు. 18, 19 వార్డులకు చెందిన స్మశాన వాటికలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య విభాగం సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలలో మూడో శనివారం ఒక టీమ్ తో స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈరోజు ఈ స్వర్గధామంలో మట్టి వేయించడం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. గాలి కాలుష్యం జరిగితే అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని, ఈ కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ, పరిసరాల్లో నాలుగు, ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించి చెట్లుగా పెంచాలని అన్నారు. మనం చూస్తూనే ఉన్నాం.. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పెద్ద నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉందని, ఆయా ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలి కరువైందని అన్నారు. ఆ విధంగా మన పార్వతీపురం ప్రాంతం తయారవ్వకుండా ఉండాలంటే గాలి కాలుష్యాన్ని నియంత్రణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పారిశుధ్య విభాగం అధికారులు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## 104 వాహనాని తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ ఎస్.కృష్ణ



**సీతానగరం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** 104 వాహనం లో ఉన్న వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ అన్నారు. శనివారం పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 104 వాహనాని అకస్మాత్తుగా తనిఖీ చేసి, ఎక్విప్మెంట్ పనితీరు మందుల లభ్యతను పరిశీలించారు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. వాహనంలో ఉండే వైద్య సదుపాయాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు, ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.. అలాగే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి, ఏదైనా మేజర్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్లైయితే, వెంటనే అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. వాహనంలో అన్ని రికార్డులు మందుల లభ్యత పరిశీలించారు వాహనాన్ని తనిఖీ చేసి పరిస్థితిని పరిశీలించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది ఉన్నారు.

## అనుమతులు, నిబంధనలు తప్పనిసరి

### – అగ్నిమాపక అధికారి ఇ.రామ సూర్యరావు



**బాడంగి, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్) :** దీపావళి సీజన్ నేపథ్యంలో బాణాసంచా విక్రయాలు నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని డొంకిని వలస స్టేషన్ అగ్నిమాపక అధికారి రామ సూర్యరావు తెలిపారు. శనివారం బాడంగి మండలంలో మీడియాతో మాట్లాడిన ఆయన "అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. అనుమతి పొందిన వారు కూడా భద్రతా నిబంధనలను తప్పక పాటించాలి. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు.అలాగే, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాణాసంచా నిల్వ, విక్రయ కేంద్రాలు భద్రతా ప్రమాణాలు పాటించడం అత్యవసరమని గుర్తుచేశారు. ఇప్పటికే తన పరిధిలోని తెర్లాం, బాడంగి, రామభద్రపురం మండలంలో గల అన్ని గ్రామాల్లోనా విస్తృత తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## తూటి కాడ కషాయంతో సుడి దోమ నివారణ



**బాడంగి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** వరి పంటలో వస్తున్న సుడి దోమ నివారణకు తూటి కాడ కషాయంతో పూర్తిగా నివారించవచ్చునని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్‌వన్ పి సూర్యలక్ష్మి అన్నారు శనివారం ఆమె ఆధ్వర్యంలో బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలో గలకృష్ణాపురంలో రైతులతో కలిసి ఆమె సామూహికంగా 100 లీటర్ల తూటి కాడ కషాయమును తయారుచేసి వరి పంట పొలంలో పిచికారి చేసి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 లీటర్ల ఆవు మూత్రములో 10 కిలోల తూటి కాడ ఆకులను వేసి ఐదు పొంగులు వచ్చే వరకు మరగబెట్టాలి.వాడే విధానం100 లీటర్ల నీటిలో 6 లీటర్ల తూటి కాడ కషాయం కలిపి పిచికారీ చేయాలి తద్వారా తూటి కాడ కషాయం తయారవుతుందని ఆమె రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్‌పీ గొర్లి శ్రీరాములు, ఆ గ్రామరైతులు పాల్గొన్నారు.

### దివ్యాంగ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లకు

## దరఖాస్తు గడువు ఈ నెల 31 వరకు



**బాడంగి, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్) :** దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను అందిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన 9, 10 తరగతులు, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాలలో చదువుతున్న విద్యార్థులు ఎన్ఎస్పీ పోర్టల్ ద్వారా అక్టోబర్ 31లోపు దరఖాస్తు చేసుకోవాలని బాడంగి హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు అన్నారు శనివారం ఓ సందర్భంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకల్యం ఆధారంగా సాధారణ వైకల్యంతో ఉన్నవారికి రూ.9,000, మేధో వైకల్యం ఉన్నవారికి రూ.11, 000, దృష్టి లోపం ఉన్నవారికి రూ.12,400, కేజీబీవీల్లో చదువుతున్న బాలికలకు రూ.14,600 ఆర్థికసాయం అందుతుందని దరఖాస్తుకు యుడిఐడి, ఆదాయ, కుల సర్టిఫికేట్లు, ఆధార్,బ్యాంకు ఖాతా వివరాలు తప్పనిసరి. పాఠశాల, కళాశాల స్థాయి వెరిఫికేషన్ నవంబర్ 15లోపు పూర్తి చేయాలి. ఇది కాకుండా సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఎస్కార్ట్, రవాణా, రీడర్, బాలికల సైఫండ్, హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్స్ కూడా అందిస్తున్నట్లు ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు తెలిపారు.

## సప్తధాన్యాంకుర కషాయంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్) :** మండలంలోని బాడంగి గ్రామ రైతు తాన్న కృష్ణ, కోడూరు గ్రామానికి చెందిన ఎం. బంగారు నాయుడు పంట పొలాల్లో సప్తధాన్యాంకుర కషాయాన్ని శనివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై.సత్య నారాయణ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సామూహికంగా తయారు చేయడం జరిగింది.

ఈసందర్భంగా రైతులకు కషాయం తయారీ విధానాలు ఆయన వివరించారు. "నువ్వులు, బొబ్బర్లు, పెసలు, మినుములు, శనగలు, కొందులు, గోధుమలు–ఒక్కొక్కటి 100 గ్రాములు తీసుకోవాలి. ముందుగా నువ్వులను 12 గంటలు నీటిలో నానబెట్టి, తర్వాత మిగతా ధాన్యాలను కలిపి మరో 12 గంటలు మొలకలు వచ్చేలా ఉంచాలి.

మొలకలు వచ్చిన తరువాత వాటిని మెత్తగా రుబ్బి, 100 లీటర్ల నీటిలో 10 లీటర్ల పశువుల మూత్రం కలిపి 24 గంటలు మరుగు పెట్టాలి" అని వివరించారు. తయారైన ఈ సప్తధాన్యాంకుర కషాయాన్ని నీరు కలపకుండా వరి పంటలో పొట్ట దశ మరియు చిరు పొట్ట దశలలో పిచికారీ చేయాలి. దీంతో గింజ నాణ్యత మెరుగుపడటంతో పాటు పొల్లు గింజలు రాకుండా పంట ఆరోగ్యంగా పెరుగుతుందని, అధిక దిగుబడి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీఆర్‌పీ టీ. రామలక్ష్మి, ఎం. సుభద్ర, బీఆర్పీ ట్రైనర్ టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.రావివలసలో స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర

### కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించిన ఎంపీడీఓ



**మెరకముడిదాం అక్టోబరు 18 మేజర్ న్యూస్ :** మండలంలో శనివారం ఎంపీడీఓ గొర్లె భాస్కర రావు ఆధ్వర్యంలో ఎం.రావివలస గ్రాము స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్రగా తయారు చేసే విధంగా ప్రభుత్వము కృషి లో భాగమే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమం." ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా, ఆరోగ్యంగా, సంతోషంగా మార్చాలని లక్ష్యంతో రూపొందించిన ఒక దార్శనిక ప్రణాళికనే "స్వర్ణాంధ్ర"గా పిలుస్తారు. పరిశుభ్రత వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణ పై దృష్టి సారించే మరో కార్యక్రమం" స్వచ్ఛ ఆంధ్ర" ఈ రెండింటినీ కలిపి స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంగా పిలుస్తూ, దీని ద్వారా రాష్ట్రంలో పరిశుభ్రమైన, సంపన్నమైన భవిష్యత్తును ప్రజలకు అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే మండలంలో ఎం.రావివలస గ్రామంలోఎంపిడిఓ గొర్లె. బాస్కరరావు ఆధ్వర్యంలో ఈ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ భాస్కర రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రజలు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. తమ వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలలో శ్రమదానం చేసి పరిశుభ్రమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్ ను సాధించే సంకల్పానికి కృషిచేయాలని కోరారు. పరిశుభ్రత గురించి ప్రతి ఒక్కరు వేసిన ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, ఆర్థికంగానూ, ఆరోగ్యంగానూ, సంతోషంగానూ, ఉంచేందుకు దోహదపడుతుందన్నారు. "వాహన కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలి పీల్చుటకు, ఎంపీడీఓ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట, విరివిగా మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్ వినియోగం వంటి పద్ధతులు గురించి అవగాహన కల్పించి వీటి ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చిన అన్నారు. అనంతరం విధ్యార్ధులుతో అవగాహన ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ, మానవహారం చేపట్టి స్ధానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శాతంవలస పీఏ సి యస్ అధ్యక్షులు పిన్నింటి. అప్పలనాయుడు, మండల విద్యాశాఖాధికారి ఎం .చంద్రశేఖర్, మహాత్మాగాంధీ ఉపాధి హామి పథకం ఈ సి అల్లెన. నరేంద్ర కుమార్, సిహెచ్.ఓ. ఆర్. రామారావు, హౌసింగ్ ఏఈ మురళీ, స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ చుక్క. శివ, సచివాలయ, ఆరోగ్య, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడా ఎంపికలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** మండల స్థాయి అండర్ 14, 17 స్కూల్ గేమ్స్ ఎంపికలు శనివారం ఘనంగా ముగిసాయి. రెండు రోజులపాటు సాగిన ఈ స్కూల్ గేమ్స్ లో వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, చెస్, అథ్లెటిక్స్, యోగ క్రీడ ఎంపికలు జరగగా ఈ ఎంపికల్లో 16 పాఠశాలల నుంచి 550 మంది అండర్ 14 17 ఎంపికలకు బాలబాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలలో 200 మంది వరకు ఎంపికలలో విజేతలుగా నిలిచారు. అయితే రెండు రోజులు పాటు సాగిన ఈ క్రీడా ఎంపికలకు భోజన సదుపాయం నిమిత్తం కేఎంసీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి తో పాటు మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చారు. ఈ పోటీలను ఏఎంసీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి తో పాటు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చందక రామకృష్ణ, సర్పంచ్ మామిడి అప్పయ్యమ్మ, ఉప సర్పంచ్ సురేష్ రెడ్డి, మండల క్రీడల కోఆర్డినేటర్ ఆదిలక్ష్మి, పలు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల వైసిపి పార్టీ నేతల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణకు శ్రీకారం

**గుర్ల, అక్టోబర్ 18(మేజర్ న్యూస్) :** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు మండల వైసీపీ నేతలు శనివారం నుండి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వల్లాపురం, శేషపుపేట, జమ్మూపేట, తాటిపూడి గ్రామాల్లో పర్యటించి సంతకాలు సేకరణ ప్రారంభించారు.మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు రాష్ట్ర వైయస్సార్ పార్టీ కార్యదర్శి. కే.వి సూర్యనారాయణ రాజు(పులి రాజు) జడ్పిటిసి సీర అప్పలనాయుడులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వైద్య విద్యను, వైద్యాన్ని అందివ్వాలన్నది ప్రధాన ఉద్దేశమని కోరుతూ మన నాలుగు గ్రామాల ప్రజలు అందరూ సంతకాలు చేసి మీ మద్దతు ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో గత మన వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని అందులో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టి ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రజల నుండి సంతకాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో బెల్లాన బంగారునాయుడు,బోళ్ల మణి, ఆయా గ్రామాల సర్పంచులు, వైస్ సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# కోటి సంతకాల సేకరణలో భాగస్వామ్యం కావాలి



**చీపురుపల్లి అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో సేకరిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కోరారు. సంతకాల సేకరణ లో భాగంగా మేజర్ పంచాయతీ పరిధిలో ఆకులపేట, పిల్లపేట గ్రామాల్లో పర్యటించి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా మండలంలో అన్ని గ్రామాల పార్టీ కమిటీలు, అనుబంధ విభాగాల నియామకం పూర్తి చేయాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలను సేకరించారు.

ఈ కార్యక్రమంలో చీపురుపల్లి పట్టణ నాయకులు గిరిడి రాందాస్, ముల్లు పైడిరాజు, కోసిరెడ్డి రమణ, స్థానిక వార్డు మెంబర్లు మీసాల సాయి, బురద మహేష్, తలచిట్ల రాము, కర్నపు ఆదినారాయన, ఇజ్జురోతు రమణ, అప్పల నాయుడు, సతివాడ అప్పారావు, సతివాడ ఆదికృష్ణ, మీసాల గౌరీ, రాజేష్, పండు, రమేష్, శాంతారావు పాల్గొన్నారు.

కాగా మండలంలోని మెట్టపల్లి గ్రామంలో వైసీపీ జిల్లా నాయకులు ఇప్పిలి అనంతం, ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల అధ్యక్షుడు మీసాల వరహాలనాయుడు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మీసాల ఈశ్వరరావు, చందక గురినాయుడు, వెంకీ, రాంకి, మీసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో స్వచాంద్ర స్వర్ణాంద్రను బహిష్కరిస్తున్నాం



**రామభద్రపురం మేజర్. న్యూస్ :** రాష్ట్ర ఫ్యాప్టో ఇచ్చినపిలుపు మేరకు పాఠశాలలో 3వ శనివారం నిర్వహించే స్వచాంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పాఠశాలల్లో భహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు జెసి రాజు తెలియచేసారు. శనివారం సాయం త్రం రామభద్రపురం ఉనత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన తెలియచేసారు. అత్యవసరమైన 6 డిమాండ్లను పిఆర్ సి, ఐఆర్ డిఏలు, యాప్‌ల సమస్య తదితర డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించే వరకు దశాలవారిపోరాటాలను చేస్తామన్నారు. మండల నాయకులు బొప్పే రవికుమార్, సుధాకర్ లు మాట్లాడుతూ స్వచాంద్ర. స్వర్ణాంధ్ర కార్యక్రమం కానీ ఫోటోలు ఆన్ లైన్‌లో పంపించడం కానీ చేయమన్నారు.అందుకు సంబంధించిన గూగుల్ పత్రాలను కూడా పంపించమని ,అలాగే మరుగుదొడ్ల పరిశీలన పత్రాన్ని కూడా పంపించమని తెలిపారు ప్రధానోపాధ్యాయులు ఫ్యాప్టో పిలుపుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులు కర్రి శ్రీనివాసరావు, కృష్ణంనాయుడు లక్ష్మణరావు, వేణు, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

# హత్య చేసారని ఫిర్యాదు చేసినా చర్యల్లేవ్

## – పోలీసులపై మృతుని కుటుంబికుల ఆరోపణ




**చీపురుపల్లి అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** తమ కుమారుడిని పనిచేయించుకున్న యజమానే చంపేసాడని పోలీసులకు ఫిర్యాదు చేసినా సంబంధిత వ్యక్తిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని మృతుడు ఎలకల రాము తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. ఈ మేరకు మృతుడి తల్లిదండ్రులు ఎలకల రమేష్, సింహాచలం, బంధువులు ముగిది పైడితల్లి, గొల్ల, సత్యవతి, రాధ, రమ శనివారం ప్రెస్ క్లబ్ వద్ద విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పుర్రేయవలస గ్రామ సమీపంలో నేల బావిలో శవమై తేలిన ఎలకల రాము (26) యువకుడి మృతి పట్ల పోలీస్ అధికారులు చాకచక్యంగా దోషులను తప్పించుటకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారంటూ మృతుని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

మృతుడు పనిచేసిన కర్మాగారం వద్ద సంబంధిత యజమాని సన్యాసిరావు తన భార్యతో భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో హత్య చేసి నేలబావి లో పడేసారంటూ మృతుడి తల్లిదండ్రులు, బంధువులు పాత్రికేయులకు వివరించారు. ఈ సంఘటనకు సంబంధించి బహిరంగ ఆరోపణలు చేస్తున్నప్పటికీ పోలీసు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ బాధితులు ప్రశ్నించారు. ఇప్పటికైనా చీపురుపల్లి పోలీస్ అధికారులు స్పందించి ఈనెల 7 నుండి 12వ తేదీ వరకు మృతుడు రాము సెల్ ఫోన్ కాల్ లిస్ట్ తో పాటు యజమాని సన్యాసిరావు, అతని భార్య ఫోన్ కాల్ కి సంబంధించి లిస్టును బాధిత కుటుంబాల వద్ద బహిర్గతం చేయాలని వారు కోరారు. చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యకు పాల్పడిన వ్యక్తికి కొమ్ముకాస్తూ సంఘటనను సద్దుమణిగించడానికి అధికార పార్టీ అండదండలతో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. మృతుడి రాము ఇంటిలో ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యల పేరుతో కేసును పక్కతోవ పట్టించడానికి పోలీస్ అధికారులు కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారంటూ బాధిత కుటుంబం ఆరోపించింది. నేర చరిత్ర గల సన్యాసిరావు గతంలో అతని భార్య పైన కూడా హత్య ప్రయత్నం, తన తండ్రి మృతి కూడా ప్రధాన కారకుడని వారు బహిర్గతం చేశారు. తమ కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ చీపురుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం పోలీస్ అధికారులు ఎటువంటి విచారణ నిర్వహించలేదని వారు ఆరోపించారు. మృతుడి తల్లిదండ్రులు బంధువులు చేస్తున్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నామంటూ సంబంధిత పోలీస్ అధికారులు చేతులు దులుపుకోవడం వెనుక స్థానిక పోలీస్ అధికారికి హత్య జరిపిన నిందితుడి కుటుంబానికి బంధుత్వాలు ఉన్నాయంటూ వారు ఆరోపించారు. స్థానిక నాయకుల అండదండలు కూడా ఉన్నాయంటూ బాధిత కుటుంబాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు తమ కుమారుడి మృతి పట్ల స్పష్టమైన పరిశీలన జరిపి దోషులను శిక్షించాలని, లేనియెడల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## తెర్లాంలో డి.పట్టా భూములు పరిశీలించిన తహశీల్దార్



**తెర్లాం, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** తెర్లాం రెవెన్యూ పరిదిలోగల డి.పట్టా భూములను తహశీల్దార్ జి హేమంత్ కుమార్ శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిని వెంటబెట్టుకొని వెళ్లి సర్వే నెంబర్లను పరిశీలించి డి.పట్టా భూములను గుర్తించారు. ప్రభుత్వ భూములు డి.పట్టా భూములను ఎవరు ఆక్రమించిన వారిపైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్య క్రమంలో ఆయనతో పాటు వీఆర్వో లు డి.రాము ఎస్. శ్రీనివాస రావు సుధాకర్ వి.ఎస్. కోరాడ శర్వాణి తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

### – నగర పంచాయతీ కమిషనర్ జయరాం



**నెల్లిమర్ల, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని నగర పంచాయతీ కమిషనర్ టి జయరాం, చైర్ పర్సన్ బంగారు సరోజిని చెప్పారు. పట్టణంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారిలో ర్యాలీ చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. నగర పంచాయతీని స్వచ్ఛ పట్టణం గా తీర్చిదిద్దడానికి పట్టణవాసులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, జనా ప్రసాద్, ముడిమంచి లక్ష్మణ, బంగారు శంకరరావు, మెప్మా సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ

### – అథ్లెటిక్స్ విభాగంలో మెరిసిన శ్రీ సాయి నారాయణ స్కూల్




**భోగాపురం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** విద్యా విధానంలో క్రమశిక్షణతో పాటు, క్రీడల్లోనూ రాణించే విధంగా పాఠశాల యాజ మాన్యం తీసుకుంటున్న చొరవ అభినందనీయం. భోగాపురం హైస్కూల్లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భోగాపురం మండల కేంద్రానికి చెందిన శ్రీ సాయి నారాయణ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ సాధించారు. అండర్-14 విభాగంలో కె.మణికంఠ వాలీబాల్, 100, 200 మీటర్స్ అథ్లెటిక్స్ విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. బి.రోహిత్ 400 మీటర్స్ రన్నింగ్‌లో మొదటి స్థానం, లాంగ్ జంప్‌లో రెండో స్థానం, అండర్-17 విభాగంలో కె.వెంకట సాయిగణేష్ అథ్లెటిక్స్ విభాగంలో 100, 400 మీటర్లు లాంగ్ జంప్ క్రీడల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకుని వీరంతా డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ టి.సుధీర్ తెలిపారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులుశివప్రసాద్‌ను అభినందించారు.

## భోగాపురం మండల సర్వేయర్‌గా శివాజీ

### – గతంలో పనిచేసిన అనుభవంతోనే భూసమస్యలు పరిష్కరించేందుకు వీలు



**భోగాపురం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల సర్వేయర్‌గా శివాజీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన మధు కేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిందే. మరలా ఈ స్థానాన్ని భర్తీ చేసేలా సమర్థవంతమైన అధికారిని వేసేందుకు ఉన్నతాధికారులకు ఒక పరీక్షగా మారింది. ఎందుకంటే భోగాపురం రెవిన్యూశాఖలో పని చేయాలంటే కత్తి మీద సాము వంటిదని, గతంలో ఇక్కడ పనిచేసిన ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవడంతో పాటు అనేక సమస్యలు ఎదుర్కొన్నట్లు కొన్ని నివేదికలు తెలి పాయి. ఈ క్రమంలో గతంలో ఇక్కడ మండల సర్వేయర్ గా పనిచేసి అను భవం ఉన్న శివాజీని వేసేందుకు అధికారులు చొరవ చూపించారు. విమానా శ్రయ భూములకు సంబంధించి భూసేకరణలో ఎంతో అనుభవం ఉన్న శివాజీ ఇక్కడికి రావడం హర్షనీయం. మండలంలో ఉన్న భూ సమస్యలు, రీ సర్వే విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహచర సిబ్బందితో పని చేయించగలిగే అధికారిగా ముందుకు వెళ్తారని ఆశిద్దాం.

## గ్రంథాలయంలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**తెర్లాం, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర...స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి గ్రంథాలయ కార్యాలయం పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను ఏరువేసి ప్రశాంతమైన వాతావరణాన్ని కలి గింపజేశారు. గతంలో నాటిన మొక్కలకు సస్యరక్షణ చేస్తూ మొక్కలు పెరుగుదలకు సరైన సదుపాయాలను కలుగజేశారు. గ్రంథాలయానికి వచ్చిన పాఠకులకు వారి మనస్సు కూడా ఆహ్లాదకరంగా ఉండేలా గ్రంథాలయ పరిసరాన్ని తీర్చిదిద్ది స్వచ్ఛ...స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రశాంతత కలిగించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు పాఠకులు పిల్లలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు కమిషనర్ నల్లనయ్య దీపావళి శుభాకాంక్షలు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 18: మేజర్ న్యూస్ :** నగర ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఉత్సాహంగా, సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. ఈ మేరకు నగర ప్రజలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. వాతావరణ కాలుష్యం, శబ్ధ కాలుష్యం తక్కువగా ఉత్పత్తి చేసే టపాసులు కాల్చి, నూనె దీపాలు వెలిగించి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**అక్టోబర్ 20న పిజి ఆర్ఎస్ జరగదు :** దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 20 వతేదీ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం శెలవు రోజుగా ప్రకటించినందున నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే పిజి ఆర్ఎస్ ను నిర్వహించడం లేదని కమిషనర్ నల్లనయ్య తెలిపారు. ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## స్వచ్ఛ సమాజం సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### – ఎంపీడీవో భానుమూర్తి



**మెంటాడ, మేజర్ న్యూస్ :** పల్లె సీమలు, పట్టణాలు స్వచ్ఛంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఎంపీడీవో భానుమూర్తి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా శనివారం మెంటాడ మండల పరిషత్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ం స్వచ్ఛత మన ఇంటి ఆవరణ నుంచే ప్రారంభం కావాలని, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యానికి బాటలు వేస్తాయని తెలిపారు. స్వచ్ఛతతోపాటు కుటుంబాల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో కాలుష్యంపై అవగాహన కల్పిస్తూ, "తక్కువ దూరాల ప్రయాణాలకు సైకిల్ వినియోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు" అని సూచించారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలుష్యరహిత వాతావరణం, పరిశుభ్రత ప్రాధాన్యం పై సిబ్బందికి, ప్రజలకు వివరణాత్మక అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణ ఏ.పియమ్.అన్నపూర్ణ కార్యాలయ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని లేఅవుట్‌లో... నిర్మాణ పనులను అడ్డుకున్న అధికారులు





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 18: మేజర్ న్యూస్ :** నగరంలో కేఎల్ పురంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్న లేఅవుట్ లో నిర్మాణ పనులను శనివారం నగర పాలక సంస్థ ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది అడ్డుకున్నారు. కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవి రమణమూర్తి, టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు అక్కడికి చేరుకుని నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న లేఅవుట్ లో జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తప్పనిసరిగా లేఅవుట్లు ఏర్పాటు చేసే ముందు అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య పేర్కొన్నారు.

# సుపరిపాలన బీజేపీతోనే సాధ్యం : వేముకొట్టి గిరిబాబు



రామభద్రపురం, అక్టోబరు 18 ( మేజర్ న్యూస్: దేశంలో సుపరిపాలన భారతీయ జనతాపార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముకొట్టి గిరిబాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం దిశగా మోడీ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు ఎంతో ఉపయోగమైందని అన్నారు. రైతులకు, మహిళల సంక్షేమం కోసం కొత్తకొత్త పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. దేశంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. అనంతరం తహసీల్దార్ అజారఫీ జాన్కు బీజేపీ పార్టీ తరపున గిఫ్ట్ పేకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షురాలు మూడడ్ల ఆదిలక్ష్మీ, బీజేపీ బొబ్బిలి రూరల్ అధ్యక్షులు తాడ్డి ఈశ్వరరావు, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు చొక్కావు రామారావు, బీజేపీ నాయకులు బొత్స అప్పయ్యమ్మ, పెరుమాళి శ్రీనివాస్పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే విధంగా కృషి చేయాలి : ఎంపీడీవో రత్నం




**రామభద్రపురం, అక్టోబరు 18 (మేజర్ న్యూస్) :** అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని ఎంపీడీవో రత్నం కోరారు. మండలంలోని ఆరికతోట అంగన్వాడీ కేంద్రా న్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం అందించడంలో అలసత్వం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లలకు ఫుడ్ మెనూ పక్కాగా అమలు చేయాలని సూచించారు. అలాగే బాలింతలు, గర్భిణుల రేషన్ పరిశీలించారు. పిల్లల వర్కుషీటు ఏ విధంగా నింపాలి, వారి జ్ఞాపక శక్తిని పెంచేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో వరహాలమ్మ, మండల విద్యాశాఖాధికారి అమిటి తిరుమలప్రసాద్ పాల్గొన్నారు.

# నేర పరిశోధనలో డిఎన్ఎ కీలకం




**నెల్లిమర్ల, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** సాధారణంగా ప్రకృతి విపత్తులు లేదా వివిధ సంక్లిష్ట నేరాలలో మానవ దేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ ఆధారం చాలా కీలకమని హైదరాబాద్‌లోని బ్రిక్ –సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (సిడిఎఫ్‌డి) సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.మధుసూదనరెడ్డి అన్నారు. శనివారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఇన్నోవేషన్స్ ఇన్ డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచంలో ఎంత మంది ఉన్నా డిఎన్ఎ ప్రతి మనిషికి మనిషికి వేర్వేరుగా ఉంటుందన్నారు. వీటిలె ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలపై వివరించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి ఆయనకు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ రవికుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ హైరాక్ దాస్, విభాగాధిపతి డాక్టర్ నాగ జోగయ్య, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన బాలికల క్రీడోత్సవం.. పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల






**లక్క వరపు కోట, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్) :** లక్కవరపుకోట మండల కేంద్ర ఏపీ మోడల్ స్కూల్లో శనివారం ఉదయం 10 గంటలకు ఎల్.కోట మండల స్థాయి బాలికల ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలను ఎల్.కోట మండల విద్యాశాఖ అధికారి జి.శ్రీనివాసరావు లాంచన ప్రాయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ వైస్ ప్రిన్సిపాల్, ఎల్ కోట మండల క్రీడా కోఆర్డినేటర్ పోలుపర్తి వెంకట్రావు, జి శ్రీనివాసరావు గొల్జాం, గాడి రవికుమార్ గంగుబూడి , వెంకటరమణ కొట్యా డ, సూరి దేవుడమ్మ క ల్లేపల్లి రేగా, కొండమ్మ ఎల్ కోట కేజీబీవీ, జయలక్ష్మి ఏపీ మోడల్ స్కూల్ ఎల్కోట, డాక్టర్ పొట్నూరు శ్రీరాములు చందులూరు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఏడు పాఠశాలలుకు చెందిన 110 మంది బాలికలు పాల్గొన్నారు. ఎల్.కోట మండలం క్రీడా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ క్రీడల్లో 7 విభాగాలు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్,చెస్ యోగ, అథ్లెటిక్స్ పోటీల్లో పోటీలు అత్యంత రసవత్తరంగా నువ్వా నేనాఅనట్టు బాలికలు క్రీడాకారులు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీపడ్డారని ఇందులో గెలుపొందిన క్రీడాకారులు త్వరలో జరగబోవు విజయనగరం డివిజన్‌స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఈ పోటీలను జి. శ్రీనివాసరావు, గాడి రవికుమార్, వి.వెంకటరమణ, జానపరెడ్డి సూరిదేవుడమ్మ, జయలక్ష్మి లు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారని శ్రీరాములు తెలిపారు.

# స్వచ్ఛ పార్వతీపురంలో భాగస్వాములు కావాలి : పిలుపునిచ్చిన జేసీ





**పార్వతీపురం, అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** స్వచ్ఛ పార్వతీపురంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జేసీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత,రెవిన్యూ సిబ్బందితో కలిసి జేసీ పాల్గొని స్వయంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కో నినాదంతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. ఈ నెల స్వచ్ఛమైన గాలి అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. స్వచ్ఛమైన గాలి మొక్కల ద్వారానే లభిస్తుందన్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని, అందుకే ప్రతి ఒక్కరు తమకు అందుబాటులో ఉన్న ఖాళీ స్థలంలో ఒక మొక్కను నాటాలని కోరారు. వాహన కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించడం, విరివిగా మొక్కలు నాటడం, సోలార్ విద్యుత్ వినియోగం వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

అలాగే పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని, అది అలవాటుగా చేసుకోవాలని అన్నారు. తద్వారా స్వచ్ఛ పార్వతీపురం రూపుదిద్దుకోగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో స్వచ్ఛంధ్ర పై జేసీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం : కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు



**గరుగుబిల్లి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామములో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామం లోని ఆయా వీధులలో పరిసరాలు పరిశుభ్రం చేయడంతో పాటు మానవహారం కార్యక్రమం ను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

అదే విధంగా గ్రామ పంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని ప్లాస్టిక్ వస్తువులు, పాలథిన్ కవర్లు,బ్యాగులు వాడకం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆధునిక యాజమాన్య పద్ధతులు అనుసరించాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రైతులు ఆధునిక యాజమాన్య పద్ధతులు అనుసరించాలని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అన్నెపు రామకృష్ణ అన్నారు. శనివారం గోపిదేవపేట గ్రామంలో నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అన్నేపు రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఉద్యానవన శాఖ సహకారంతో ఆర్ట్స్ సంస్థ, నాబార్డ్-వనసహజ ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జీడి, మామిడి పంటల యాజమాన్య పద్ధతులను పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. అధివాసి రైతులకు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, జీడి, మామిడి పంటలు ఆదాయాన్ని రెట్టింపు చేసే పంటలు కావడంతో రైతులు వాటిలో ఆధునిక యాజమాన్య పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచేందుకు అన్ని విధాలుగా సహకరిస్తోందని, ఈ శిక్షణల్లో నేర్చుకున్న పద్ధతులను ప్రాయోగికంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నైరా కాలేజ్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ పి.సీతారాం మాట్లాడుతూ జీడి పంటలలో ఎండు కొమ్మలు కత్తిరించడం, టీ-దోమా నివారణ, సామూహిక మంటలు, పాత మొక్కలను తొలగించి కొత్త మొక్కలు నాటడం, ప్రతి సంవత్సరం మొక్కలకు అవసరమైన పోషక విలువలను అందించడం వంటి చర్యలు చేపడితే పంట దిగుబడి మెరుగుపడుతుందని రైతులకు వివరించారు. అదేవిధంగా ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ ఎన్. సన్యాసిరావు మాట్లాడుతూ ం అధనపు ఆదాయం సాధించేందుకు ఉద్యాన పంటలు ఎంతో కీలకం అని, రైతులు జీడి, మామిడి వంటి విలువైన పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యానవన శాఖతో సమన్వయం చేసుకుంటూ రైతులు ఆధునిక పద్ధతులను నేర్చుకోవడం ద్వారా మంచి లాభాలు పొందగలరని తెలిపారు. చివరగా ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు అయంతి, సచివాలయ సిబ్బంది వసంత గారు, ఇతర సిబ్బంది, ఆర్ట్స్ సంస్థ సిబ్బంది, మన్యం సహజ ఎఫ్‌పీవో సీఈఓ బి. శంకరరావు పాల్గొని ఉద్యాన పంటల ప్రాముఖ్యత మరియు ఆధునిక సాగు పద్ధతుల గురించి రైతులకు వివరించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పాలకొండలో కోటి సంతకాల సేకరణ

**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణంలో, మండలంలో భాసూరు, బెజ్జి గ్రామాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, మాజీ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలనే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందించడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వైద్య కళాశాలలను కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు,వైస్ ఎంపీపీ కణపాక సూర్య ప్రకాష్, వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి నల్లి శివప్రసాద్, వైఎస్సార్సీపీ నాయకులు రణస్థలం రాంబాబు, వైఎస్సార్సీపీ రైతు నాయకులు బలగ మన్మథరావు, సర్పంచ్ లు యస్. మల్లేశ్వరమ్మ, శివ్వాల శ్రీనివాసరావు, ఎంపీటీసీలు కోట అజయ్ బాబు, యస్. గురివి నాయుడు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గొట్టివలసలో మొక్కలు నాటే కార్యక్రమం

## - మొక్కలు నాటిన ఎంపీడీవో జి.పైడితల్లి



**గరుగుబిల్లి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పర్యావరణం పరిరక్షించేందుకు గాను ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గొట్టివలస గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షించేందుకుగాను గ్రామ పంచా యతీల పరిధిలో పెద్ద ఎత్తున మొక్క లు నాటే కార్యక్రమం చేపట్టడంతో పాటు నాటిన మొక్కలు పాడవ కుండా ఉండేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు.గ్రామ పంచాయితీల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును విజయ వంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోరారు.గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రతగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు.ఈకార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి కె రాఘవరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్ లు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు, భూమిపై కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రాణవాయువు శాతమును పెంచడానికి సంజీవినిలా పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేట ఐటీడీఏ స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర



**సీతంపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ఐటీడిఏ పీఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆదేశాలు మేరకు శనివారం ఐటీడీఏ ప్రాంగణంలో అధికారులు, సిబ్బంది స్వర్ణ్యాంధ్ర కార్యక్రమం చేపట్టారు. పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి నెల నాల్గవ శనివారం ఈకార్యక్రమం చేపడుతున్నారు. అనంతరం పరిసరాలును పరిశుభ్రం మనందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఓ వెంకటి గణేష్, ఏఓ సునీల్, ఎన్ఆర్ఈజిఎస్ ఎపిడి శ్రీహరి, సూపరెండెంట్ ఎల్.అప్పారావు, జిసిడిఓ రాములమ్మ, ముకుందరావు, రామాదేవి,నాగరాజ్, మనోజ్, త్రినాధ్, శ్రీనివాసరావు, ఆదినారాయణ తదితర ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ-ఆంధ్ర ప్రతిజ్ఞ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వి.హరగోపాల్ విద్యార్థులకు తెలియజేశారు. శనివారం కళాశాలలో జరిగిన ప్రార్థన సమయంలో విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించాలని మరియు విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ వెలమల అప్పారావు, నాగభూషనరావు, పైలా శంకరరావు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# రిజర్వేషన్‌లు అమలు తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### మన్యం జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆవాల రామకృష్ణ



**గరుగుబిల్లి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టబద్ధతతో కూడిన 42% రిజర్వే షన్లను అమలు చేసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని పార్వతీ పురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లోని అన్ని బీసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్త తెలంగాణ బంద్ చేపట్టిన నేపథ్యంలో సంఘీభావంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మండల పరిధి లోని ఖడ్గవలస జంక్షన్ లో పార్వతీ పురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ ఆధ్వ ర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమమును చేపట్టారు. అనంత రం జరిగిన సమావేశంలో పార్వతీ పురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని అన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ డం జరిగిందన్నారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం వారికి సంఘీభావంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డి మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి : బంటు దాసు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రైతు సమస్యల పరిష్కారానికి అను బంధాలకతీతంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు దాసు సింగనవలస రైతు సమావేశంలో పిలుపునిచ్చారు. అక్టోబర్ 16న విజయవంతమైన జిల్లా మహాసభలకు కృషి చేసిన వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. తోటపల్లి ఎడమ కాలువ ఆధునీకరణ, జంపర్కోట రిజర్వాయర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులు విజ్ఞానం పెంపొందించుకోవాలి

### – విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాదరావు



**రామభద్రపురం, అక్టోబరు 18 (మేజర్ న్యూస్) :** విద్యార్థులు విద్యతోపాటు విజ్ఞానం కూడా పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఆమిటి తిరుమల ప్రసాదరావు సూచించారు. మ ండల పరిధిలోని పాతరేగ జెడ్పీ పాఠశాలలో శనివారం చెకుముకి పాఠశాల స్థాయి పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడుకు పదును పెట్టే విధంగా బోధన చేయాలని అన్నారు. అలాగే పాఠశాలలో అమలు జరుగుతున్న కార్యక్రమాలను హెచ్ఎం చప్ప రవణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉ పాధ్యాయులు తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక "దీపావళి"

### – ఈనెల 20న దీపావళి పండుగ – జగతిని జాగృతి చేసే చైతన్య దీప్తుల శోభావళి దీపావళి : వివిఎస్ఎల్ఎన్ శర్మ



**గరుగుబిల్లి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** భారతీయ సంస్కృతికి ప్రతి బింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు...వాటిలో ఆనందోత్స వాలతో నిర్వహించుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి...జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల స్వభావళి నరకాసురుడు అనే రాక్షసుడుని సంహరించిన మరుసటి రోజు అతని పీడ వదిలిన ఆనందం లో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయని శ్రీవేమకోటి జ్యోతిష్యాలయం జ్యోతి ష్య ప్రవీణ,వాస్తు ఆచార్య, సంఖ్యా శాస్త్ర విశారద వేమకోటి సుబ్బలక్ష్మీ నరసింహశర్మ తెలియజేశారు. దీపా వళి పండుగ విశిష్టతను సూర్య దినపత్రిక పాఠకులకు మరి యు అశేష ప్రజానీకానికి జ్యోతిష్య ప్రవీణ వి ఎస్ ఎన్ ఎల్ శర్మ వివరిం చారు. దీపావళి పండుగ అనేది చీకటిపై వెలుగు సాధించిన విజయా నికి ప్రతీక అని రామాయణ కథ ప్రకారం రాముడు రావణుడిని ఓడించి సీతను రక్షించిన తరువాత అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి స్వాగ తం పలకడంతో ప్రారంభమైన పండుగ దీపావళి పండుగ అని పేర్కొన్నారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగనాలు ఆనంద కోలాహలముతో వెల్లి విరిసే ఆబాల గోపాలము నూతన వస్త్రాల రెప రెపలు, పిండి వంటల గుమగుమలు బాణాసంచా చప్పుళ్ళు ఈదివ్య దీపావళి సోయగాలన్నారు. దీపావళి పండుగ ప్రతి ఏట ఆశ్వీయుజ అమావాస్య రోజున వస్తుందన్నారు. దీపావళి పండుగకు ముందు రోజు ఆశీర్వచ బహుళ చతుర్దశి వస్తుం దని దీన్ని నరక చతుర్దశిగా నిర్వహిం చుకుంటారని ఉద్భోదించారు. దీపావళి పండుగ ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 2:32 గంటలకు ప్రారం భమై 21వ తేదీ మంగళవారం సాయంత్రం 4:26 గంటల వరకు ఉంటుందన్నారు. కాబట్టి ఈఏడాది దీపావళిని 20వ తేదీ సోమవారం నిర్వహించుకోవలసి ఉందని వివిఎస్ఎల్ శర్మ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వరకు నరక చతుర్దశి ఉంటుందని చెప్పారు. దీపావళి రోజున మూడు గ్రహాలు కలుస్తాయి కుజుడు, సూర్యుడు, బుధుడు, అందరూ కలుస్తారు కాబట్టి వారి మిశ్రమ ప్రభావము అన్ని రాసి చక్ర గుర్తుల ప్రజలకు శుభ ఫలితాలను తెస్తుందని వి ఎస్ ఎల్ ఎన్ శర్మ వెల్లడించారు. అసురుడు నరకుడి పీడ వదిలిన సంతోషంలో నిర్వ హించుకునే పండుగ దీపావళి విద్యుత్ దీప కాంతులతో గృహాలను కళకళలాడుతాయని లక్ష్మీ పూజ చేసుకుని బాణాసంచా పేల్చి నోరు తీపి చేసుకోవడం ఆనవాయితీ అని తెలిపారు.

# డ్రోన్ సహాయముతో వరి పంటలో దోమ పోటు నివారణ : ఏవో కొల్లి తిరుపతిరావు



**పాచిపెంట, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వరి పంటలో దోమ పోటు ఆశించిందని పిల్ల పురుగుల దశలోనే దోమ పోటును సమర్ధవంతంగా నివారించుకోవాలని లేనియెడల పంట నష్టం చాలా ఎక్కువగా ఉంటుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. డ్రోన్ సహాయంతో దోమపోటు మరియు అగ్గి తెగులు వంటి తెగుళ్లను సమర్ధవంతంగా నివారించవచ్చని వీటి వ్యాప్తి చాలా జోరుగా ఉంటుందని తొలి దశలోనే నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. మామూలు చేతి పంపులతో మందుల పిచికారి చేయడం ద్వారా ఎక్కువ సమయం తీసుకోవడం వలన ఈ తెగుళ్ళ ఉధృతి పెరిగే అవకాశం ఉంది కాబట్టి డ్రోన్ల సహాయంతో తెగులు ఆశించిన వెంటనే పిచికారి చేయడం ద్వారా సమర్ధవంతంగా నివారించవచ్చని తెలిపారు. చెరుకుపల్లి, పీ కోనవలస గ్రామాల రైతులు ఎస్ జయమ్మ , బి కుమార్ మరియు జి వాసు సుమారు 50 ఎకరాల వరి పంటపై డ్రోన్ల సహాయంతో దోమ పోటును నివారించే డైనోటో ఫ్యూరాన్ మరియు అగ్గి తెగులు పాము కూడా తెగుళ్లను నివారించే అమిస్టార్ టాప్ మందులను డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రోన్ వినియోగించడం ద్వారా వంట కుదుళ్లపై మందు పడుతుందని ఒక ఎకరం ఐదు నుండి పది నిమిషాలలో పిచికారీ పూర్తవుతుందని పిచికారి ఖర్చు తగ్గడమే కాకుండా సమయం ఆదా అవుతుందని కాబట్టి రైతులు డ్రోన్లను సమర్ధంగా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పి కొనవలస లో ఉన్న వరి మరియు పత్తి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగమణి, వీ ఎ ఏ లావణ్య పాల్గొన్నారు.

# క్లీన్ ఎయిర్ థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనానికి ఎంతో అవసరం : డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు





**పార్వతీపురం రూరల్,అక్టోబర్18, మేజర్ న్యూస్ :** మెరుగైన ఆరోగ్యానికి స్వచ్ఛమైన గాలి అవసరమనీ,పర్యావరణహిత మార్గాన్ని ప్రతీ ఒక్కరూ అవలంబించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. డోకిశీల పి హెచ్.సీ,గిరిజన సంక్షేమ హాస్టల్ లను ప్రోగ్రాం అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. హాస్టల్, ఆసుపత్రి పరిసరాలు, పరిశుభ్రతపై పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ నెల సారాంశం "క్లీన్ ఎయిర్" అని ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో వాయు కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో గాలి స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలుషితమైన గాలి వల్ల అనేక అనారోగ్య సమస్యలు ప్రబలుతాయని ముఖ్యంగా శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తుతాయని తెలియజేశారు. మొక్కలు,చెట్లు పెంచడం,ఇంధన యంత్రాలకు ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించడం,సోలార్ సిస్టమ్ ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. అనంతరం అందరిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్య అవగాహన కర పత్రాలను అందజేశారు. స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు కార్యక్రమంలో మాట్లాడుతూ ఆసుపత్రులు, వసతి గృహ ఆవరణను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని,ఇన్ఫెక్షన్ నియంత్రణ పద్ధతులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనీ అన్నారు. ఈ విధానాలను ఉత్తమంగా అనుసరించిన రెండు పిహెచ్సీలు స్వచ్ఛ అవార్డులు సొంతం చేసుకున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా. విజయమోహన్,ఆర్.బిఎస్.కె పిఓ డా టి. జగన్మోహనరావు, వైద్యులు డా. స్నిగ్ధ, సూపర్వైజర్ జయ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ మార్క్ఫెడ్ కార్యాలయంలో ధన త్రయోదశి పూజలు

**భోగాపురం, అక్టోబర్ 18: మేజర్ న్యూస్ :** తవిజయవాడలోని ఏపీ మార్క్ఫెడ్ కార్యాలయంలో ధనత్రయోదశి పూజలు నిర్వహించారు. అన్ని కాలాల్లో రైతులు సుభిక్షంగా ఉండాలని, వారి పంటల ఎగుమతి దిగుమతులకు సంబంధించి మంచి ధరలు రావాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల తెదేపా ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిఎం శ్రీనివాసరావు, సీఈఓ పార్థసారథి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి

## విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణం కల్పించాలి : జేసీ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**పార్వతీపురం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులను ఆదేశించారు. పిల్లలకు ఆరోగ్యం బాగాలేకపోతే వారు ఆరోగ్యవంతులుగా తిరిగి వచ్చేంత వరకు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. పాచిపెంట మండలం పి.కోనవలసలోని ఏపీ గిరిజన సంక్షేమ బాలుర వసతి పాఠశాలను, బాలికల జూనియర్ కళాశాలను జెసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, మరుగుదొడ్లు, వంటగది, ఆహారం, ఆర్.ఓ ప్లాంట్ తదితర ప్రదేశాలను నిశితంగా పరిశీలించిన ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేశారు. అక్కడి విద్యార్థులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్న జేసీ వసతి గృహంలో ఉండే సదుపాయాల పట్ల ఆరా తీశారు. పిల్లలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.అలాగే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తప్పనిసరి అని, తద్వారా రోగాలు దరిచేరవని ఉద్బోదించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా, ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకునేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని అన్నారు. నాణ్యమైన ఆహారంతో పాటు విద్యను అభ్యసించేలా చూడాలని అన్నారు. వంటగది పరిసరాలు కూడా బాగుండాలని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. స్వచ్ఛమైన నీటిని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆర్.ఓ ప్లాంటు వద్ద ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూడాలని సూచించారు. అనంతరం సాలూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, విద్యార్థుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు. పిల్లలు త్వరగా కోలుకొని వసతి గృహాలకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఈ సందర్శనలో సంక్షేమ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వైద్యం - ప్రజల హక్కు..

### - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో సంగంవలస గ్రామంలో రచ్చబండ

### - కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**పార్వతీపురం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం, మండలం పరిధిలో గల సంగంవలస గ్రామ పంచాయితీలో శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేకి గ్రామ ప్రజానీకం అపూర్వ స్వాగతం పలకడం జరిగినది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలును కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందని అందులో







భాగంగానే పార్వతీపురం నియోజకవర్గంలో గత రెండు వారాలుగా వివిధ గ్రామ పంచాయతీలో, వార్డులలో రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల మద్దతు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రజానీకానికి తీరని ద్రోహం చేసేందుకు, తమ వర్గాలకు దోచిపెట్టడం కొరకు కూటమి తీసుకున్న చర్యలు తిప్పి కొడుతూ వైయస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమం చేపట్టి మీ అందరి మద్దతు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామంలో పార్టీ కమిటీలు నియామకం పూర్తి చేసి పార్టీని మరింత బలోపేతం చేయడంలో బాగంగా నాయకులు అందరూ కలిసి పనిచేయాలని మళ్లీ మనకి మంచి రోజులు తప్పక వస్తాయి అని వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే వరకు పోరాటం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, వైఎస్ ఎంపీపీలు సిద్దా జగన్నాధం, బి రవికుమార్, జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ బడే శ్రీరంజన్, ఎంపీటీసీ సోములమ్మ మాజీ ఎంపీటీసీ కోడి వెంకట నాయుడు, సీనియర్ నాయకులు, డాక్టర్ సెల్ అధ్యక్షులు బడే సత్యన్నారాయణ, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు షిల్లా వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచ్లు పెండ రమణ, గండి శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం : ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్ర మం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు మండల పరిషత్ అభి వృద్ధి అధికారి జి పైడితల్లి,ఈ ఓ పి ఆర్ డిఎల్ గోపాలరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు తదితరులు ర్యాలీ నిర్వహిం చడంతోపాటు మానవహారం కార్య క్రమమును నిర్వహించారు. అదే విధంగా ఆయా గ్రామ పంచాయతీ ల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈ మేరకు ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరా రు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్య క్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాము లు కావాలని కోరారు.గ్రామ పంచా యతీల్లో సీజ నల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.మండల ఈఓపిఆర్డి ఎల్.గోపాలరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని ప్లాస్టిక్ వస్తువు లు,పాలథిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో పెదగుడబ అంగన్వాడి వర్కర్ చింతాడ గౌరమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బొబ్బిలి రెసిడెన్షియల్ పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్



**బొబ్బిలి, అక్టోబర్ 18: మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను బొబ్బిలి గురుకుల బాలురు పాఠశాలలో ప్రిన్సిపాల్ రఘునాథ్ తో పాటు జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సత్యం నాయుడు, గౌరవాధ్యక్షులు కె.శివానంద్ లు ముందుగా చెకుముకి సైన్స్ పేపర్‌ను శనివారం ఆవిష్కరించారు. బొబ్బిలి మండలంలో 11 హైస్కూల్సులో 662 మంది విద్యార్థులు ఈ టెస్ట్‌లో పాల్గొన్నారు. పెంట ప్రధానోపాధ్యాయులు ముట్నూరు వేణు పాఠశాలలో 160 మంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పట్టణంలో 6 ప్రభుత్వ పాఠశాలల నుండి 555 మంది,8 ప్రైవేటు హైస్కూల్సు నుండి 857 మంది పాల్గొన్నారు. నియోజక వర్గంలో రామభద్రపురం 6 హైస్కూల్ నుండి 362 మంది పాల్గొన్నారు. 147 మంది అత్యధికంగా రామచంద్రపురం హైస్కూల్ నుండి పాల్గొన్నారు. తెర్లాం మండలం జెవివి నాయకులు చప్ప నాగేశ్వరరావు, డాక్టర్ రమేష్, చంద్రమౌళిలో ఆధ్వర్యంలో 10 హైస్కూల్సు నుండి 857 మంది విద్యార్థులు పాల్గొన్నారు.బాడంగి మండలం జెవివి నాయకులు నల్ల అజయ్ కుమార్, మత్స రామకృష్ణ లో ఆధ్వర్యంలో 6 హైస్కూల్సు నుండి 425 మంది పాల్గొన్నారు. బొబ్బిలి నియోజక వర్గం గా మొత్తం 3781 మంది పాల్గొన్నారు. నవంబరు 1వతేదీన మండలస్థాయి, నవంబరు 23 జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి డిసెంబర్ 12,13,14 తేదీలలో జరుగుతాయని తెలియచేసారు. జెవివి నాయకులు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించే లక్ష్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియ చేసారు. ఈరోజు జరిగిన చెకుముకి సైన్స్ సంబరాలను అత్యంత జయప్రదంగా నిర్వహించిన బొబ్బిలి నియోజకవర్గంలో గల అన్ని ఉన్నత, ప్రైవేటు హైస్కూల్సు ప్రధానోపాధ్యాయులకు, సైన్స్ టీచర్స్ కు, యుటీఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర"

**– వరదలు, అంటువ్యాధుల నివారణపై అవగాహన అవసరం**



**అనకాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమానికి అనుసంధానంగా, జిల్లా పోలీసు విభాగం ఆధ్వర్యంలో "వర్షాకాలంలో వరదలు, అంటువ్యాధుల నివారణ" పై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీలు ఎం. దేవప్రసాద్, ఎల్. మోహనరావుల పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు తప్పనిసరిగా మరిగించిన లేదా శుద్ధి చేసిన నీరు మాత్రమే తాగాలని, బయట ఆహారాన్ని నివారించాలని, దోమల పెంపకానికి కారణమయ్యే నీటి నిల్వలను వెంటనే తొలగించాలి" అని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు కార్యాలయాలు, స్టేషన్లలో స్వచ్ఛత కార్యక్రమాలు, ఫాగింగ్, వరదల ప్రభావం తగ్గించే చర్యలు చేపట్టారు. పోలీసు సిబ్బంది తమ పరిధిలోని ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య రక్షణ చర్యలను నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలతో పాటు ఇన్స్పెక్టర్లు లక్ష్మీ, రమేష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తామరబ్బ పంచాయతీలో అభివృద్ధిపై గ్రామసభ



**దేవరాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బ గ్రామ అభివృద్ధి పై గ్రామసభ నిర్వహించారు. శనివారం గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన ఈ సభలో కూటమి నాయకులు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు పాల్గొని పంచాయతీ పరిధిలో ఉన్న ఎల్. ఎం పురం, కొత్త బొడ్డపాడు, పాత బొడ్డపాడు, సోంపురం, జుత్తాడపాలెం, కొండకోడాబు, పల్లపుకోడాబు, గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి చర్చించారు. ప్రధానంగా గ్రామాల్లో వర్షపునీరు నిల్వ కాకుండా చేయడానికి వీధి కాలువలు బాగు చేయాలని కోరారు. అలాగే గ్రామాల్లో నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చెత్త ఎక్కడ బడితే అక్కడ లేకుండా పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయాలని కోరారు. గ్రామాల్లో ఆగిపోయిన కొన్ని సీసీ రోడ్లు వేయాలని కోరారు. గ్రామాల్లో అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు మార్చాలని సూచించారు. వాటర్ ట్యాంక్లో నీటిని సరిగా క్లోరినేషన్ చేయించాలని, తద్వారా నీటి సంబంధిత రోగాలు తగ్గించవచ్చని చెప్పారు. ఇలా పంచాయతీ పరిధిలో ఉన్న 8 గ్రామాల సమస్యల గురించి తెలియ చేస్తూ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణరావు, దెబరి రాజబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ మూలగుమ్మి రామన్న దొర, టిడిపి నాయకులు కడారి దేముడు, టిడిపి నాయకుల తేడా సత్యం,పల్లపు కోడాబు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, వి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరాపల్లిలో సుపథ ప్రతిభా పరీక్షలు

**దేవరాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం(నేడు ) సుపథ ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సుపథ స్థానిక నిర్వాహకులు కె. శ్రీనివాసు, బివి దేముళ్ళు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవతా విలువలు, సంస్కృతి సంప్రదాయ పరిరక్షణ ముఖ్య ఉద్దేశ్యంగా సుపథ స్వచ్ఛంద సేవా సంఘం గత 22 సంవత్సరాల నుండి కృషి చేయడం జరుగుతుందన్నారు. దేవరాపల్లి మండల స్థాయిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలలో పద్య పఠనం, శ్లోక పఠనం, గేయాలు, వ్యాసరచన, శ్రీకృష్ణ చరితామృతం, ప్రశ్నోత్తర రామాయణం పై ప్రహేళిక వంటి పోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుంది. ఇందు నిమిత్తమై 28 పాఠశాలల నుండి 44 మంది విద్యార్థులు పాల్గొంటారు. విజేతలకు అదే రోజు సాయంత్రం బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సుపథ వ్యవస్థాపకులు యు వి ఎన్ రాజు విచ్చేసి వారి సమక్షంలో క్విజ్, బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సుపథ నిర్వహకులు ఉదయ్ కుమార్, త్రినాధ్, సూర్యనారాయణ, దేవుడు, రమేష్, చిన్నమనాయుడు, నాగ కరుణ, రాజా లోవరాజు సహాయ సహకార అందించడం జరుగుతుందన్నారు.

## గ్రామాల్లో విస్తృతంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు



**దేవరాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని చిననందిపల్లి, రైవాడ, తారువ గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి. ఎంపీడీవో సువర్ణరాజు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛమైన గాలి, స్వచ్ఛమైన వాతావరణం కోసం గ్రామంలో ర్యాలీ కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం, సైకిల్ ర్యాలీ, ప్రతిజ్ఞ, సోలార్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గాలిని కాలుష్యం చేయకుండా ఈ పద్ధతుల వాడినట్లయితే అందరం ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతల రఘు, దేవరాపల్లి కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ పూడి సత్యారావు, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ చంద్రశేఖర్, వెటర్నరీ డాక్టర్ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి సరోజిని, హౌసింగ్ , స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, అంగన్వాడి సూపర్ వైజర్లు ఆదిలక్ష్మి, కళ్యాణి, రాములమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ టి ఏ. ఎర్నాయుడు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రైవాడలో జరిగే కార్యక్రమంలో సర్పంచ్ చల్లా లక్ష్మి నాయుడు, టిడిపి అనకాపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, తారువ గ్రామంలో అల్లు సరోజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జరిగాయి.

## డీఈవో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర



**అనకాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ కార్యాలయం పరిసరాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రం చేసి, వ్యర్థాలు తొలగించి, మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావునాయుడు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావుల ఆదేశాలతో విద్యాశాఖ కార్యాలయ పరివేక్షకురాలు పార్వతి సారధ్యంలో సీసీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముందుగా స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అందరికీ అవసరమైన స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ తోనే ప్రతి ఒక్కరి జీవన వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. రసాయనాలు, పొగ, మసీ తదితర వ్యర్థాలు గాలిలో కలవకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రో ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. వాహనాల వినియోగాన్ని వీలైనంతవరకు తగ్గించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పర్యవేక్షకుడు రామలింగేశ్వరరావు, ఏ.సీ. శ్రీధర్ రెడ్డి, డీ.సీ. పెనుమత్స కృష్ణంరాజు, విశ్రా%శీ%త మండల విద్యాశాఖాధికారి అచ్యుతరావు, సంతోష్ కుమార్ శర్మ, ఝాన్సీ, సాంబ, శ్రావణి, షబీరా, ఆశ, సౌమ్య, సంతోష్, భాగ్యరాజ్, రవి, ప్రసాద్, శేషు, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## యువైఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా గెడ్డం నగేష్ నియామకం

**దేవరాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** యోగా క్రీడా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న యోగాచార్య అవార్డు గ్రహీత గెడ్డం నగేష్‌కు మరో గౌరవం దక్కింది. యూనివర్సల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ (యు వై ఎస్ ఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయనను ఫెడరేషన్ ప్రధాన కార్యాలయం శనివారం అధికారికంగా నియమించింది. ఈ సందర్భంగా గెడ్డం నగేష్ మాట్లాడుతూ యువతలో యోగా స్ఫూర్తిని నింపుతూ, రాష్ట్రంలో యోగా క్రీడా వ్యాప్తికి కృషి చేయడం నా ప్రధాన లక్ష్యమన్నారు.



ప్రతిభావంతులైన యోగా క్రీడాకారులను గుర్తించి, వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ఫెడరేషన్ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని, తనపై విశ్వాసం ఉంచిన యు వై ఎస్ ఎఫ్ ఫౌండర్ అండ్ నేషనల్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం ఆయన వరల్డ్ యోగా కప్–2025కు సంబంధించిన రాష్ట్ర స్థాయి టీమ్ ఎంపిక కార్యక్రమాలను సమన్వయం చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నగేష్ తెలిపారు.

## బాణాసంచా విక్రయాల్లో భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి

**– ఎన్టీఆర్ స్టేడియంలో విక్రయ కేంద్రాల సందర్శించిన జిల్లా ఎస్పీ**

**అనకాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన బాణాసంచా విక్రయ కేంద్రాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి, అగ్నిమాపక శాఖ, ఇతర సంబంధిత శాఖాధికారులతో కలిసి మొత్తం 44 షాపుల వద్ద భద్రతా ఏర్పాట్లు, అగ్ని నియంత్రణ పరికరాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ బాణాసంచా విక్రయాలు పూర్తిగా ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని విక్రేతలకు సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్



ఇన్స్పెక్టర్ వెంకట్ నారాయణ, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎస్సై సంతోష్, అనకాపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పీ.నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**: ఎమ్మెల్యే కొణతాల జెసి జాహ్నవి**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీ తగ్గింపులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ పై మండలాలు, గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి పిలుపునిచ్చారు.సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పట్టణంలోని జిఎన్‌టి రోడ్ (మెయిన్ రోడ్) వద్ద జివిఎంసి జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ అవగాహన కార్యక్రమాన్ని" జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తాజాగా తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, వినియోగదారుల్లో సరైన అవగాహన కల్పించడం, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు మరియు గృహాల కోసం లభించే పొదుపులపై స్పష్టతనివ్వడం ఈ ప్రచార లక్ష్యమని తెలిపారు.జీఎస్టీ రేటు తగ్గింపు వల్ల వస్తువుల ధరలు తగ్గి ప్రజల కొనుగోలు శక్తి పెరగడం, ఆర్థిక చైతన్యం నెలకొనడం, మరియు పన్ను వ్యవస్థపై విశ్వాసం పెరగడం వంటి సానుకూల మార్పులు చోటు చేసుకుంటాయని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ జీఎస్టీ రేటు తగ్గింపుతో వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని, ముఖ్యంగా చిన్న వ్యాపారులు, వినియోగదారులు ఇద్దరికీ లాభదాయకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయం అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్థానిక మార్కెట్లను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్ సందర్భంగా స్థానిక వ్యాపారులు, వాణిజ్య సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఉత్పత్తులు, సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఫెస్టివల్‌లో వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, తగ్గింపులు, అవగాహన స్టాల్స్, వినోద కార్యక్రమాలు, కస్టమర్ కౌన్సిలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జివిఎంసి జోనల్ కమిషనర్ ,జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు



**దేవరాపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి ఆటల పోటీలు శనివారం ఉత్సాహంగా ముగిశాయి. బాలురు, బాలికల అండర్-14, 17 మండల స్థాయి గేమ్స్ సెలక్షన్ పోటీలు శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. మండల స్థాయి పోటీల్లో బాలురు అండర్ 14, 17 లకు 134 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. బాలికలు అండర్ 14,17 లకు 134 విద్యార్థినులు ఎంపికయ్యారు. మండల స్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గ, జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాశాఖ అధికారిని సి హెచ్ ఉమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిహెచ్. ఉమా, స్థానిక పిడి శ్యాంసుందర్, ఉపాధ్యాయుడు ఎల్. సత్యనారాయణ, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీడీలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అచ్యుతాపురం మండలంలో బాబు శ్యూతి మోసం గ్యారెంటీ

**- మెడికల్ కాలేజీలపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించిన**

**- ఎలమంచి నియోజక వర్గ సమన్వయకర్త కర్ణం ధర్మ శ్రీ**



**అచ్యుతాపురం, 18 అక్టోబర్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికీ అందుబాటులో వైద్య విద్య తీసుకురావాలనేదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమని యలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. శనివారం మండలంలో దోసూరు, మడుతూరు, అచ్యుతాపురం, చోడపల్లి గ్రామాల్లో పర్యటించి ముందుగా శ్రీ చోడమాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు బాబు న్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పర్యటించి అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు సూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమం. మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్ఎస్ఎల్ఎ కరణం ధర్మశ్రీ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్ డ్డి ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసారన్నారు. అలాగే నలభై ఐదు సంవత్సరాలు దాటిన మహిళలకు పద్దెనిమిది వేల ఐదు వందలు తూచా తప్పకుండా ప్రతి ఏటా మహిళల బాతాల్లో జమ అయ్యేవని ధర్మశ్రీ గుర్తుచేసారు. సంక్షేమ పథకాల అమలులో జాప్యం చూపుతున్న చంద్రబాబును ఇప్పటికీ నమ్మితే కచ్చితంగా మోసపోతారన్నారు. కో జడ్పిటిసి నార్మల్ కుమార్ ఉమ్మడి జగన్ చౌడేపల్లి దేవుడు నాగేశ్వరరావు వి. నాగేశ్వరరావు దాసరిదాసరి గంగరాజు దాసరి చిన్నారావు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గంగరాజు దాసరి చిన్నారావు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు జన్మదిన వేడుకలు



**రావికమతం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు జన్మదిన వేడుకలు శనివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కోమటి శంకర్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పుట్టినరోజు కేకు కట్ చేశారు.. పేదలకు, రోగులకు పాలు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.. భవిష్యత్తులో తమ నాయకుడు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గల్లా నాని బాబు తాజా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాజన కొండ నాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పరుగు పందెంలో మెరిసిన విద్యార్థినికి ఉచిత విద్య



**అరకులోయ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన గిరిజన విద్యార్థినికి ఏడాది పాటు ఉచిత విద్యనందించాలని శారదా నికేతన్ పాఠశాల యాజమాన్యం నిర్ణయించింది. అరకులోయ శారద నికేతన్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని కొర్రా.జీవన్ తానియ పది కిలోమీటర్ల పరుగు పందెంలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచింది.విశాఖ మహానగరంలోని గీతం కళాశాలలో ఈ నెల 12వ తేదీన నిర్వహించిన మారథాన్ పరుగు పందెం పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతకం గెలుచుకుంది.ఈ నేపథ్యంలో స్థానిక శారద నికేతన్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసి పరుగు పందెంలో మెరిసిన గిరిజన విద్యార్థిని కొర్రా.జీవన్ తానియకు శాలువా కప్పి సత్కరించి అభినందించింది. అదేవిధంగా ఏడాది పాటు ఎటువంటి ఫీజులు తీసుకోకుండా పరుగు పందెం పోటీలో గెలిచిన విద్యార్థినికి ఉచితంగా విద్యనందిస్తామని పాఠశాల యజమాన్యం ప్రకటించింది.ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శారద నికేతన్ పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధి,మాజీ జెడ్పిటిసి కిల్లో.సురేంద్ర మాట్లాడుతూ క్రీడా పోటీల్లో రాణిస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులను పాడేరు ఐటీడీఏ ప్రోత్సహించాలన్నారు.విద్య, క్రీడల్లో ఆసక్తి కనబరుస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహం కరువై మరుగున పడిపోతున్నారని ఆయన చెప్పారు.గిరిజన విద్యార్థులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని,ఈ మేరకు పాడేరు ఐటిడిఏ నూతన ప్రాజెక్ట్ అధికారిణి శ్రీ పూజ,గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు పరిమళ గిరిజన విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించే విషయమై తగు చర్యలు తీసుకోవాలని కిల్లో.సురేంద్ర కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక శారద నికేతన్ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు,సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. చిరంజీవి,విద్యార్థిని తండ్రి కె. బాబురావు,తల్లి, పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ప్రగడ నాగేశ్వరరావు

**అచ్చుతాపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం కొండకర్ల అందలాపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్ష



కార్యదర్శులు దాసరి నర్సింగరావు, బొద్ధపు సుధాకర్, కట్టమూరి చిట్టెస్వరావు, అడపా సూర్యనారాయణ, చొప్ప ప్రసాద్, కోసూరి భాను, ఆలయ ధర్మకర్త సబ్బి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దొప్పర్ల గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం షూరిటీ



**– ముఖ్యఅతిథిగా ఎలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ**

**అచ్చుతాపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** దొప్పర్ల గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యాక్రమము జరిగింంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, యలమంచిలి వైస్సార్సీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ గారు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల్ వైస్సార్సీపీ అధ్యక్షులు దేశింశెట్టి శంకర్ రావు ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , రాజన నాయుడుబాబు , గొర్లి నూకరాజు మండల్ వైస్సార్సీపీ కమిటీ మెంబెర్ దొప్పర్ల వైస్సార్సీపీ నాయకులు నడిపింటి శేఖర్ , దొప్పర్ల వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు రమణ , దొప్పర్ల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది

## బాణాసంచా విక్రయాలు స్థలాన్ని పరిశీలించిన ఎండిఓ



**రావికమతం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలో బాణాసంచా విక్రయాలు జరపనున్న స్థలాలను ఎండిఓ మహేష్ , డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి శనివారం పరిశీలించారు. దీపావళి పండుగ సందర్భంగా మండలంలో రావికమతం కొత్తకోటలో బాణాసంచా విక్రయాలకు ఐదుగురు వ్యాపారులకు ఆర్డీవో అనుమతులు జారీ చేశారు. కొత్తకోటలో అమ్మకాలు జరపనున్న మార్కెట్ యార్డ్ స్థలాన్ని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతి లో పేర్కొన్న నిబంధనలు, జాగ్రత్తలు వ్యాపారులు పాటిస్తున్న లేనిది తనిఖీ చేసామని చెప్పారు. నిబంధనలు పాటించకపోతే బాణసంచా విక్రయాలు నిలిపివేస్తామని హెచ్చరించారు.

## ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయులు



**రావికమతం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొత్తకోట హై స్కూల్ విద్యార్థులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రావికమతం హైస్కూల్లో అండర్ 14 అండర్ 17 బాలుర ఆట పోటీలు శనివారం జరిగిన విషయం తెలిసిందే. వీటిలో ఒక కొత్తకోట హై స్కూల్ కు చెందిన 20 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఈనెల 21 నుంచి 23 వరకు నర్సీపట్నంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ఆటల పోటీలకు వీరిని ఎంపిక చేశారు. తమ పాఠశాలకు గుర్తింపు తెచ్చిన విద్యార్థులను హైస్కూల్ హెచ్ఎం రాజకుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డిడి. పరిమళ



**డుంబ్రిగుడ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** మండలంలోని కిల్లోగూడ గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని పాడేరు డిడి పరిమళ శనివారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థులు ఉండే వసతి గదులను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న మరుగుదొడ్లను విద్యార్థులు ఉపయోగించుకోవాలని చెప్పారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి, బోజన మెనూను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెను చార్ట్ ప్రకారం ప్రతిరోజు భోజనం మెనూ అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యక్యమైన విద్యను అందించాలని చెప్పారు.భోజనం మెనూ అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ టి డబ్ల్యుఒ రమణ, ప్రధానోపాధ్యాయుడు ఎల్ వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసభ్యకర తహసీల్దార్ ను సస్పెండ్ చేయండి

- కొత్తూరు దళిత నేతలు డిమాండ్
- ఫీజుబిలిటీ సర్టిఫికెట్ కు వచ్చిన
- మహిళపై అసభ్యకర ప్రవర్తన



**కొత్తూరు, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఫీజుబులిటీ సర్టిఫికెట్ కోసం కార్యాలయం కు వచ్చిన మహిళ పై అసభ్యకరంగా ప్రవర్తించిన తహసీల్దార్ బాలకృష్ణ ను సస్పెండ్ చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత నేతలు యంపిటిసి వడ్డీ గౌరీ కుమార్,టోంపల గోపి, టోంపల వెంకటరావు జెఎసి నేతలు వడమ శ్రీనివాసరావు ,పుచ్చ అప్పారావు తదితర నేతలు డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ తప్పిదాలను కప్పిపుచ్చు కోడానికి తెర వెనుక నుండి దళితులను రెచ్చ గొట్టి ఉద్యమాలు చేయించారని వారు ఆరోపించారు.మండల మేజిస్ట్రేట్ ఉద్యోగం చేస్తూమహిళ పట్ల ఈ విధంగా ప్రవర్తించడం ఆయన భాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తుందని దళిత నేత టోంపల వెంకటరావు అన్నారు. ఈ నెల 15 న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ పాటించాల్సిన తహసీల్దార్ వైస్ యంపిపి ని ప్రశ్నించి, తీవ్ర పదజాలం తోదురుసుగా ప్రవర్తించి కొడతానని హెచ్చరించడం ఎంతవరకు సమంజసమని ఈ సంఘటన ను దళితులు గా ఖండిస్తున్నామని అన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసీల్దార్ ను సస్పెండ్ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

## ప్రశ్నించే తత్వం పెరగాలి



**– జన విజ్ఞాన వేదిక యూత్ జిల్లా కన్వీనర్ బాడాన రాజు**

**నరసన్నపేట, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** విద్యార్థి స్థాయి నుండియే పిల్లలు మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా యూత్ కన్వీనర్ బాడాన రాజు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు లో ప్రధానోపాధ్యాయులు జి.శాంతి చెకుముకి ప్రతిభా పరీక్ష ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.శాంతి మాట్లాడుతూ శాస్త్రీయ పరిజ్ఞానం పట్ల ఆసక్తిని,శాస్త్రీయ వైఖరి ని పెంపొందించేందుకు చెకుముకి లాంటి ప్రతిభా పరీక్షలు దోహదం చేస్తాయని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు, నారాయణ రావు, శ్రీహరి, శాంతి ఆధ్వర్యంలో పాఠశాల లో చెకుముకి ప్రారంభ పరీక్ష ను 104 మంది విద్యార్థులు వ్రాశారు. జరిగింది. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ పాఠశాలలో 104 మంది విద్యార్థినీ,విద్యార్థులు చెకుముకి పరీక్ష వ్రాసినట్లు తెలియజేశారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణ రావు మాట్లాడుతూ అశాస్త్రీయ భావాలకు దూరంగా ఉండే శాస్త్రీయ సమాజ నిర్మాణమే జన విజ్ఞాన వేదిక ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీహరి రావు, శాంతి, హేమలత ,జగన్ , బాడాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, డోల వసంత రావు, తమరాపు రాంబాబు, సూర్య కుమారి, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో కోటి సంతకాల సేకరణకు శ్రీకారం

**అరకులోయ, అక్టోబర్18, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని గిరిజన గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం శనివారం శ్రీకారం చుట్టారు.కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా అరకులోయ ఎమ్మెల్యే మాదల,బొండం,సుంకరమెట్ట పంచాయతీలకు చెందిన గిరిజన గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ ప్రక్రియను అట్టహాసంగా ప్రారంభించారు. జగన్ ప్రభుత్వం మంజూరు చేసిన 17 మెడికల్ కాలేజీల ప్రాముఖ్యత గురించి గిరిజనులకు ఎమ్మెల్యే వివరిస్తూనే మరో పక్క సంతకాల సేకరణను చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నట్లు చెప్పారు.ప్రజా ఉద్యమం ద్వారా కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని ఆయన తెలిపారు.అరాచక పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి



శెట్టి.రోషిణి,ఎంపీపీ రంజపల్లి.ఉషారాణి,వైస్ ఎంపీపీలు కొర్రా.సుమాంజలి, కిల్లో.రామన్న,ఎంపీటీసీలు దురియా.ఆనంద్ కుమార్, శత్రుగున్,బొండం సర్పంచ్ దురియా.భాస్కరరావు, మండల వైయస్సార్సీపి అధ్యక్షుడు స్వాబి.రామ్మూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్, శెట్టి.అప్పాలు,పల్టాసింగి. విజయ్ కుమార్,పాంగి. చిన్నారావు,కొర్రా.గాసి, గుడివాడ.ప్రకాష్,అర్జున్ రావు,కామేష్,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పొల్యూషన్ వలన జీవ వైవిధ్యానికి నష్టం కలుగరాదు

**– పొల్యూష్యన్ లేని వాహనాలను వాడుకోవాలి**

**: జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు**



**శ్రీకాకుళం, అక్టోబరు 18, మేజర్‌న్యూస్:** పొల్యూష్యన్ వలన జీవ వైవిధ్యానికి నష్టం కలుగరాదని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం బ్యాటరీ బైకులుతో కలెక్టరేట్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొల్యూష్యన్ లేని వాహనాలు, సోలార్ లు వాడటం వలన జీవ వైవిధ్యానికి నష్టం ఉండదన్నారు. జీవ మనుగడకు ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. గాలిలో పొల్యూష్యన్ లేకుండా చూడాలన్నారు. శ్వాస తీసుకొనేటప్పుడు పరిశుభ్రమైన గాలి పీల్చాలని, వాయు కాలుష్యం నివారణకు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ ఒక చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. బ్యాటరీ వాహనాలు వాడి వాయు కాలుష్యం తగ్గించుకోవచ్చున్నారు. మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ పి.వి గంగాధర్ మాట్లాడుతూ బ్యాటరీ వాహనాల వలన పొల్యూష్యన్ ఉండదన్నారు. వీటివలన వాతావరణం ప్రభావితం కాదని తెలిపారు. పొల్యూష్యన్ లేని వాహనాలు గూర్చి కలెక్టరేట్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొల్యూష్యన్ లేని వాహనాలు (బ్యాటరీ బైకులు) గూర్చి కలెక్టరేట్ సిబ్బందికి క్వాంటం కంపెనీ, చాతక్, టివిఎస్, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి స్వఛ్ఛాంధ – స్వర్ణాంధ్ర పై కలెక్టరేట్ సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, ఆయా విభాగాల పర్యవేక్షులు రామమూర్తి, సురేష్, రామకృష్ణ, డిప్యూటి తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు

**నరసన్నపేట, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో 8,9,10 తరగతుల పిల్లలు కు చెకుముకి పాఠశాల స్థాయి సైన్స్ పరీక్ష శనివారం నరసన్నపేట మండల చెకుముకి పరీక్షలకు కన్వీనర్ సాయి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. నరసన్నపేట మండలం నుండి 25 ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల ల నుండి 2421 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు.జిల్లా లోనే ఒక మండలం నుండి విద్యార్థులు అత్యధికం నరసన్నపేట మండలంలోని పాల్గొన్నారు.నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 250 మంది విద్యార్థులు చెకుముకి ప్రతిభా పరీక్షను రాశారు. ప్రతి పాఠశాల నుండి ఈ పరీక్ష లో 8,9,10 క్లాస్ లలో ప్రతిభ గల ముగ్గురు విద్యార్థులను పాఠశాల టీం గా గుర్తించి, నవంబర్ 1 న జరిగే మండల స్థాయి చెకుముకి పరీక్ష పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకటరావు, ఇంచార్జ్ హెచ్ఎం రూపవతి, ఉపేంద్ర, దంత లక్ష్మణ్, ఉమారాణి, భారతి, ఎం.వి. రమణ, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో సహకరించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు చెకుముకి పరీక్ష మండల కన్వీనర్ నరసన్నపేట,జన విజ్ఞాన వేదిక చెకుముకి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యుడు సాయి శ్రీనివాస్ శర్మ కృతజ్ఞతలు తెలియజేశారు. నవంబర్ 1 నిర్వహించే మండల స్థాయి పరీక్షలకు కూడా అందరూ ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# హొటల్ పరిశ్రమ అభివృద్ధి కోసం తగిన సహకారం అందిస్తాం

**: ఎమ్మెల్యే గొండు.శంకర్**




**శ్రీకాకుళం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం స్థానిక ఎస్.వి.డి. కన్వెన్షన్ హాల్ లో, శ్రీకాకుళం జిల్లా హొటల్ అసోసియేషన్ కొత్త బాడీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు.శంకర్ జిల్లా హొటల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకరన చేసిన అనంతరం మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలని, అందరం కలసికట్టుగా పనిచేద్దామని, శ్రీకాకుళం హొటల్ పరిశ్రమ అభివృద్ధి కోసం తగిన సహకారం అందిస్తానన్నారు. జిల్లా నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా హొటల్ మినర్వా మెట్టా.నాగరాజు, జనరల్ సెక్రటరీగా ఇందిరా విజ్ఞాన్ భవన్ ఫంక్షన్ హాల్ కెల్ల కిశోర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా సన్నా స్వీట్స్ అండ్ బేకర్స్ అందవరపు సతీష్, మీనా కృష్ణ ప్లాజా, వరం రెసిడెన్సీ అందవరపు తిరుమలరావు ఉన్నారు. శ్రీకాకుళం టౌన్ బాడీ అధ్యక్షులుగా అరవల.సతీష్ 7 బిరియానీ, జనరల్ సెక్రటరీగా తుంబలి సుదర్శన్ పట్నాయక్ గజపతి హొటల్, కోశాధికారిగా టంకాల కృష్ణ శ్రీ ఫంక్షన్ హాల్ , ఎగ్జిక్టివ్ కార్యదర్శిగా ఏ. సతీష్ రాజధాని, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట, రాజాం, టెక్కలి, పాలకొండ, నరసన్నపేట మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనకార్యవర్గం హొటల్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రభుత్వ మద్దతు అవసరమని, పన్నుల సడలింపు, మౌలిక సదుపాయాల అంశాలపై చర్చించి, ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందిచారు. ఈ కార్యక్రమంలో ఎ.వి. ఆనంద్, బి.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎ.సతీష్, జి.శ్రీనివాసరావు, లక్ష్మీ నారాయణ, జోనల్ వైస్ ప్రెసిడెంట్ డి.ఎ. రాజు, జోనల్ జాయింట్ సెక్రటరీ జి. ఎనోద్ కుమార్, విజయనగరం అధ్యక్షుడు వాసు, విశాఖపట్నం అధ్యక్షుడు బాలకృష్ణ, తూర్పు గోదావరి అధ్యక్షుడు సుబ్బరాజు, పడమటి గోదావరి అధ్యక్షుడు కాశి విశ్వేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్




**విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఫ్లిప్‌కార్ట్ బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ సందర్భంగా motorola edge 60 PRO, motorola edge 60 FUSION, moto g96 5G, moto g86 POWER, మరియు motorola razr 60 లపై అద్భుతమైన డీల్‌లతో పండుగ సీజన్‌ను వెలిగిస్తున్న మోటరోలా విశాఖపట్నం 18 అక్టోబర్ 2025:బి మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ అత్యంత విశ్వసనీయ ఏఐ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ 2025కి ప్రత్యేకంగా ధరల సమూహాలలో తన అత్యంత ప్రజాదరణ పొందిన స్మార్ట్‌ఫోన్‌లపై భారీ కాలానుగుణ డిస్కౌంట్లను ప్రకటించింది. #BigBangDiwali Sale లో భాగంగా, మోటరోలా మన్నికలో తన సరికొత్త పురోగతులను అపూర్వమైన ధరలకు లక్షలాది మంది వినియోగదారులకు అందిస్తోంది. ఈ పరికరాలు బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ అంతటా అన్ని వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఈ సీజన్‌లో అత్యుత్తమ ఆఫర్‌తో ప్రారంభించి, ?29,999 ధరకు రిటైల్ అయ్యే Motorola Edge 60 PRO (8+256GB మోడల్)ను ఇప్పుడు ?24,999లి పండుగ ధరకు కొనుగోలు చేయవచ్చు, దీనితో ?25%ఖ% లోపు అత్యంత అద్భుత మైన ఫ్లాగ్‌షిప్‌గా ఇది నిలిచింది. లmotorola edge 60 FUSION అధునాతనత, మన్నిక మరియు తదుపరి తరం AI పనితీరు యొక్క ఆదర్శ సమ్మే ళనాన్ని కలిగి ఉంది. ఇప్పుడు ?18,999లి (8o256GB) మరియు ?20,999లి (12o256GB) ప్రత్యేక పండుగ ధరలకు అందుబాటులో ఉంది. ?15K లోపు తిరుగులేని విలువను కోరుకునే వినియోగదారులకు moto g96 5G ప్రీమియం డిజైన్, సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్ల కచ్చితమైన మిశ్రమాన్ని అందిస్తుంది. ?14,999లి (8o128GB), ?16,999* (8+256GB) ప్రత్యేక పండుగ ధర తో, ఇది సాధారణ ధరపై ?3,000 వరకు ఆదా చేస్తుంది. బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ కోసం, motorola razr 60 (8+256 GB) ?39,999 పండుగ ధరకు లభిస్తుంది, ఇది దాని ప్రారంభ ధర నుండి ?10,000 భారీ తగ్గింపు. స్మార్ట్‌ఫోన్‌లకు మించి విస్తరిస్తూ, మోటరోలా తన పర్యావరణ వ్యవస్థ ఉత్పత్తులలో అద్భుతమైన పండుగ డీల్‌లను అందిస్తోంది. moto buds LOOP (స్వరోవ్స్కీ ఎడిషన్) ధర ?9,999లి. moto buds LOOP, moto buds BASS వరుసగా ?5,999లి మరియు ?1,999లి ధరలకు లభిస్తాయి. ఉత్పాదకత పరంగా పేరొందిన ప్రీమియం moto book 60 PRO ధర ?54,990. ?40K లోపు ఉత్తమ ల్యాప్‌టాప్‌గా ప్రశంసించబడిన moto book 60, పాంటోన్-క్యూరేటెడ్ డిజైన్ లలో OLED బ్రిలియన్స్ తో ?39,990లి ధరకు లభిస్తుంది.

# చిన్నారుల స్వచ్ భారత్ లో అనుకోని అతిథిగా

**– వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా ర్యాలీ చేస్తున్న చిన్నారులు**

**– కేంద్ర మంత్రిని ఆకర్షించిన చిన్నారుల కార్యక్రమం**

**– కాన్వాయ్ ఆపి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి**

**– ఆనందం వ్యక్తం చేస్తున్న చిన్నారులు**




**శీకాకుళం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రహసనంలా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ శనివారం నాడు జరిగిన కార్యక్రమం వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రత్యేకంగా చేస్తున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పర్యటనలో ఆసక్తికర సంఘటన జరిగింది. శనివారం నాడు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి పాల్గొన్నారు. నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలంలో పర్యటిస్తున్న సమయంలో నౌతల కూడలి లో చిన్నారులు చేస్తున్న స్వచ్ఛంద్ర కార్యక్రమం కేంద్ర మంత్రి దృష్టిని ఆకర్షించింది. వాయు కాలుష్యానికి వ్యతిరేకంగా నినదిస్తూ.. సైకిళ్లలతో చిన్నారులు ర్యాలీ చేపట్టడం అక్కడి వారిని ఆలోచింపజేసింది. ఈ నేపథ్యంలో తన కాన్వాయ్ ను ఆపి చిన్నారులతో ముచ్చటించారు. మంచి కార్యక్రమం చేస్తున్నారంటూ కితాబిచ్చారు. ప్రతీ ఒక్క చిన్నారి మొక్కలను కూడా నాటాలని కోరారు. సమాజ హితం కోసం చిన్నారులు చేస్తున్న ఈ కార్యక్రమంలో అనుకోని అతిథిగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు రావడంతో ఆ చిన్నారులు ఉబ్బితబ్బిబ్బి అవుతున్నారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కి తగిన గుణపాఠం చెబుతాం

- కోటి సంతకాల సేకరణతో గ్రామ గ్రామాన జన సమీకరణ
- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్నపడాల్



**చింతపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** కేంద్రంలోని భారతీ య జనతా పార్టీ ప్రభుత్వానికి రాబోవు స్థానిక సంస్థల ఎన్నిక లలో తగిన గుణపాఠం చెప్పేం దుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్త మైందని ఆ పార్టీ రాష్ట్ర అధి కార ప్రతినిధి కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు) అన్నారు. శుక్రవారం చింతపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్, కార్యదర్శి లకే వెంకట రమణ, మండల పార్టీ అధ్య క్షుడు రామచంద్ర రావుతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షు రాలు వైయస్ షర్మిల పిలుపు మేరకు నిర్వహించి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్య మానికి, కార్యచరణ రూపొం దించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా "ఓట్ చోర్ గద్దీ చోడ్"అనే నినాదంతో అల్లూరి జిల్లా అధ్యక్షుడు శతక బుల్లిబాబు ఆదేశాల మేరకు చింతపల్లి లో శుక్రవారం కోటి సంతకాల సేకరణను ప్రారం భించడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ప్రజల ఓట్లను దోచుకుని, మూడవసారి బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. ఓటర్ల జాబితాలో అనేక అవక తవకలకు పాల్పడి, లేని ఓట్ల ను ఉన్నవాటిగా చూపించి, భారతీయ జనతా పార్టీ ఓట్ల చోరీకి పాల్పడిందన్నారు. దీని వలన నిజమైన ఓటర్ లకు తమ ఓటు హక్కు వినియోగిం చుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు తమ ఓటు ను, హక్కుగా పొందా లనేది కాంగ్రెస్ పార్టీ నినాద మన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, ప్రజల కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటువంటి పలు డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు పెడుతున్నా మన్నారు. అదే క్రమంలో ఈ కోటి సంతకాల సేకరణను కూడా ఎన్నికల కమిషన్ కు పంపేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఫోటో లతో కూడిన స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన వివరిం చారు. ఈ కార్య క్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్న అనేక అవక తవకలను ప్రజలకు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సెప్టెంబర్ 15 న ప్రారంభించడం జరిగిందని, అప్పటినుంచి గ్రామ గ్రామాన, గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగు తుంద న్నారు. ఈ సంతకాల సేకరణ ముగింపు అనంతరం ఈ నెల 23 న కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకా ల సేకరణ ప్రతులను పంప నున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను మీద జీఎస్టీ నీ తగ్గించి నట్లు ప్రచారం చేసుకుంటు న్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో నమ్మశక్యంగా లేదన్నారు. ఈ సమావేశంలో పీసా కమిటీ నాయకులు ఎం రామారావు, గెమ్మెలి అప్పల స్వామి, గెమ్మెలి భీమన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ నాయకులు వంతల గోపినాథ్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొర్ర మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర నాగేశ్వరావు, నూకరాజు, రాంబాబు, గెమ్మెలి సుబ్బారావు, వంతల రాంబా బు, గెమ్మెలి ధనార్జన్ తది తరులు పాల్గొన్నారు.

## పసుపు, మిరియాల పంటల సాగులో మెలకువలు పాటించండి



**చింతపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** పసుపు, మిరియాల పంటల సాగులో రైతులు మెలకువలు పాటించాలని స్థానిక ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త, అధిపతి చెట్టి బిందు అన్నారు. స్థానిక ఉద్యాన పరిశోధనా స్థానం లో ఉద్యాన పరిశోధన స్థానం అంబాజీపేట ఏ ఐ సిఆర్ పి బయో కంట్రోల్ వారిచే "జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పసుపు, మిరియాలు పంటలు పండించే రైతులకు, ఆ పంటల సాగు లో తెగుళ్లు, కిటకాలలో జీవ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పించారు. అలాగే వాటి సాగులో మెలకువలపై శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు పసుపు విత్తనశుద్ధి చేసుకోవడం, ఎత్తుమడుల్లో వేసుకోవడం వల్ల దుంపకుళ్ళు తెగులు రాకుండా చేసుకోవడంతో పాటు, అధిక దిగుబడి సాధించడానికి సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో పోషకాలు ఇవ్వడం ద్వారా అవకాశం ఉంటుందని సూచించారు. పసుపు లో జీవ నియంత్రణ పద్ధతి, ట్రైకోడెర్మా ద్వారా తెగుళ్ల యాజమాన్యం గురించి అంబాజీపేట తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి నీరజ వివరించారు. చీడ పీడల యొక్క, కీటకాల నియంత్రణలో వేపనూనె యొక్క ప్రాముఖ్యతలను అంబాజీపేట కీటక విభాగం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ బి స్వర్ణలత రైతులకు వివరిం చారు. అభివృద్ధి పరిచిన రకాలు, అలాగే మెలకువలు పాటించడం వల్ల నాణ్యమైన పసుపు, మిరియాలు పండించవచ్చునని ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త అధిపతి చెట్టి బిందు తెలిపారు. పసుపు, మిరియాల సాగులో ప్రకృతి వ్యవసాయం తోపాటు పంటకు కావలసిన పోషకాలు జీవామృతం ద్వారా పొంద వచ్చునని వి సి ఎఫ్ టాటా ట్రస్ట్ డాక్టర్ కే అప్పలరాజు వివరించారు. ఈ కార్య క్రమంలో ట్రైకోడెర్మా వాడకం పై రైతులకు డెమో ప్రద ర్శించారు. దానితో పాటుగా అంబాజీపేట ఉద్యాన పరిశోధన స్థానం వారు అఖిలభారత సమన్వయ పరిశోధన ప్రాజెక్ట్ (బయో కంట్రోల్) ద్వారా ట్రైకోడెర్మా పాకెట్స్ ను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వి సి ఎఫ్ టాటా ట్రస్ట్ టెక్నికల్ అధికారి డాక్టర్ కే అప్పలరాజు, సిబ్బంది తోపాటు, మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడాలని పిలుపు

**అరకులోయ, అక్టోబర్18, మేజర్‌న్యూస్:** ప్రకృతిని కాపాడాలని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్)అరకులోయ ప్రాజెక్టు అధికారిణి సిహెచ్.లక్ష్మిలావణ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ పి ఓ లక్ష్మీలావణ్య మాట్లాడుతూ రోజురోజుకు పెను మార్పులు చేటు



చేసుకుంటున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రకృతిని కాపాడుకోకపోతే మానవాళి మనుగడ సాధ్యపడదని ఆమె పేర్కొన్నారు. గిరిజన ప్రాంతం అన్ని సీజన్లో పచ్చదనంతో కళకళలాడుతూ ఉండాలంటే ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటే కార్యక్రమానికి పూనుకోవాలన్నారు. మొక్కల పెంపకం ఆవశ్యకతపై మేధావులు,విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ఐ సి డి ఎస్ పిఒ సిహెచ్.లక్ష్మీలావణ్య అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ అరకులోయ ప్రాజెక్ట్ సూపర్వైజర్ కె.లక్ష్మి, ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది స్వరూప,ఆనంద్, ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి మహిళను వేధిస్తున్న తహసీల్దార్ పై చర్యలు తీసుకోండి

: బిసి జిల్లా అధ్యక్షులు కూటికుప్పల డిమాండ్



**కొత్తూరు, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన బిసి మహిళను వేదిస్తున్న తహసీల్దార్ ను తక్షణమే విధులు నుండి తొలగించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కూటికుప్పల సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా సంఘఅధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటన లో బలద బిసి మహిళ బోర కమల తన ఇంటికి పొజిషన్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కు దరకాస్తు చేసుకొంది. పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు బలద వీఆర్వో పరిశీలన తర్వాత సర్టిఫికెట్ ఇచ్చేందుకు సిద్ధం చేశారని డి ఆర్ ఓ ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. సర్టిఫికెట్ ఇచ్చేందుకు తహసీల్దార్ 30 వేల రూపాయలు డిమాండ్ చేయగా అంత సొమ్ము ఇచ్చుకోలేనని తహసీల్దార్ కు చెప్పినట్లు పిర్యాదులో పేర్కొంది. సొమ్ము ఇచ్చుకోలేనట్లయితే నీ పర్సనల్ ఫోన్ నంబర్ ఇవ్వాలని అడిగితే తాను నిరాకరిస్తే, నెంబర్ తెలుసుకొని పలు సార్లు ఫోన్ చేసి ముప్పై వేలు ఇవ్వక పోతే నీవు ఒక్కరోజు గడిపితే పొజిషన్ మంజూరు చేస్తానని అన్నట్లు పిర్యాదు లో పేర్కొన్నట్లు ప్రకటన లో తెలిపారు. ఇలా చేయక పోతే పొజిషన్ మంజూరు చేసే ప్రసక్తి లేదని చెప్పడం తో బిసి సంఘం నేతలు మండి పడ్డారు. ఇటువంటి కీచక ఉద్యోగులు వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాగ్వివాదం జరిగిందన్నారు. ఈ విషయం లో కమలకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని అన్నారు. తక్షణమే కీచక తహసీల్దార్ ను విధులు నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. డి ఆర్ ఓ కు కలసిన వారిలో రాష్ట్ర కార్యదర్సులు పిల్లా కన్నం నాయుడు, బూర్లె అప్పారావు,జిల్లా కార్యదర్శి కవిటి దేవరాజు, ప్రచారకార్యదర్శి కిల్లి కుమారస్వామి,తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోయిలాపు శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దక్కిన అరుదైన గౌరవం

- అభినందించిన కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు



**చింతపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి కి 2025 ఏడాది కి గాను ఫిజికల్ ఫిట్నెస్ టెస్టింగ్ ఇన్ జపాన్ నిర్వహించిన కార్యక్రమంలో "నేషనల్ స్పోర్ట్స్ లీడర్షిప్" అవార్డు లభించడం అభినందనీయమని కళాశాల అధ్యాపకులు, అధ్యాప కేతర సిబ్బంది తో పాటు, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అన్నారు . ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఈ అవార్డు కు ఎంపికయ్యారు. మారుమూల గిరిజన ప్రాంతానికి సంబంధించిన చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు ఈ అవార్డుకు ఎంపిక అవడంపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

# స్వచ్ఛతలో దేశంలోనే ఉత్తమంగా శ్రీకాకుళం ను నిలుపుతాం

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కార్పోరేషన్ పరిధి అసరవల్లి నుండి ఖాజీపేట రహదారి లో స్వచ్ భారత్, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్డును ఆనుకుని మొక్కను నాటారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం మూడవ శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమం పంచాయితీ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ జరుగుతూ లక్ష్యాల సాధన దిశగా సాగుతోందని స్పష్టం చేశారు. స్వచ్ఛత మన నిజ జీవితంలో భాగం కావాలని.. మన ప్రతీ ఆలోచనలో కూడా స్వచ్ఛత ఉండాలని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. నేడు వాయు కాలుష్య నివారణ థీమ్ తో స్వచ్ఛ భారత్ కార్యక్రమం జరుగుతోందని, పట్టణీకరణ పెరిగిన నేపథ్యంలో వాయు కాలుష్యం కూడా పెరుగుతూ ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఢిల్లీ ఈ తరహా వాయు కాలుష్య ఇబ్బందితో బాధపడుతూ ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ సమస్యపై మేల్కొని కాలినడక, సైకిల్ వాడకంపై దృష్టి సారించాలని కోరారు. డస్ట్ పొల్యూషన్ కూడా వాయు కాలుష్యానికి మరో కారణం అని.. నిర్మాణాలు చేపట్టే సమయంలో చుట్టూ పరదాలతో కప్పి ధూళిని నియంత్రించాలని కోరారు. తల్లి పేరు పై ఓ చెట్టు నాటాలి అనే బృహత్తర కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారనీ.. మన కుటుంబాలలో జరిగే శుభకార్యాలలో సైతం పర్యావరణ హితమైన కార్యక్రమాలు చెయ్యడం అలవాటు చేసుకోవాలని కోరారు. గత సీజన్లో శ్రీకాకుళం లో ఇరవై ఐదు లక్షలలో పైగా మొక్కలను నాటడం జరిగిందని.. ఇవి సమీప భవిష్యత్తులో మంచి ఫలితాలు ఇస్తాయని స్పష్టం చేశారు. ఈరోజు అరసవల్లి పరిసరాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ద్వారా.. ఇటు పర్యావరణం బాగు అవ్వడంతో పాటు.. మైదానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు.. దేశంలోనే టాప్ 10లో శ్రీకాకుళం నిలవాలనే లక్ష్యంతో ముందుకు వెళ్దామని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో సైక్లింగ్ ట్రాక్ లు అందుబాటులోకి తీసుకువచ్చి ఇటు పర్యావరణానికి, అటు ఆరోగ్యానికి మేలు కలిగేలా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సండే ను అందరూ సైకిల్ డే గా మార్చుకోవాలని కోరారు. గూగుల్ విశాఖకు రావడం చరిత్రాత్మకం అన్న రామ్మోహన్ నాయుడు.. ఈ విషయంలో కొందరు విమర్శలు చేస్తుండటం బాధాకరం అని అన్నారు. ఇండస్ట్రియల్ హబ్ గా మారడం ద్వారా పవర్ ఇండస్ట్రీ, ఫుడ్ ఇండస్ట్రీ, టూరిజం ఇండస్ట్రీ లు కూడా ఏర్పాటు అవుతాయని.. తద్వారా 1.88 వేల మందికి ఉద్యోగాల కల్పన సాధ్యం అవుతుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. అన్ని జిల్లాలకు సమాంతరంగా ఐటి విప్లవం విస్తరిస్తోందని, నా వరకు కూడా జిల్లాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పలాస విమానాశ్రయ ఏర్పాటు కోసం అందరితో కలసి ముందుకు వెళ్తున్నామని.. అందరికీ న్యాయం చేసే అడుగు ముందు వేస్తామని స్పష్టం చేశారు.

# పరిసరాల పరిశుభ్రతకు “ సా సా” కార్యక్రమం ఎంతో దోహదం

**: జిసిసి అధికారి రమణమూర్తి**



**చింతపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర., స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక గిరిజన సహకార సంస్థ గోదాము, కార్యాలయాల చెంత పరిసరాల పరిశుభ్రత పాటించడం జరిగిందని ఆ శాఖ అధికారి రమణమూర్తి అన్నారు. సా సా కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న పరిసరాల పరిశుభ్రతను శనివారం జిసిసి కార్యాలయాల వద్ద గోదాం చుట్టు ప్రక్కల పెరిగిన మొక్కలను తొల గించి పరిసరాల పరిశుభ్రతను పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**: చింతపల్లి ఎస్ ఐ వెంకటేశ్వరరావు**



**చింతపల్లి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు పట్ల విద్యార్థినీ విద్యా ర్థులు అప్రమత్తంగా ఉండాలని చింతపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శు క్రవారం మాదక ద్రవ్యా లు, సైబర్ నేరాలు, మహిళల అక్రమ రవాణా, గంజాయి సాగు, క్రయ విక్రయాలు, సేవించడం తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే క్రమంలో ఇటువంటి వన్నీ చట్టరీత్యా నేరమని, దుర్వాసనాలకు విద్యార్థులు దూరంగా ఉండా లని వివరించారు. ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ మినుముల శ్రీని వాస పాత్రుడు, డాక్టర్ వి. రమణ, డాక్టర్ డి.కెజియా ల తో పాటు ఇతర అధ్యాపకు లు, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 25 కేజీల గంజాయి పట్టివేత

**డుంబ్రిగుడ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఒడిశా నుంచి ఆంధ్ర మీదుగా మైదాన ప్రాంతానికి తరలించే గంజాయి పట్టుబడిందని స్థానిక ఎస్సై, పాపి నాయుడు తెలిపారు. దీనికి సంబంధించి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కస్తుర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఆనుకుని గుంటసీమ రోడ్డులో వాహన తనిఖీలు చేపడుతుండగా ఆటోలో తరలిస్తున్న గంజాయి పట్టుబడిందన్నారు. 25 కేజీల గంజాయితోపాటు ముగ్గురుని అదుపులో తీసుకున్నామన్నారు. ఆటోతోపాటు మూడు చరవాణిలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఒడిశా రాష్ట్టానికి చెందిన పాంగి లొబ్బొతోపాటు ముంచంగిపుట్టు మండలానికి చెందిన దురియ విజయ్, కొర్రా నీలకంఠం పై అరకు సీఐ హిమగిరి నేతృత్వాన కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.



# శక్తి యాప్ పై ప్రతి మహిళకు అవగాహన ఉండాలి




**శ్రీకాకుళం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, హోమ్ మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం, శ్రీకాకుళం ఎస్పీ ఆధ్వర్యంలో మహిళల రక్షణ కోసం రూపొందించిన శక్తి యాప్ పై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండడమే కాకుండా తమ మొబైల్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని శక్తి టీం టు ఇన్చార్జ్ ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ మరియు పిసి మోహన్రావు లు అన్నారు శక్తి యాప్ పై అవగాహనలో భాగంగా ఈరోజు ఆమదాలవలస మండలం మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ గారి సమక్షం లో,సుమారు 100 మంది స్టూడెంట్స్ మరియు5మంది మహిళటీచర్స్ లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయడం దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై మరియు పిల్లలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని వాటిని నివారించాలని దానికోసం ఈ యాప్ తప్పనిసరిగా మీ సెల్ ఫోన్ లో ఉండాలని అలాగే సమాజంలో ఆన్లైన్ మోసగాళ్లు ఎక్కువయ్యారని గిఫ్టులు పేరుతో లాటరీ పేరుతో మిమ్మల్ని నమ్మబలికి మీ ఫోన్ కి వచ్చే ఓటీపీలు చెప్పమంటూ ,బ్యాంకు అధికారులము అంటూ మోసగించేందుకు, మీ ఖాతాల్లో ఉన్న నగదు దోచుకునేందుకు తప్పుడు ఫోన్లు రావడంపై జాగ్రత్త వహించాలని సూచించారు ఎటువంటి ఓటీపీలు ఎవరికి చెప్పరాదని చెప్పారు . మరికొందరు ఆన్లైన్ మోసగాళ్లు బంధువులు జైల్లో ఉన్నారని, ఏసీబీ వాళ్ళమంటూ ఫోన్ చేసి బెదిరించి డబ్బులు చెల్లిస్తే విడిచిపెడతామంటూ ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని,అలాగే అనవసరమైన వెబ్సైట్లు , లింక్స్ క్లిక్ చేయవద్దని అవగాహన కల్పించారు మత్తు పదార్థాలు గంజాయి, గుట్కా వంటి మత్తు పానీయాలు జోలికి యూత్ వెళ్లరాదని హెచ్చరించారు వాటి వల్ల అనేక రకమైన అనర్థాలు వస్తాయని అవగాహన కల్పించారు అలాగే మీరు మీ గ్రామ పరిధిలో ఎటువంటి అవాంఛిత సంఘటనలు, ఇల్లీగల్ ఆక్టివిటీస్ జరిగిన తక్షణమే ఈ శక్తియాప్ ద్వారా గాని, వన్ వన్ టు ద్వారా గాని పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా ఆ స్కూల్ మహిళటీచర్స్ లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి టోల్ ఫ్రీ నెంబర్స్ 112, 10 98, 181, 19 30 ,1972, 101 వంటి అత్యాసర నెంబర్లు పిల్లలకు తెలియజేశారు మహిళలు,పిల్లలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు పై నెంబర్లకు ఫోన్ చేస్తే బాధితులు ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు రక్షణ కల్పిస్తారని తెలియజేశారు అలాగే బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని అటువంటి వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని తెలియజేశారు తప్పిపోయిన వారి సమాచారం అలాగే మానవ అక్రమ రవాణా జరిగితే సంబంధిత వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు ఈ సందర్భంగా శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు ఈ శక్తి యాప్ ఆవశ్యకత గూర్చి విపులంగా తెలియజేసి మహిళలకు,పిల్లలకు రక్షణగా ఈ యాప్ ఉంటుందని అందరూ వినియోగించుకోవాలని క్లుప్తంగా తెలియజేశారు అనంతరం డ్రోన్ కెమెరా ద్వారా నేరాలను,నేరస్థులను కనిపెట్టడం ఎలా మరియు నేర విశ్లేషణలో డ్రోన్ కెమెరా యొక్క అవశ్యకత స్టూడెంట్స్ కి తెలిపి డెమో డ్రోన్ ఎగురవేసి శక్తి టీం 2 వుమెన్ హెచ్ సీ అమ్మాజీ తెలపటం జరిగింది

# తర్లువాడ దళితుల భూములు కాపాడాలని డిమాండ్



**ఆనందపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలోని దళిత కుటుంబాలకు జీవనాధారమైన భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవద్దని గ్రామస్థులు డిమాండ్ చేశారు. శనివారం విశాఖ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో కేరళ బిఎస్ఎన్ఎల్ జాతీయ అధ్యక్షులు కే రాధాకృష్ణన్ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావులను తర్లువాడ దళిత రైతులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై దళితులకు మద్దతుగా జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి జగ్గునాయుడు, భీమిలి సిపిఎం కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి, సహాయ కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొని రైతుల సమస్యలను వివరించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 1972లో ప్రభుత్వం 52 మంది దళిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున బంజరు భూములను కేటాయించింది. ఆ రాళ్లు, రప్పలతో నిండిన భూములను అప్పులు చేసి కష్టపడి సాగుచేసి, గత 53 సంవత్సరాలుగా జీవనాధారంగా ఉపయోగించుకుంటున్నామని వారు తెలిపారు. గత పది సంవత్సరాలుగా డంపింగ్ యార్డు, బ్యాటరీ కంపెనీ, ల్యాండ్ పూలింగ్ పేర్లతో భూములను తీసుకునేందుకు అధికారులు యత్నించారని, అయితే తమ జీవనాధారమైన భూములను వదులుకోవడానికి సిద్ధంగా లేమని వారు పేర్కొన్నారు. ఇటీవల రెవెన్యూ అధికారులు రీసర్వే పేరుతో అక్రమంగా భూముల వివరాలు సేకరించి, గూగుల్ డేటా సెంటర్ కోసం ఈ భూములను కేటాయిస్తున్నారని ఆరోపించారు. 16 అక్టోబర్ 2025న జిల్లా కలెక్టర్ పిలిపించి "భూములు తప్పనిసరిగా గూగుల్ సెంటర్‌కు ఇవ్వాల్సిందే" అని చెప్పారని గ్రామస్తులు వెల్లడించారు. శమా భూములు మా ప్రాణాలు. 53 సంవత్సరాలుగా సాగుచేస్తున్న మా జీవనాధార భూములను వదులుకోలేము. మమ్మల్ని చంపినా భూములు ఇవ్వం" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తర్లువాడ దళితుల సమస్యపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జగ్గు నాయుడు ఆర్ఎస్ఎన్ మూర్తి దళిత రైతులు పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ చేపట్టారు .ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అడపాల నరసింహాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. బుధవారం అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి మహాభిషేకం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్తీక మాసం సందర్భంగా ఆకాశ దీపారాధన ఈనెల 21 నుంచి నవంబర్ 20 వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు జరుగుతుందన్నారు. గాజువాక అయ్యప్ప స్వామి పీఠం గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ సభ్యులు గుణ శ్రీనివాస్ రావు, సావిత్రమ్మ, ఉషారాణి,పద్మ, హిమజ, చిట్టమ్మ, లక్ష్మి, కాంతమ్మ, మంగమ్మ ,నాగమణి, పైడమ్మ,రమ ,కుమారి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులు జియోలజి మ్యూజియం సందర్శన



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విశ్వవిద్యాలయంలోని జియాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజియం శనివారం విద్యార్థుల సందర్శనకు అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులకు విస్తృత అవగాహనా కల్పించే ఉద్దేశంతో కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం జియోఇంజినీరింగ్, జాగ్రఫీ, మీటిరియాలజీ-ఓషనోగ్రఫీ విభాగాల విద్యార్థులు, మధురవాడలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ నుండి 215 మంది విద్యార్థులు అధ్యాపకులు జియాలజీ విభాగంలోని మ్యూజియంను సందర్శించారు. మ్యూజియంలో ఉన్న విభిన్న నమూనాలను నేరుగా పరిశీలించి భూవిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకునే ఒక అవకాశం ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు లభించింది. ఈ కార్యక్రమంలో జియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. సత్యనారాయణ రెడ్డి, ప్రొఫెసర్ ఎ. యుగంధర్ రావు, ఇతర అధ్యాపకులు, ఎంఎస్సీ విద్యార్థులు మరియు పరిశోధకులు పాల్గొని, విద్యార్థులకు విభిన్న అంశాలపై వివరిస్తూ అవగాహన కల్పించారు.

## 71వ వార్డులో శ్రమదానం చేసిన పప్పు రాజారావు



**గాజువాక, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 71 వార్డ్ శ్రీరామ్ నగర్, దిబ్బపాలెం లో గల సచివాలయాలు మరియు అంగన్వాడీ కేంద్రం లలో ఏపుగా పెరిగిన మొక్కలు వలన విష పురుగులు తిరగడము జరుగుతున్నాది. దాంతో ఆ ప్రాంతవాసులు శనివారం ఆయా ప్రాంతాలలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు,వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు పాల్గొని పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రపరిచి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో ఉన్న ఏరియాలో ఏపుగా పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వలన రాత్రి సమయములో కొంత మంది మద్యం సేవించడం, ఆ ఖాళీ సీసాలను గ్రౌండ్ లోనే పడేయడం, సచివాలయం వాష్ రూమ్స్ డోర్స్ విరగొట్టడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దిబ్బపాలెం చిల్డ్రన్ పార్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిమెంట్ సిట్టింగ్ బెంచీలు, పిల్లలు పెద్దలు వ్యాయామం చేయడం కోసం ఏర్పాటు చేసిన సామాగ్రి, ఆట వస్తువులు పూర్తిగా తుప్పు పట్టి పోయాయన్నరు. కాంపౌండ్ వాల్ నిర్మాణం సరైనది లేక,గేటు లేక పశువులు, పందులు తిరుగుతూ ఉన్నాయన్నారు .తక్షణమే అధికారులు స్పందించి ఈ ప్రాంగణం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ ప్రాంతంలో పోలీసు నిఘా పెంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

## అనుమతులు లేకుండా మందుగుండు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### పి.ఎం.పాలెం పి.ఎస్. సిఐ గేదెల బాలకృష్ణ



**మధురవాడ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** దీపావళిసామాగ్రి అనుమతులు తీసుకోకుండా ఎవరైనా అమ్మినా, నిబంధనలు పాటించకపోయిన వారిపై చర్యలు తీసుకోకతప్పదని పి.ఎం.పాలెం పి.ఎస్. సిఐ గేదెల బాలకృష్ణ హెచ్చరించారు.ఈసందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ... మందుగుండు సామగ్రి బాణాసంచా విక్రయాలుచేసే వ్యాపారస్తులు పోలీస్, అగ్నిమాపకశాఖ, జీవీఎంసీ,నుంచి తప్పసరిగా అనుమతులు తీసుకోవాలని ఎట్టిపరిస్థితులలోనూ అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి అమ్మకాలు నిర్వహించరాదని, పరిమితి మించి స్టాక్ ఉంచుకోకూడదని, పి.ఎం.పాలెం పి.ఎస్ పరిధిలో ఇప్పటివరకు 36 స్టాల్స్ కు అనుముతుల కోసం దరఖాస్తులు వచ్చాయని, లైసెన్సులు పొందిన వారు జీవీఎంసీ 5వ వార్డు పరిధి మధురవాడ, ఓజోన్ వ్యాలీ రోడ్డులో మరియు అనుమతి పొందిన ప్రాంతాలలో.. మాత్రమే స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి స్టాల్ వద్ద నీరు, ఇసుక, ఆక్సిజన్, వంటివి ఉండాలని తెలిపారు. బాణాసంచా విక్రయాలుచేసే వ్యాపారస్తులు తప్పసరిగా అనుమతులు పొందాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని సీ.ఐ. జి. బాలకృష్ణ హెచ్చరించారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

### ఎంపీడీవో డాక్టర్ వి. జానకి



**ఆనందపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో శనివారం వెల్లంకి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో డాక్టర్ వి.జానకి ముఖ్య అతిదిగా హాజరయ్యారు సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు అధ్యక్షతన స్వచ్ఛ ఆంద్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం సూపర్ జీఎస్టీ పై స్థానిక ఎలెక్ట్రికల్ ఏఈ ఎం అప్పలనాయుడు ఆద్వర్యంలో సోలార్ ఎనర్జీ ద్వారా ప్రతి ఇంటికి సోలార్ పెనల్ ఏర్పాటు చేసుకొనుటకు సూపర్ జిఎస్టి ద్వారా తగ్గిన అమౌంట్ పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది .ఈ కార్యక్రమమనకు ఉపసర్పంచ్ కాంచరాపు శ్రీనివాసరావు గారు ,సచివాలయం సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీరామ మూర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల స్థలాన్ని పరిశీలించిన విద్యాశాఖ అధికారులు



**ఆనందపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం వేములవలస రెవెన్యూ బంటుపల్లి గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 39/5 లో స్థలాన్ని మండల విద్యాశాఖ అధికారులు జోగేంద్రనాథ్, గంగరాజు స్థలపరిశీలన చేశారు. ప్రస్తుతం ఉన్న పాఠశాల భవనం పూర్తి శిథిలావస్థలో ఉండడం వలన విద్యార్థులు భద్రత దృష్ట్యా ఒక నూతన భవనాన్ని ప్రారంభించాలని ఉదేశంతో స్థలం పరిశీలన చేసామని, ఇవన్నీ అధికారులు సరిహద్దులు వేసి పాఠశాల భవనానికి క్రీడ ప్రాంగణానికి సరిపడే స్థలం నివేదిక అందజేయాలని, అలాగే స్థానిక గ్రామపంచాయతీ నుండి అనుమతి పత్రం అందజేయాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు తెలిపారు . విద్యాశాఖ అధికారులతో పాటు వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, నాయకులు కోన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలి

### గాజువాక నియోజకవర్గ పరిశీలకులు విజయ్ కుమార్



**గాజువాక, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గాజువాక నియోజకవర్గ పరిధిలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం జీవీఎంసీ 67 వ వార్డు హైస్కూలు రోడ్డులో వార్డు వైకాపా అధ్యక్షుడు పల్లా సురేష్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంతకాల సేకరణ కరపత్రాలను నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డితో కలిసి తైనాల ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీదైన వైద్య విద్యను పేదలకు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో వైసీపీ అధినేత జగన్ 17 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నడుం బిగించారని గుర్తు చేశారు. వాటిని పీపీపీ విధానంతో పేదలకు విద్యను దూరం చేసే పనికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని అన్నారు. ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములయ్యేలా చైతన్యపరచాలని కోరారు.కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పల్లా చినతల్లి,కార్పొరేటర్లు ఇమ్రాన్,అనూష లతీశ్, పరదేశి, మహేశ్వరెడ్డి,బేగం, ధర్మాల శ్రీనివాస్,రాజాన వెంకటరావు,జీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత, ప్రణాళికతో నాయకత్వ వికాసం

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** సృజనాత్మకత, పటిష్ట ప్రణాళికతతో నాయకత్వ వికాసం సాధ్యపడుతుందని ఐఐటి ఖర్గపూర్ పూర్వ ఆచార్యులు, ఐఐటి భువనేశ్వర్ పూర్వ డైరెక్టర్, ఆంజియుకటి ఐఐఐటి వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య ఆర్.వి రాజ కుమార్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం శితాబ్ధి ఉత్స వాలలో భాగంగా ఆయన శనివారం సాయంత్రం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వై.వి.ఎస్. మూర్తి ఆడిటోరియంలో "ఒక ఆదర్శ విశ్వవిద్యాలయాన్ని సృష్టించడంలో నాయకత్వం సవాళ్లు సంతృప్తికరమైన అనుభవాలు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత, దూరదృష్టితో పనిచేసే తత్వం కలిగి ఉండాల ని సూచించారు. ఆంధ్రప్రదేశ్లో ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య ను అందించడానికి ఏర్పాటు చేసిన ఆర్.జి.యు.కె.టి ల స్థాపన, అభివృద్ధి చేసిన విధానం, తొలి నాళ్లలో ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ఈ ప్రక్రియలో ఎదుర్కొన్న సవాళ్లు. ఏ రమిత వనరులతో పనిచేస్తూ పనిచేసిన విధానం వివరించారు.. సాధారణ బోధనకు భిన్నంగా వీడియో లెక్చర్స్, హైబ్రిడ్ లెర్నింగ్ విధానం అమలు చేసిన విధానం తెలియజేశారు. రూరల్ క్యాంపస్, పరిమిత వనరులు కలిగి ఉన్నప్పటికీ వీటిని నిర్మించిన విధానం నాయకత్వానికి ఉదాహరణలుగా నిలుస్తాయని తెలిపారు. కోర్సుల రూప కల్పన, బోధన తరగతుల నిర్వహణ, ఇంటర్న్ షిప్లు, పెరఫార్మింగ్ ఆర్ట్సపై బెక్చర్స్ అందించిన విధానం విద్యార్థులకు విభిన్న అంశాలపై అవగాహన కల్పిస్తూ జరిపిన బోధనను. తెలియజేశారు. జాతీయ విద్య విధానంలో పేర్కొన్న మల్టీ డిసిప్లీనరీ ఎడ్యుకేషన్, స్థానిక, జాతీయ సంస్కృతులకు ప్రాధాన్యత ఇవ్వడం, జాతీయ వారసత్వం, ఇంటర్న్ షిప్ల కల్పన, పరిశ్రమ లతో అనుసంధానం చేయడం, మానవ విలువలకు ప్రాధాన్యం కల్పించడం, జీవన నైపుణ్యాల ను అందించడం, వృత్తిపరమైన శిక్షణ కల్పించడం వంటివి నాడు తాము అమలు చేసిన విధానం కళ్లకు కట్టినట్లు వివరించారు.



ప్రయోగశాలలు తీర్చిదిద్ది విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందించడం, దేశంలోని అత్యుత్తమ ఐఐటిలతో సమానంగా ఇంటర్న్ షిప్లు దేశంలో, ఇతర దేశాలలో అందించిన సందర్భాలను తెలియజేశారు. అత్యుత్తమ నాణ్యతతో కూడిన విద్య విధానం అందించిన ఫలితాలు, తొలిబ్యాచ్ విద్యార్థులు జాతీయ స్థాయి, పోటీ పరిక్షలలో సాధించిన విజయాలు ఎంతో సంతృప్తిని కలిగించాయన్నారు..ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థిగా, ఐఐటి ఖర్గపూర్ పూర్వ ఆచార్యులుగా సేవలందించిన ఆధార్య రాజ కుమార్ తో శ నకున్న అనుబంధాన్ని వివరించారు. ఐఐటి ఖర్గపూర్లో ఆయనతో కలసి పనిచేసిన సంద ర్భాలను తెలియకారు. అడిగిన వెంటనే వియూలో ప్రత్యేక ప్రసంగం అందించడానికి విచ్చేసిన ఆచార్య రాజ కుమార్ను ఏయూ తరపున సత్కరించాడు. ఏయూ అవుటేట్ డిన్ ఆచార్య డి. లలిత భాస్కరి కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ ముఖ్య అతిధిని సదస్సుకు పరిచయం చేసాడు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య ఆర్ పద్మశ్రీ మరియు డీన్లు ఆచార్య ఆనంద గజపతి రాజు, ఆచార్య సాల్మన్ టెన్ని, ఆచార్య పి. వెంకట రావు, పెద్దసంఖ్యలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యలకల బాబురావు కు నంది అవార్డు పురస్కారం



**ఆరిలోవ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆరిలోవ, శ్రీహరినగర్ ప్రాంతానికి చెందిన యలకల బాబురావు డివోషనల్ భజన మధుర గాయకులుగా, భజన పాటల రచయితగా నిన్న త్యాగరాయ గానసభ చిక్కడపల్లి, హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ చైర్మన్ వకలా భరణం కృష్ణ మోహన్ చేతుల మీదుగా జాతీయ నంది అవార్డు ఇచ్చారు.గత 30 సంవత్సరలుగా ఎంతో సాధన చేసి ప్రతి దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ

ఎన్నో కార్యక్రమాలు చేస్తూ అన్ని కార్యక్రమాలలోనూ తన ఉంటూ ప్రతి కార్యక్రమంలోనూ ప్రజలు ఎంతో ఆదరాభిమానాలు చూపిస్తున్నటువంటి తరుణంలో విశిష్ట సేవలందించిన యలకల బాబురావు కి గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ నంది అవార్డు పురస్కారం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా 45 మందికి అన్ని రంగాలలో ఉన్న కళాకారులకు, అన్ని రకముల సేవలు చేసే వారికి, అర్చక వాస్తు పురోహిత జ్యోతిష్య రంగంలో ఉన్నవారికి నంది అవార్డు మరియు నటరాజ్ అవార్డు భారత కీర్తి పురస్కారం వారికి తెలుగు వెలుగు సంస్థ వారు కళాకారులందరికి అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు రాష్ట్ర చైర్మన్ పోలోజు రాజకుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పండా, బ్రహ్మశ్రీ డాక్టర్ దైవజ్ఞ శర్మ , రాష్ట్ర జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రంగిశెట్టి రమేష్ , బ్రహ్మశ్రీ డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, తదితరులు పాల్గొన్నారు.

# పేద,అణగారిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని చేరువకావాలి



**విశాఖపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** పేద,అణగారిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు గారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. పేద, అణగారిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని మరింత సమర్థవంతంగా అందించడం లక్ష్యంగా ఉండాలని సూచించారు. న్యాయ సేవలపై ప్రజల్లో అవగాహన పెంచడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. జాతీయ లోక్ అదాలత్ కేసుల పరిష్కారం, న్యాయ సేవా పథకాల అమలు, గ్రామ స్థాయి వరకు న్యాయ సహాయాన్ని చేరవేయడం వంటి వాటిపై కార్యదర్శి దిశానిర్దేశం చేశారు. ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు తమ సేవలను మరింత అంకితభావంతో కొనసాగించాలని, ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండేలా కృషి చేయాలని కార్యదర్శి కోరారు. న్యాయ సేవలందించడంలో ఎదురవుతున్న సమస్యలపై కూడా ఈ సందర్భంగా చర్చించి, తగిన పరిష్కార మార్గాలను సూచించారు. సమావేశంలో ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ఉత్తరాంధ్ర విద్యార్థులు ఉత్సాహం

**భీమునిపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఈ కూటమి పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ "కోటి సంతకాల సేకరణ ఉద్యమం"రాష్ట్రంలో విద్య, వైద్యం అనేది ప్రైవేటీకరణ కాకూడదని సంకల్పంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు అండగా



కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు జిల్లా అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి.శ్రీనివాస్ రావు పిలుపుమేరకు శనివారం జీవీఎంసీ 2వ వార్డు అనిల్ నీరుకొండ కాలేజీ వద్ద 2వ వార్డు ఇంచార్జి చిల్లా. కరుణాకర్ రెడ్డి మరియు నాయుకులు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ ఉద్యమంలో మేము కూడా భాగస్వాములమే అంటూ విద్యార్థులు, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ కూటమి పాలనను నిరసిస్తూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన" కోటి సంతకాల సేకరణ" ఉద్యమానికి మద్దతిస్తూ ఎంతో ఉత్సాహంగా సంతకాలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు చిల్లా.వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు చిల్లా. సూరినారాయణ, జగన్నాధ యాళ్లజి, తోనంగి.యాళ్లజి, చిల్లా బాబాయ్ రెడ్డి, చిల్లా. గణేష్ రెడ్డి, శరగడ.నాగి రెడ్డి, సరగడ.బుజ్జి రెడ్డి, చెట్ల.యర్రయ్య రెడ్డి, చెట్ల శ్రీనివాస్ రెడ్డి, పీతల రాజారావు,ఉడికల.శ్రీరామ్ మూర్తి, మారుపిల్లా.తరుణ్, సాయి, కొల్లి సత్యం, మొక్క సూరినారాయణ, కిల్లాడ భరద్వాజ్ రెడ్డి , జీరు పద్మ, చెట్ల.అప్పలసురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ రెక్టార్ పి. కింగ్ కు అభినందన



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్సిటి నూతనంగా నియమితులైన రెక్టార్ ఆచార్య పి. కింగ్ ను ఆంధ్రాయూనివర్సిటీ రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆచార్య బి. అప్పారావు, ఆచార్య కె. పరమేశ్వరరావు, ఆచార్య చంద్రమౌలి తదితరులు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య జీ.పీ రాజశేఖర్ రెక్టార్ గా ఆచార్య కింగ్ ను నియామకం పట్ల ప్రశంసించారు.

# ఏ యూ బోటనీ మ్యూజియం, హెర్బేరియం బొటానికల్ గార్డెన్ పెరుగుతున్న సందర్శకులు

**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** ఏ యూ బోటనీ మ్యూజియం, హెర్బేరియం మరియు బొటానికల్ గార్డెన్ కు రోజు రోజుకూ సందర్శకులు పెరుగుతున్నారు. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ప్రతి మూడవ శనివారం వృక్షశాస్త్ర విభాగం నుండి వివిధ మొక్కల జాతులపై జ్ఞానం పొందడానికి విద్యార్థులు, పరిశోధకులు, ఎన్ జి ఒ లు, సాధారణ ప్రజలను ఆహ్వానించే పోస్టర్ను విడుదల చేశారు. అక్టోబర్ నెలలో అల్వర్దాస్ పాఠశాల, ఉషోదయ డిగ్రీ కళాశాల, సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం ఎస్ సి జువాలజీ విద్యార్థులు సందర్శకులు సందర్శించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డి. సంధ్య దీపిక సందర్శకులను స్వాగతించారు. అవసరమైన సౌకర్యాలను అందించారు మరియు క్యూరేటర్ డాక్టర్ జె. ప్రకాశరావు సేకరణల గురించి వివరించి మొక్కల వనరుల పరిరక్షణ స్థిరమైన వినియోగంపై అవగాహన కల్పించారు.

# పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిదీ

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**గాజువాక, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిది అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి అప్పికొండలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథి జగన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన ఓ మంచి కార్యక్రమం అని సంపన్నమైన, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్న విస్తృత ప్రణాళిక అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అనేది పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించే కార్యక్రమం అని, ప్రతి నెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం" నిర్వహిస్తారన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరితో చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, కనక సత్యం, విశ్వేశ్వరరావు , సుందర్ సునీల్, సన్యాసిరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, సచివాలయం సిబ్బంది, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లో కెల్లా సునీత సత్యనారాయణ



**ఆరిలోవ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు శివాజీ నగర్-2 దగ్గర ప్రతి నెల మూడవ శనివారం జరిగే "స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి అనే నినాదంతో శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని, చెట్లు పెంచడం ద్వారా గాలి కాలుష్యం తగ్గి, స్వచ్ఛమైన గాలి అందుతుందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, తడిచెత్త, పొడి చెత్త వేరుచేసి క్లాప్ వెహికల్ కు అందించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సతీష్, బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల శ్రీను, బూత్ కన్వీనర్ పీరు బాబు, రమణమూర్తి శానిటేషన్ కార్యదర్శులు, ఆర్పీలు, శానిటేషన్ మేస్త్రి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా అక్రమ నిల్వల పై మెరుపు దాడులు

**ఆరిలోవ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్ ఉత్తర్వుల మేరకు టాస్క్ ఫోర్స్ శనివారం సిబ్బంది తో కలిసి ఆరి లోవ లో దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వలు కలిగి ఉన్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వారిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుంచి బాణసంచా సామాగ్రి, స్వాధీనపర్చుకొని, ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు . బాణసంచా సామాగ్రి అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు చేశారు. ఆరిలోవ పోలీసు స్టేషన్ పరిధికి చెందిన సూరి కిషోర్ ( 42) సంవత్సరాలు వద్ద 70 వేలు రూపాయలు విలువ గల అక్రమ బాణా సంచా స్వాధీనం పరుచుకున్నారు. ఎవరైనా అనుమతి లేకుండా బాణ సంచా,టపాసులను ఇళ్లల్లో, షాపులలో, జన సముదాయాల మధ్య గోడౌన్‌లలో స్టాకు అనుమతి లేకుండా నిల్వలు కలిగి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వీధి కుక్కలు సమస్యలపై ఫిర్యాదుకు అధికారిని సమాధానం

**భీమునిపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** టి.నగరపాలెం పంచాయతీలో వీది కుక్కలు కు గజ్జి, వివిధ వ్యాధులతో భాదపడుతూ పిచ్చి కుక్కలుగా మారి మనుష్యులను కరిచి వేస్తున్నాయనీ, కుక్కలతో గాయాలు భారిన పడి ఇబ్బందులు పడుతున్నారనీ శనివారం డయల్ యువర్ ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ వార్డు మెంబర్ పూసర్ల.రామారావు తెలి పారు. అంతేకాకుండా ఈ గ్రామంలో నే కాక మిగిలిన అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి వుందనీ చెప్పారు. వీది కుక్కలు నిర్మూలన చేయాలని జిల్లా పంచా యతీ అధికారి దృష్టి కి ఫోన్ ద్వారా తెలియజేసామనీ ఆయన అన్నారు. అందుకు ఈ సమస్యను సాధారణంగా ఆలకించిన డీఎల్డీవో నిర్మలాదేవి సమస్యను జీవీఎంసీ దృష్టికి తీసుకెళ్లాలని వారు ఉచితంగా రారని వారికి ఎంతో కొంత ఖర్చుల నిమిత్తం ఇచ్చి చర్యలు తీసుకునేలా చేయాలని డి ఎల్ డి ఓ నిర్మలాదేవి చెప్పిన సమాధానం విని తాను ఆశ్చర్యపోయానని వార్డ్ నెంబర్ పూసర్ల. రామారావు తెలియజేశారు. గతంలో ఉపాధి హామీ బిల్లలు కూడా రాలేదని విన్నవించుకున్నప్పటికీ దానికి కూడా సరైన సమాధానం చెప్పలేదని ఆయన వాపోయారు.

## తగరపువలస లో 18 బాణాసంచా దుకాణాలకు అనుమతి



**తగరపువలస, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక తగరపువలస లో దీపావళికి 18 బాణాసంచా దుకాణాలకు అనుమతి కల్పించామని భీమిలి సి. ఐ తిరుమలరావు చెప్పారు. తగరపువలస లో ఓ ప్రైవేట్ స్థలం గుగ్గిల చందు గ్రౌండ్ లో 18 దుకాణాలు వేరు వేరు గా ఏర్పాటుకు సీ. ఐ.అనుమతి కల్పించారని, విశాలమైన స్థలం లో దుకాణాలు దూరందూరంగా ఉండటం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉండదని, తగరపువలస జనావాసాలకు దూరంగా దుకాణాలతో బాణాసంచా కొనుగోలుచేసేవారికి సౌకర్యంగా ఉండేవిధంగా కట్టిదమైన భద్రత ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

## సమరశీల ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలి- సిపిఎం ఎంపీ రాధాకృష్ణన్ పిలుపు




**ఉక్కునగరం, గాజువాక, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** కార్మిక వర్గం సమరశీల ఐక్య పోరాటాలను మరింత ఉధృతంగా చేయాలని సిపిఎం పార్లమెంట్ సభ్యులు కె రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు 12 వ మహాసభను ఉక్కునగరం గురజాడ కళాక్షేత్రంలో శని, ఆదివారాలు నిర్వహిస్తున్నారు. ఈ మహాసభల ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్లమెంట్ సభ్యులు కె రాధాకృష్ణన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలపై దాడి చేస్తూ, వాటిని నిర్వీర్యం చేస్తూ, తమ తాబేదారులకు కట్టబెడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి సమరశీల ఐక్య పోరాటాలను కార్మిక వర్గం చేయడం తప్ప మరొక మార్గం లేదని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలను చేయడం ద్వారానే నేటికీ ప్రభుత్వ రంగంలోనే ఈ పరిశ్రమ కొనసాగుతోందని ఆయన అన్నారు. ఈ పరిశ్రమ కాపాడుకోవడం కోసం పార్లమెంటు వేదికగా పోరాట గలాన్ని వినిపించే ప్రయత్నం కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు డివిఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక సంఘాలు లేని కర్మాగారాలను దేశవ్యాప్తంగా సృష్టించాలనే ప్రయత్నాన్ని అత్యంత వేగంగా అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. అందులో భాగంగానే కార్మిక ఐక్యతను, కార్మిక సంఘాల ఐక్యతను విభజిస్తూ కర్మాగారాలపై దేశ విదేశీ పెట్టుబడిదారుల ఆధిపత్యాన్ని పెంచుతున్నారని ఆయన వివరించారు. ఐక్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న సిఐటియును బలహీనపరిచే విధంగా అనునిత్యం తమ ఎత్తుగడలను ప్రదర్శిస్తూనే ఉందని ఆయన అన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొంటూ ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేయడం ఈ మహాసభ ద్వారా జరగాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ రక్షణకు అత్యంత ప్రాధాన్యత కలిగించే విధంగా స్టీల్ సిఐటియు పని మరింత మెరుగుపరచుకోవాలని ఆయన అన్నారు. మన పోరాటం మరియు రాష్ట్ర ప్రజల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితులలో ప్యాకేజీని ప్రకటించిందని కర్మాగారం ఉపశమనం కంటే కార్మిక వర్గంపై పెద్ద ఎత్తున నిరంకుశ నిర్బంధాన్ని వేగం చేసిందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే కర్మాగారంలో కార్మికుల సంఖ్య తగ్గి అది ఉత్పత్తి పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని ఆయన వివరించారు. నిర్వాసితుల మరియు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఈ మహాసభ ద్వారా సమరశీల పోరాటాలను నిర్మించే విధంగా తమ కార్యాచరణను ఏర్పరచుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎం జగ్గు నాయుడు, జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ వి కుమార్, జిల్లా సిఐటియు నాయకులు ఎన్ రామారావు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, నాయకులు పి శ్రీనివాసరాజు, కె గంగాధర్, బి తౌడన్న, టి వి కె రాజు, బి అప్పారావు, పుల్లారావు, యు వెంకటేశ్వర్లు, నీలకంఠం, వి మురళి, బి మహేష్, ఆర్ రాజేశ్వరరావు, ఏ శ్రీనివాస్, వి ప్రసాద్ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష

## జెడ్ పి లో క్లీన్ ఎయిర్

**విశాఖ సిటీ, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో అధికారులు "క్లీన్ ఎయిర్ కార్యక్రమం" శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో సి.ఇ.ఓ. పి నారాయణమూర్తి స్వయంగా సైకిల్ డ్రైవ్ చేశారు. ఈ ర్యాలీ జెడ్ పి కార్యాలయ ప్రాంగణం నుండి శ్రీ క్రిష్ణమందిరం కూడలి మీదుగా ర్యాలి జరిగింది. ఈ సందర్బంగా సిఇఓ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ సదుద్దేశ్యంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్రా కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కార్యాలయానికి రావడానికి బృంది ప్రజా రవాణాను ఉపయోగించుకొని రావాలని కోరారు. క్లీన్ ఎయిర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పారు. పంచాయతి రాజ్ పిఐయూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.ఎస్.ఎస్.ప్రసాద్, రూరల్ వాటర్ సప్లై... శానిటేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్టాలిన్ ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం నివారణలో ప్రతి పౌరుడు



భాగస్వాములు కావాలని, పరిశుభ్రమైన వాతావరణం కోసం చిన్నచిన్న చర్యలతో పెద్ద మార్పులు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. అనంతరం సిబ్బంది మొక్కలు నాటారు. కార్యక్రమంలో పరిపాలనాధికార్లు డి. మంజువాణి, పి.వి.వి.ఎన్.మూర్తి, అమ్మాజి, ఎం.నరసింహమూర్తి, ఎన్.రాజేశ్వరి, ఎ.పి.ఎన్.జి.జి.ఒ సంయుక్త కార్యదర్శి ఎ. మన్మోహన్ మరియు ఆర్. డబ్ల్యూ.యస్. సిబ్బంది, పి.ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ విశాఖలో అందరూ భాగస్వామ్యం కావాలి - జిల్లా కలెక్టర్ పిలుపు

**- తోటగరువు జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటిన కలెక్టర్**



**విశాఖపట్టణం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ విశాఖ సాధనలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరిద్ర ప్రసాద్ కోరారు. తోటగరువు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలుష్య రహిత పద్ధతులను, విధానాలను అనుసరించాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను అధికంగా ఆశ్రయించాలని హితవు పలికారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేదిక నుంచి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాలం చెల్లిన మోటార్ వాహనానలు వినియోగించరాదని, ఛార్జింగ్ వాహనాలను ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యక్తిగత వాహనాల కంటే ప్రజా రవాణాను ఆశ్రయించాలని తద్వారా పర్యావరణంపై ఒత్తిడి తగ్గించవచ్చని పేర్కొన్నారు. కాలుష్య కారక విధానాలకు, పద్ధతులకు దూరంగా ఉండాలని సూచించారు. పర్యావరణంలో స్వచ్ఛ వాయువులు ఉండే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల చేత అదే వేదికపై నుంచి కలక్టర్ స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖర్, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర

అక్టోబర్ నెల థీమ్ కు అనుగుణంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్సాహంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. పచ్చదనం పెంపు, హరిత వనాల రక్షణ, సంరక్షణకు అనగుణంగా పలు రకాల చర్యలు చేపట్టారు. పలువురు అధికారులు క్లీన్ ఎయిర్ థీమ్ కు అనుగుణంగా సైకిల్ పై కార్యాలయాలకు చేరుకొని అందరిలో స్ఫూర్తి నింపారు. అందరూ ఒకచోట చేరి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ విశాఖలో భాగస్వామ్యం అవుతామని, తమ వంతు కృషి చేస్తామని ప్రతినబూనారు.

## సింహాద్రి నాధుని సన్నిధిలో కళావెంకటరావు



**విశాఖపట్టణం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** సింహాచలం శ్రీ వరహ లక్ష్మి నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని, శ్రీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చీపురుపల్లి శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళావెంకట రావు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేటట్టు, అనుగ్రహించాలని, ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందే విధంగా స్వామివారు ఆశీస్సులు ఇవ్వాలని స్వామివారిని ప్రార్థించినట్టు తెలిపారు.

## వ్యాసరచన పోటీ లో మొదటి బహుమతీ గెలుచుకున్న విద్యార్థిని కొప్పల తేజశ్వరి



**భీమునిపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** స్థానిక జి.వి.యం.సి బి.ఆర్ అంబేద్కర్ఉన్నత పాఠశాల, చిట్టివలస విద్యార్థిని కొప్పల తేజశ్వరి మండల విద్యాశాఖాధికారిణి ఎం.శివరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ్ ద గర్ల్ చైల్డ్ వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి గెలుపొందారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తోట గరువులో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధీర ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమేశ్వరరావు చేతుల మీదుగా కొప్పల.తేజశ్వరి ఈ బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.స్వామి, ఎస్. జగదీష్, సత్యలక్ష్మి లు తేజశ్వరికి శిక్షణను ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయులు రెడ్డిపల్లి.అప్పలరాజు, రెడ్డి రాంబాబు ఇతర ఉపాధ్యాయులు కె.బలరాం కృష్ణ, సూరి మహేశ్వరరావు,విశ్వేశ్వరరావు శ్రీదేవి, ప్రమీల, సునీత, రాజ్యలక్ష్మి, మహాలక్ష్మి, మేరీగోల్డ్, పి.ఈ.టి ప్రతాప్ తదితరులు విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

## రక్షణగా ఉన్న రక్షకబటులకు వెయిటింగ్ హాల్ ప్రారంభం..

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**



విశాఖ పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో పోలీసు ఉన్నతాధికారులకు రక్షణగా ఉన్న పీ.ఎస్.ఓలు (గన్ మెన్), ఎస్కార్ట్ సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారుల పి.ఎస్.ఓ లు వేచి ఉండుటకు ఆధునికత హాలును నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి శనివారం ప్రారంభించారు. గతంలో పీ.ఎస్.ఓ లు మరియు ఎస్కార్ట్ సిబ్బంది వెయిటింగ్ హాల్ లేక వరండాలలో నిలబడి



ఇబ్బందులు గురై వారు సిబ్బంది యొక్క ఇబ్బందిని గమనించిన సీపీ డా.శంఖబ్రత బాగ్చి చొరవ తీసుకొని,ఈ వెయిటింగ్ హలును నిర్మాణము చేపట్టారు.దీనితో సీపీ పనితీరు పై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నందు డిసిపి-02 మేరీ ప్రశాంతి, అదనపు డీసీపీలు, ఆర్మ్డ్ రిజర్వ్ అధికారులు, పీ.ఎస్.ఓ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**
**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**
**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**



నగర ప్రజలు సంతోషంతో ఆనందంగా దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా దీపావళి శుభాకాంక్షలను తెలిపారు.

దీపావళి అంటేనే ఆనందాల వెలుగులని, అందరూ జరుపుకునే ముఖ్య పండుగలలో దీపావళి ఒకటని, దీనిని నగర ప్రజలు ఎంతో సంతోషంగా కుటుంబమంతా ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. దీపావళి సందర్భంగా నగర ప్రజలు దీపావళిని కాలుష్య రహిత దీపావళిగా, హరిత దీపావళిని స్వచ్ఛ దీపావళిగా శుభ దీపావళిగా జరుపుకోవాలని తెలిపారు. చంటి పిల్లలు, గుండె వ్యాధులు కల వారికి , వృద్ధులకు ఎటువంటి హాని కలకకుండా , భయభ్రాంతులకు గురి చేయకుండా ఈ దీపావళి పండుగను జరుపుకోవాలని కోరుతూ నగర ప్రజలకు మేయర్, కమిషనర్ దీపావళి శుభాకాంక్షలను తెలిపారు.

# పేద రైతులు భూమి మీద బడా బాబులు పెత్తనం

**• కొమ్ముకాస్తున్న నాయకులు అధికారులు**
**•రోజంతా స్టేషన్లో రైతులు పడిగాపులు**
**•సివిల్ కేసుల్లో పోలీసుల జోరు..!**
**•సీపీ ఆదేశాలు బేఖాతర్ చేస్తున్న స్టేషన్ అధికారులు**

**ఆనందపురం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** సివిల్ కేసుల్లో తలదూర్చవద్దని పదేపదే పోలీసు కమిషనర్,న్యాయస్థానాలు చెబుతున్న విశాఖ కమిషనరేట్ స్టేషన్ అధికారుల తీరు మారడం లేదు..పరపతి..డబ్బు ఉంటే చాలు కబ్జాదారుల కు



రెడ్ కార్పెట్ వేసి మరి అన్యాయన్నీ న్యాయం చేయడానికి సిద్ధమైపోతున్నారు. తాజాగా అనందపురం

మండలంలో శొంఠ్యాం గ్రామ పంచాయతీలో జరిగిన యదార్ధ ఘటన రైతులు తమ సొంత భూములు సాగు చేసుకునే సమయంలో ఒక బడా వ్యాపారి మాదే అంటూ పెత్తనం చెలాయించి రైతులపై స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటన ఇప్పుడు సంచలన రేపుతోంది. తాత ముత్తాతల నుండి సాగు చేసుకుంటూ జీవనోపాధిని గడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్న రైతులకు పెద్ద కష్టం వచ్చింది ఒకప్పుడు సాగు చేసుకున్న భూమిని వేరే వ్యాపారికి అమ్మకం పెడదామనుకున్నప్పటికీ అవసరం లేక ఆగిపోయారు రిజిస్ట్రేషన్ కూడా చేయలేదు కానీ ఆ బడా వ్యాపారి కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో పోలీసులు సహాయంతో ఆ భూమి తనదే అంటూ స్థానిక నాయకులు నమ్మించి వ్యవసాయ భూములో ఏకంగా మట్టి రోడ్డునే నిర్మించేశాడు దాంతోపాటు ఈ స్థలం నాదంటూ అధికారుల్ని నమ్మించి ఆశ చూపించాడు. అయితే రైతులు చేసేదేం లేక తమ భూములు పై పెత్తనం తమకే అన్నట్లు సాగు చేసుకుని సమయానికి రైతులపై బడా వ్యాపారి స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తూ దీనంగా ఉన్న అమాయకులు అయిన రైతులు స్థానిక పోలీసులు వద్ద విషయాన్ని మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది అయితే విషయంపై స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసు నాయుడు మండల మెజిస్ట్రేట్ రెవెన్యూ అధికారులతో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఏదేమైనా సరే సివిల్ తగాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడం తగదు అని కోర్టులో చెప్తున్నాయి కానీ కొంతమంది బడా బాబులు అండదండలతో స్థానిక పోలీసులు పేదవారిపై పెత్తనం చెలాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉన్న రైతులు స్టేషన్లో



పడిగాపులు కాస్తుంటే ఫిర్యాదు చేసిన వారు మాత్రం స్టేషన్ కి రాలేదని తెలుస్తోంది నిజ నిజా నిజాలు తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి అధికారులపై ఉంది అధికారులు బడాబాబులు ఒత్తిళ్లకు గురికాకుండా చూసి న్యాయం చేయాలని పలువురు కోరుచున్నారు.

# స్వచ్ఛమైన గాలికోసం జీ వీఏంసీ కసరత్తు

### క్లీన్ ఎయిర్ కార్యక్రమం పై స్టేక్ హెూల్డర్స్ తో జివిఎంసి సమీక్ష



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

నగరంలో స్వచ్ఛమైన గాలిని, మంచి వాతావరణాన్ని పెంపొందించేందుకు , కాలుష్యాన్ని అరికట్టేందుకు స్టేక్ హెూల్డర్స్ భాగస్వామ్యం, ఎన్జీవోలు, నివాసిత సంక్షేమ సంఘాలు సహకారం ఎంతో అవసరమని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా "క్లీన్ ఎయిర్‌లి స్వచ్ఛమైన గాలి అనే అంశంపై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, నగరంలో గల స్టేక్ హెూల్డర్స్ తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమీషనర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈనెల స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర రూపొందించిన నేపథ్యం" క్లీన్ ఎయిర్" ( స్వచ్ఛమైన గాలి) కార్యక్రమం అని, ఆ దిశగా విశాఖ నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు, స్వచ్ఛమైన గాలిని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు జీవీఎంసీ చేపడుతుందని అన్నారు. అందులో భాగంగా జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ నగరంలో గల స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్ జి ఓల ప్రతినిధులతో కలిసి స్టేకు హెూల్డర్ సమీక్ష నిర్వహించడం ద్వారా విశాఖ నగరంలో స్వచ్ఛమైన గాలిని, మంచి వాతావరణం ప్రజలకు అందించేలా వారి నుండి సలహాలను సేకరించాలని, సమీక్షను నిర్వహించాలని సూచించారన్నారు. నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి జీవీఎంసీ ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో , ఘన వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా నిర్వహించడం జరుగుతుందో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు వాయు కాలుష్యం వలన కలిగే దుష్పరిణామాలు, సోర్స్ ఆపోర్షన్మెంట్ స్టడీ గురించి , ( ఎయిర్ పొల్యూషన్ యాక్షన్ గ్రూప్ వారు డిస్పర్స్ డ్ సోర్స్ ప్రోగ్రామ్ అనే అంశం గురించి, ఆర్థ గ్లోబల్ వారు గ్రీన్ హెయిర్ జోన్స్ గురించి వివరించారు. నివాసిత సంక్షేమ సంఘాలు, ఆంధ్ర యూనివర్సిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ విద్యార్థులు ,జీవీఎంసీ అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొని



విశాఖ నగరంలో క్లీన్ ఎయిర్ అభివృద్ధికి ,కాలుష్య నియంత్రణకు వారి యొక్క సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తెలిపారు. విశాఖ నగరాన్ని కాలుష్యరైతంగా తీర్చిదిద్దేందుకు మా వంతు కృషి చేస్తామని వారు అదనపు కమిషనర్ కు హామీ ఇచ్చారు. ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే స్వచ్ఛమైన గాలి అవసరమని ,మొక్కలు నాటి చెట్లను పెంచడం, విద్యుత్ వాహనాలు ,సైకిల్లు ,ప్రజా రవాణా వ్యవస్థను అందరూ ఉపయోగించడం ద్వారా వాయు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించుకోగలమన్నారు. అలాగే దీపావళి పర్వదినాన వాయు కాలుష్యాన్ని పెంచకుండా తగు జాగ్రత్తలు తీసుకొని హరిత దీపావళిగా , స్వచ్ఛమైన శుభ దీపావళి గాజరుపుకోవాలని అదనపు కమిషనర్ , ప్రధాన వైద్యాధికారి ఈ సందర్భంగా తెలిపారు.